ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 57 పేజీలు : 10+4 వెల : 6.50


**18 ఔషధ కంపెనీల లైసెన్స్‌లు సస్పెన్షన్**

**వడదెబ్బకు విద్యార్థి మృతి: రూ.115 కోట్ల పరిహారం**

5లో

# వెంటనే పంటసాయం



## పంపిణి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశం

ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని ఇటీవలే ప్రకటించిన సిఎం కెసిఆర్

పేదల ఇళ్ల నిర్మాణానికి రూ. 3 లక్షలు

సీతారాముల కల్యాణ నిర్వహణకు కోటి

సమీక్షా సమావేశంలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి28:** అకాలంగా కురిసిన వడగండ్ల వానలతో నష్టపోయిన పంటలకు,ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలని,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని,సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. పంట నష్టం,పోడు భూములు, గొర్రెల పంపకం, పేదలకు ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం... తదితర అంశాలపై మంగళవారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వడగండ్ల వానలతో రైతులకు పంట నష్టం జరిగిన నేపథ్యంలో ఇటీవల సిఎం కెసిఆర్ పర్యటనలు చేపట్టి రైతులను పరామర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నష్టపోయిన పంటలకు ఎకరాకు 10వేల రూపాలయ చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తామని సిఎం ప్రకటించారు. ఆ ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయాలని సమీక్షా సమావేశంలో సిఎం అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా.. ఆయా జిల్లా కలెక్టర్లు తమ తమ జిల్లా పరిధిలో,క్లస్టర్ల వారీగా స్థానిక వ్యవసాయ అధికారులతో (ఎఈవో) సర్వే చేయించి జరిగిన పంట నష్టం వివరాలను పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి అందజేయాలని సిఎం కెసిఆర్ తెలిపారు. ఈ మేరకు తక్షణ చర్యలు ప్రారంభించాలని సిఎస్ శాంతికుమారికి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావును సిఎం ఆదేశించారు. పంట దెబ్బతిన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈ నిధులను జమ చేయాలని సిఎం స్పష్టం చేశారు.

ఇప్పటికే ప్రకటించిన విధంగా.. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోనే గొర్రెల కొనుగోలు జరుగుతుందని సిఎం స్పష్టం చేశారు. ఆ ప్రకారమే గొర్రెల కొనుగోలు పంపిణీ వ్యవహారాలు సాగాలని సిఎం స్పష్టం చేశారు. ఖాళీ జాగలు ఉన్న అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణ కోసం ఇప్పటకే ప్రభుత్వం ప్రకటించిన 3 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి,విధి విధానాలను రూపొందించి జారీ చేయాలని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో అర్హులైన వారికి పోడు పట్టాల పంపిణీకి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉందా అనే అంశానికి సంబంధించి,సిఎస్ ≫2




మంగళవారం రాత్రి ఢిల్లీలో కాంగ్రెస్ జరిపిన నిరసన ర్యాలీలో జైరామ్ రమేష్ తదితరులు

# స్పీకర్‌పై అవిశ్వాసం!

## ఏప్రిల్ 3న ప్రవేశపెట్టేందుకు విపక్షాలతో కాంగ్రెస్ కసరత్తు

**న్యూఢిల్లీ, మార్చి 28:** లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై విపక్ష పార్టీలు సమిష్టిగా అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చేందుకునిర్ణయించాయి. విపక్షాల కూటమికి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోనే ఈ నోటీసు జారీచేయాలని నిర్ణయించారు. వచ్చే సోమవారమే లోక్‌సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాలనినిర్ణయించారు. విపక్ష పార్టీలకు ఈ తీర్మానం ప్రవేశపెట్టాలంటే కనీసం 50మంది ఎంపిలు సంతకాలుచేయాల్సి ఉంటుంది. ≫2



# ఆకాశంలో అద్భుతం

## భూమికి చేరువగా 5 గ్రహాలు

ఒకే కక్ష్యలోకి వచ్చిన బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, యురేనస్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆకాశంలో అద్భుతం గోచరించింది. మంగళవారం సాయంత్రం ఐదు గ్రహాలు ఒకే కక్షలో కనువిందుచేసాయి. సూర్యాస్తమయం తర్వాత చంద్రడికి చేరువగా ఈ గ్రహాలను వీక్షించేవిధంగా కనిపించాయి. గురుడు,బుధుడు,శుక్రుడు, అంగారకుడు, వరుణగ్రహాలు దర్శనమిచ్చినట్లు ఖగోళ నిపుణులు వెల్లడించారు. ఈ గ్రహాలు రాత్రిపూట ఆకాశంలో కనిపించినప్పటికీ ఇవి ఒకే సరళరేఖపై కనిపించలేదు. బూమికి చేరువగా ఉండే గ్రహమైన శుక్రుడు, సౌరవ్యవస్థలో పెద్దగ్రహమైన గురుడు మరోసారి ఆకాశంలో కనువిందుచేసారు. గతంతో పోలిస్తే ఈసారి ఒకదానికొకటి దూరంగా ఈ రెండు గ్రహాలు కనిపించినట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు అంచనావేసారు. రాత్రిపూట తక్కువ వెలుతురు ఉండే గ్రామీణ ప్రాంతాల్లో వీటిని సులువుగా వీక్షించవచ్చని చెపుతున్నారు. ఆకాశంలో పశ్చిమంవైపు చూస్తే ఇవి కనిపిస్తాయని, చంద్రడితోపాటు శుక్రగ్రహం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తుందని, అంగారక గ్రహం చంద్రుడికి చేరువగా ఉంటుందని, భూమినుంచి దూరంగా ఉండటం వాటిప్రస్తుత కక్షను బట్టి అంగారకుడు గురుగ్రహాలు కాస్త మసకచీకటిలో ఉన్నట్లు కనిపించినట్లు గ్రహపరిశోధకులు చెపుతున్నారు. గురు,శుక్ర, అంగారకగ్రహాలుప్రకాశిస్తాయని అందువల్ల ≫2



## మెడికల్ సీట్లలో దేశంలో ఫస్ట్

మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్య కళాశాలలు

మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల పనులను త్వరగా పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాదికిగాను రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీలపై మంగళవారం నిమ్స్ ఆసుపత్రి నుంచి జూమ్ మీటింగ్ ద్వారా మంత్రి సమీక్షను నిర్వహించారు. జూమ్ సమావేశంలో మంత్రులు సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల ≫2

## 4న జరగాల్సిన హార్టికల్చర్ ఆఫీసర్ పరీక్ష వాయిదా

7లో

# 'మెట్రో' రెండోదశ ఎందుకివ్వరు?



**వారణాసి, కాన్పూర్, ఆగ్రాలకు ఇచ్చి హైదరాబాద్‌కు లేదనడం వివక్షే...**

తెలంగాణకు మొండిచేయి అన్యాయం

కేంద్రానికి పూర్తి సమాచారం ఇచ్చినా స్పందించడం లేదు

ఘాటు లేఖ రాసిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోరైల్ రెండో దశ ప్రస్తుతం తరుణంలో సాధ్యం కాదంటూ కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేయటంపై పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు కేంద్ర ప్రభుత్వానికి ఘాటైన లేఖ రాశారు. అత్యంత రద్దీ కలిగిన హైదరాబాద్‌లో మెట్రోరైల్ ప్రాజెక్టు రెండవ దశ సాధ్యం కాదని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన నగరాలకు మాత్రం పక్షపాత ధోరణితో మెట్రోరైల్ ప్రాజెక్టులు ఇస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ తన లేఖలో ఎత్తి చూపారు. గాంధీనగర్, కొచ్చి, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలతో పాటు చాలా తక్కువ జనాభా కలిగిన లక్నో, వారణాసి, కాన్పూర్, ఆగ్ర, ప్రయాగ్రాజ్, మీరట్ వంటి ఉత్తర్‌ప్రదేశ్‌లోని చిన్న పట్టణాలకు మెట్రో ప్రాజెక్టులను కేంద్రం కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. జనాబా రద్దీ తక్కువగా ఉన్న ఇలాంటి నగరాలకు మెట్రో రైల్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్న కేంద్రం, హైదరాబాద్ నగరానికి మాత్రం మెట్రోరైల్ విస్తరణ అర్హత లేదనే చెప్పడం తనకు అత్యంత ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మెట్రో నగరంగా హైదరాబాద్ ఉన్నదని, ఇలాంటి నగరంలో ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండే అవకాశం ఉందన్న వాదన అర్థరహితం అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అనేక చిన్న నగరాలు, పట్టణాలు మెట్రో రైల్ ప్రాజెక్టులను అర్హత సాధించినప్పుడు హైదరాబాద్ మెట్రో నగరానికి మాత్రం ఎందుకు ఆ అర్హత పొందదని కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇది ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పక్షపాత దృక్పథంతో తీసుకున్న నిర్ణయమేనన్న భావన కలుగుతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్టానికి అన్ని అర్హతలు, అనుకూలతలు ఉన్న వివిధ రంగాల్లోని ప్రాజెక్టులు, కేటాయింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షతను అనేక సార్లు తమ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు స్వయంగా తాను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చామన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సానుకూల స్పందన రాలేదన్నారు. దేశంలో తెలంగాణతో ≫2



## పాన్-ఆధార్ లింక్ గడువు 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ, మార్చి 28:** పాన్-ఆధార్ అనుసంధానికి గడువును కేంద్రం పొడిగించింది. మార్చి 31తో గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు పెంచుతూ జూన్ 30 వరకు అనుసంధానికి అవకాశం ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులకు మరింత సమయం ఇచ్చే ఉద్దేశంతో గడువు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలియచేసింది. నిర్దేశిత గడువులోగా పాన్-ఆధార్ అనుసంధానం పూర్తి చేయకుంటే జులై 1 నుంచి పాన్ నిరుపయోగంగా మారనుంది. పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపు పన్ను ≫2



మంగళవారం హైదరాబాద్‌లో టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశంలో చంద్రబాబు, యనమల, అచ్చెన్నాయుడు తదితరులు

## షర్మిల ఇంటి వద్ద ఉద్రిక్తత

కార్యకర్తలు, పోలీసుల తోపులాట.. కింద పడిపోయిన షర్మిల



హైదరాబాద్‌లో మంగళవారం కార్యకర్తలు, పోలీసుల తోపులాటలో కిందపడిపోయిన షర్మిల

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల నివాసం లోటస్‌పాండ్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఛలో ఉస్మానియా ఆసుపత్రికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి అక్కడ పరిస్థితులను స్వయంగా చూడాలనుకున్నారు. ఈక్రమంలో ఉస్మానియా ఆసుపత్రి సందర్శన కోసం నగరంలోని లోటస్‌పాండ్ నుంచి బయటకు వచ్చిన షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుతగలడంతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారి తీశాయి. పోలీసులు, షర్మిలకు మధ్య వాగ్వావాదం చేసుకుంది. ఈ ≫2

# 40 మంది ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

## వైఎస్సార్సీ నుంచి టచ్‌లో ఉన్నారంటున్న టిడిపి ఎపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

హైదరాబాద్‌లో టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశం

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు

తెలంగాణలో 119 స్థానాల్లో పోటీ: కాసాని

మే 27, 28న రాజమహేంద్రవరంలో మహానాడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి28:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా వైస్సార్సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు వచ్చిన ఆరోపణలను టిడిపి పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 32 మంది సభ్యులు పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల్లో ≫2

# కెటిఆర్ కనుసన్నల్లోనే 'సిట్'

## సిబిఐ, ఇడి, ఎసిబిలతో ప్రత్యేక సిట్ వేయాలి

ఢిల్లీలో మీడియాతో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీపై ప్రశ్నించినందుకు తమకు నోటీసులు ఇస్తున్నారని, దోపిడి దొంగతనం చేసిన మంత్రి కెటిఆర్‌కు సమాచారం ఇస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ అంశంపై మాట్లాడారు. ఈకేసులో బ్యాంకు లావాదేవీలు కంటే ఆర్థిక లావాదేశీలు ఎక్కువ జరిగాయన్నారు. కోట్ల రూపాయలు చేతులు మారాయన్నారు.మనీలాండరింగ్, హవాలాతోపాటు విదేశాల్లో లావాదేవీలు జరిగాయన్నారు. సిట్ ఒక్కటే ఈ కేసును విచారించలేదన్నారు. అందుకే సిబిఐ, ఈడి, ఏసిబి శాఖలతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఫిర్యాదు చేసేందుకు కాంగ్రెస్ ఎంపిలు, మాజీ ఎంపిలు గత రెండు, మూడు రోజులుగా అపాయింట్‌మెంట్ అడుగుతుంటే సిబిఐ, ఈడి డైరక్టర్లు తమకు సమయం ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారని, అందుకే అవినీతి నిరోదక చట్టం కూడా వర్తిస్తుందాన్నరు. కాని సిట్ అవినీతి నిరదోదక చట్టం కింద ఒక్క సెక్షన్ కూడా పెట్ట లేదన్నారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసులు పెడితే ఈ కేసులు ఏసిబి పరిధిలోకి వెళ్తాయన్నారు. ఏసిబి కోర్టుకు క్రిమినల్ కేసులను కూడా విచారించే అధికారం ఉంటుందన్నారు. దీని ద్వారా విచారణ త్వరగా ముగుస్తుందన్నారు. సిబిఐ కేసు ఇస్తే ఈడి కూడా వస్తుందన్నారు. అప్పుడు ఇంకా సత్వరమే కేసులు తేలే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం నిందితుల మీద పెట్టిన సెక్షన్లు, సాధారణ కోర్టుల్లో విచారణ జరిగితే ఈ కేసు తేలడానికి ≫2



మంగళవారం పార్లమెంటులో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ ఎంపీలు కేశరావు, సంతోష్ తదితరులు

# స్పీకర్‌పై అవిశ్వాసం!

≫ కాంగ్రెస్‌పార్టీ ఇందుకోసం ఇతర విపక్ష పార్టీలనుంచి మద్దతు కూడగట్టేందుకు కసరత్తులుచేస్తోంది. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంవల్ల విపక్ష సభ్యులను అణిచివేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలుచేస్తోందని, పరువునష్టంకేసులో తీర్పువెలువడిన 24 గంటలకే రాహుల్‌పై అనర్హత వేటువేసారని, ఇదంతా ఒక వ్యూహంప్రకారమే నడిచిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అనర్హత వేటుపడిన రెండురోజులకే అధికారిక బంగ్లా ఖాళీచేయాలనిమరోసారి నోటీసు జారీచేయడం ఇదంతా కాంగ్రెస్ పార్టీని పూర్తిగా అణగదొక్కేందుకేనని భావిస్తున్నారు. అయితే అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వాలన్నా ముందు సభా కార్యక్రమాలు సజావుగా సాగాలి. విపక్షాలే సజావుగా సాగనీయడంలేదని అధికారపక్షసభ్యులు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. విపక్షాలన్నింటి మద్దతుతో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరుపుతోంది. నాలుగుసార్లు ఎంపిగా గెలిచిన రాహుల్‌గాంధీ అనర్హత వేటుతో ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేసే అర్హత కోల్పోతారు. హైకోర్టు స్టే మంజూరుచేస్తేనే ఆయనకు ఊరట లభిస్తుంది. బడ్జెట్ పార్లమెంటుసమావేశాలు ఆసాంతం విపక్షాల నిరసనలతో వాయిదాలుపడుతూ వచ్చాయి. ఆదాని వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని పట్టుబట్టిన విపక్షాలు ఆ డిమాండ్ సాధించేంతవరకూ నిద్రపోమని చెపుతున్నాయి. ముందురోజు కాంగ్రెస్ ఎంపిలందరూ నల్లదుస్తులుధరించి వచ్చారు. అలాగే స్పీకర్‌చైర్‌పై కాగితపు ముక్కలను విసిరారు. రాహుల్‌పై అనర్హత వేటుకునిరసనగా పెద్ద ఎత్తున నినాదాలుచేయడంతో స్పీకర్ నిష్క్రమించారు. స్పీకర్ చైర్‌పై ఒక బ్యానర్‌ను కూడా విసిరివేసారు. విపక్ష డిమాండ్లను వినిపించనీయకుండా లోక్‌సభలో మైకులను కూడా నిలిపివేసారని ఆరోపిస్తోంది. అంతకుముందు మైకులను కిందికి వంచి ఉంచేవారు. ఇపుడు సభా కార్యకలాపాల్లో విపక్షనిరసనలు వినపడకుండా మైకులను పనిచేయకుండాచేస్తున్నారు. కేవలం మోడీ స్నేహితునికోసమే లోక్‌సభలో మైకులు పనిచేయనీయకుండా చేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

# ఆకాశంలో అద్భుతం

≫ వాటిని సాధారణ కంటితోనే చూడ వచ్చని వరుణ గ్రహం భూమినుంచి 3.05 వందల కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, ఆగ్రహాన్ని గుర్తించడానికి టెలిస్కోపులు అవసరమనం ఖగోళ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో ఈగ్రహాలను వీక్షించినట్లు కూడా భారత ఖగోళ శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

## వైద్యం వికటించి ఒకరు మృత్యువాత

### నెల్లూరు జిల్లాలో దారుణం

**సైదాపురం(నెల్లూరు), మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సైదాపురంలో ఆర్ఎంపి వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించి ఓ వ్యక్తి మృతి చెందాడు .పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని లింగసముద్రం గ్రామ అరుంధతీయవాడకు చెందిన తాడి శ్రీనివాసులు(56) కాలుకు పాతగాయం ఉండటంతో చికిత్స కోసం సైదాపురంలోని ప్రజావైద్యశాల నిర్వాహకుడు ఆర్ఎంపి ప్రసాద్‌ను ఆశ్రయించాడు. అయితే ఇంజక్షన్ అంటే భయం ఉందని గాయం తగ్గేందుకు మందులు రాసివ్వాలని అడిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే గాయం మానాలంటే ఇంజక్షన్ తప్పదని ఆర్ఎంపి ప్రసాద్ ఇంక్షన్ చేయడంతో తాడి శ్రీనివాసులు అపస్మారకస్థితి వెళ్లాడు. నోట్లో నురుగవచ్చి మృత్యువాతకు గురయ్యాడు. శ్రీనివాసులు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు ఆర్ఎంపి ప్రసాద్‌ను నిలదీయడంతో సైదాపురంలోఘర్షణ వాతావరణం నెలకొంది. మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన చేయడంతో సైదాపురం ఎస్ఐ నాగబాబు సంఘటన స్థలికిచేరుకుని పోలీసుసిబ్బంది సహకారంతో ఆర్ఎంపి ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

## కెటిఆర్ కనుసన్నల్లోనే 'సిట్'

≫ సంవత్సరాలు పడుతుందన్నారు. మంత్రి కెటిఆర్ ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి ఎదురుదాడి చేస్తూ, విచాన అధికారులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తెస్తున్నారన్నారు. తెలంగాణలో ఏదైనా సంచలన సంఘటనలు జరిగినప్పుడు అందులో ప్రభుత్వ పెద్దల పాత్ర కనిపించినప్పుడు వారిని కాపాడేందుకు, సమస్యను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం ప్రతిసారి సిట్‌ను నియమిస్తుందన్నారు. ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారి శ్రీనివాస్ ట్రాక్ రికార్డు సరిగా లేదు, గతంలో హైకోర్టుకు కంటెప్ట్ ఆఫ్ కోర్టు కింద ఆయనకు రెండు వారాల శిక్ష విధించిందన్నారు. టిఎస్‌పిఎస్‌లో నమోదు చేసుకున్న 30లక్షల మంది,నమోదు చేసుకోని 20 లక్షల మంది అంటే 50లక్షల మంది నిరుద్యోగుల సెంటిమెంట్‌తో ముగిపడి ఉందన్నారు. తెలంగాణాలో నిజాయితీపరులైన అధికారులు ఉన్నారని, ఇప్పటికైనా ఆంధ్రాఅధికారుల చేతుల్లోంచి విచారణను తప్పించాలని డిమాండ్ చేశారు.సిబిఐ,ఈడి,ఏసిబి, డిపార్ట్‌మెంట్స్‌కలిపి సిట్‌వేసి ఇందులో ఉన్న పెద్దలందరిని శిక్షించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందన్నారు.

# వెంటనే పంటసాయం

≫ శాంతికుమారితో ముఖ్యమంత్రి సమీక్షించారు. 4లక్షల ఎకరాలకు సంబంధించి... 1 లక్షా 55వేల మంది అర్హులకు పోడు పట్టాలు అందించేందుకు... పాస్ బుక్కులు ముద్రించి సిద్ధంగా ఉన్నామని అధికారులు సిఎంకు తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం అన్ని అంశాలతో తాము సిద్ధంగా ఉన్నామని అధికారులు సిఎం కెసిఆర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో అర్హులకు పోడు భూముల పట్టాల పంపిణీ కోసం తేదిని త్వరలోనే ప్రకటిస్తామని సిఎం తెలిపారు.

**శ్రీసీతారాముల కళ్యాణ నిర్వహణకు కోటీ రూపాయలు**

శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 30న భద్రాచలంలో జరుగనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి 1 కోటీ రూపాయలను సిఎం కెసిఆర్ మంజూరు చేశారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా,భద్రాచల దేవస్థానం ఆదాయం కోల్పోయిన నేపథ్యంలో,దేవదాయ శాఖ అభ్యర్థన మేరకు,కళ్యాణ నిర్వహణ కోసం సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిఎం అధికారులను ఆదేశించారు.

**సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు**

సిఎం కెసిఆర్ వద్ద సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్,వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు,డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సిఎం ముఖ్యకార్యదర్శి నర్సింగ్‌రావు,సిఎం కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి,భూపాల్‌రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 'మెట్రో' రెండోదశ ఎందుకివ్వరు?

≫ పోల్చుకుంటే ఎలాంటి అర్హతలు లేకున్నా ఇతర పట్టణాలకు, రాష్ట్రాలకు ప్రాజెక్టులను కట్టబెడుతూ తెలంగాణాకు పదేపదే కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఇది ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం, ప్రధానంగా హైదరాబాద్ నగరం పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న పక్షపాత దృక్పథమేనని, కేంద్రానిది సవతి తల్లిప్రేమ అని మంత్రి కెటిఆర్ ఘాటుగా స్పందించారు.

ఇప్పటికే అనేక సార్లు కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖకు మెట్రోరైల్ రెండవ దశకు అవసరమైన అన్ని రకాల సమాచారాన్ని అందించడంతో పాటు డిపిఆర్‌ను సైతం అందించామన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ, పిహెచ్‌డిటి గణాంకాలు, ఇతర అర్హతలను, సానుకూలతలను అనేకసార్లు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకునివచ్చామన్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ మున్సిపల్ శాఖ తరుపున గతంలో అందించిన సమాచారాన్ని ఈ సందర్భంగా జత చేశారు. కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సమాచారం అందించిన, తమకు ఎలాంటి సమాచారం అందలేదని చెబుతున్న నేపథ్యంలో మరోసారి సమగ్ర సమాచారాన్ని, అన్ని రకాల పత్రాలను నివేదికలను కేంద్రానికి పంపుతున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు.

కేంద్రమంత్రి హార్‌దీప్‌సింగ్ పూరిని వ్యక్తిగతంగా కలిసి హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టు రెండవ దశ ప్రాధాన్యతను వివరించేందుకు తాను స్వయంగా అనేకసార్లు ప్రయత్నించినా, పట్టణాభివృద్ధి శాఖ కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. అయితే కేంద్రమంత్రి హారీష్‌పూర్తి నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పట్టణాభివృద్ధి శాఖ హైదరాబాద్ నగర మౌలిక వసతుల ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా, అవసరాలే ప్రాతిపదికగా సరైన నిర్ణయం తీసుకుని తెలంగాణ ప్రాజెక్టులు కేటాయిస్తారని ఆశించినట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో మెట్రోరైల్ ప్రాజెక్టు రెండవ దశ ప్రతిపాదనలో ఉన్న సానుకూలతలను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తుందని ఆశించినట్లు, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసేందుకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉందని, తన లేఖలో హార్దీప్‌సింగ్ పూరికి తెలిపారు.



మంగళవారం పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న బిజెపి ఎంపీలు

# 40 మంది ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

≫ కలిపి మొత్తం 17 అంశాలపై సమావేశంలో దాదాపు రెండు గంటలపాటు చర్చించి పలు తీర్మానాలు చేశారు. మూడు ప్రధాన కమిటీలను సైతం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పొలిట్‌బ్యూరో తీసుకున్న నిర్ణయాలను టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగనే మర్చిపోయి టిడిపికి ఓటేశారేమో ఎవరికి తెలుసు? అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీక్రెట్ ఓటింగ్ జరుగుతుందని,మరి సీక్రెట్ ఓటింగ్ వివరాలు ఎలా ఎల్లడయ్యాయో సజ్జల చెప్పాలని అన్నారు. వైసీపీ పిచ్చి ప్రేలాపనలు ఆపాలని హితవు పలికారు. టిడిపి నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలను ఎంతకు కొన్నారో జగనే చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు తమను సంప్రదించలేదని అన్నారు. కాగా, 40 మంది వెస్సార్సీపీ ఎమ్మెల్యేలు టిడిపితో టచ్‌లో ఉన్నారని, వారు టిడిపిలోకి వస్తామని కోరుతున్నారని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలు సరిచూసుకున్న తర్వాతే ఎవరిని చేర్చుకోవాలో ఎవరిని చేర్చుకోకూడదో నిర్ణయించుకుంటామని తెలిపారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రూపకల్పనపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేయాలని పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. లో మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ నేతలతో చంద్రబాబు చర్చించారు. ప్రతి పేదవాడి జీవితం మారేలా మేనిఫెస్టో రూపొందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం పార్టీయేనని,పేదలకు ఇప్పుడు అందుతున్న దాని కంటే రెట్టింపు సంక్షేమం అందించేలా మేనిఫెస్టో ఉండాలని సూచనలు చేశారు. ఈసారి ఎన్నికల మేనిఫెస్టో భిన్నంగా రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఆర్థిక తారతమ్యం లేకుండా ఆదాయాన్ని అందరికీ పంచే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేయాలని టిడిపి అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. దీని కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు నిర్వహించాలని నిర్నయించినట్లు తెలిపారు. మే 28లోపు రెండు నెలల్లోలోపు రెండు రాష్ట్రాలు కలిపి 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 42 సభలు, మిగతా సభలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విదేశాల్లోనూ ఎన్టీఆర్ శతజయింతి వేడుకల సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో 41 ఏళ్లుగా టిడిపి సాధించిన విజయాలను, పరిపాలనా తీరులను, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన సందర్భాన్ని ఈ సభల్లో తెలియజేస్తామని పేర్కొన్నారు. కొత్త తరానికి తెలుగుదేశం ఆవశ్యకతను తెలుపుతామని పేర్కొన్నారు. ఈసారి మహానాడు రెండు రోజుల పాటు నిర్వహించనున్నామని, మే 27,28 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా మహానాడు ఘనంగా నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని అచ్చెనాయుడు తెలిపారు. మహానాడు కోసం మరో కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

**5వేల రూపాయాలతో శాశ్వత సభ్యత్వం**

ఆంధ్రప్రదేశ్‌లో బాదుడే బాదుడు కార్యక్రమానికి కొనసాగింపుగా... ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యాక్రమాన్ని ఏప్రిల్ ఆఖరి వరకూ నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువగళం కార్యక్రమం విజయంవంతంగా సాగుతోందని, ఏపీలో తెచ్చిన జీవో నెంబర్ 1పై పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పోలిట్‌బ్యూరో భావించింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సంసిద్ధంగా ఉండాలని పార్టీ కేడర్,లీడర్‌లకు దిశానిర్దేశం చేసింది. తెలంగాణలో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ సహా... అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని పోలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించినట్లు పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వేగవంతం చేయాలని అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, జీవతకాల(లైఫ్‌టైమ్) మెంబర్‌షిప్‌ను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు రూ.5వేల రుసుముగా పోలిట్‌బ్యూరో నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి రెండు రాష్ట్రాల ప్రజల సమస్యలు, విభజన హామీలు నిలబెట్టుకునే అంశాలకు సంబంధించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. నేతల నుంచి కార్యకర్త వరకు ఇక క్షేత్ర స్థాయిలో పనిచేసే విధంగా పోలిట్‌బ్యూరో కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**29-3-2023 బుధవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
అష్టమి రా.09-52; ఆరుద్ర రా.08-59
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. వ్యాపారులకు లాభం.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** సంతోషంగా గడుస్తుంది. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకం.

**తుల:** రుణాలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పనులు పూర్తవుతాయి.

**ధనస్సు:** బంధువులను కలుసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనం పాటించడం అవసరం.

**కుంభం:** సామాన్య ధన లాభం. ఊహించని వార్తలు వింటారు.

**మీనం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. విద్యార్థులకు విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## దేశంలో ఫస్ట్

≫ కమలాకర్, ఎర్రబెల్లి దయాకరరావు, హెల్త్‌సెక్రటరీ రిజ్వీ,9 జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేలు, వైద్యాధికారులు, టీఎస్ఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. 9 కాలేజీల్లో త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. స్థానికంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకుంటూ అకడమిక్ ఇయర్ ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్ధేశనంలో వైద్యవిద్య విప్లవం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మారుమూల జిల్లాల్లో సైతం మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. 2014లో రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీలు ఉంటే..ఈ ఏడాదితో రాష్ట్రంలో మొత్తం 26 మెడికల్ కాలేజీలు అవుతాయని తెలిపారు. 2014లో రాష్ట్రంలో 850 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా.. ప్రస్తుతం 2790 సీట్లు ఉన్నాయన్నారు. 9 కాలేజీలు ప్రారంభించిన అనంతరం రాష్ట్రంలోని ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3690కి పెరుగుతుందన్నారు. మెడికల్ సీట్ల విషయంలో తెలంగాణదేశంలో మొదటిస్థానంలో ఉందన్నారు. లక్ష జనాభాకు 19 ఎంబీబీఎస్ సీట్లు.. 7 పీజీసీట్లతో మొదటి స్థానంలో ఉన్నామన్నారు.

## 3 నెలలు పొడిగింపు

≫ చట్టం 1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. రూ.1000 అపరాధ రుసుముతో మార్చి 31లోపు అనుసంధానానికి చివరి అవకాశం ఇచ్చింది. తాజాగా ఆ గడువును మరో మూడు నెలలు పొడిగించింది. చెల్లుబాటులో లేని పాన్‌తో బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతాల్లాంటివి తెరవలేదు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకూ నిబంధనలు అడ్డువస్తాయి.

## షర్మిల ఇంటి వద్ద ఉద్రిక్తత

≫ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో వైఎస్ షర్మిల కిందపడిపోయారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో సౌకర్యాలు లేవని, రూ.200కోట్లతో టవర్స్ కడతామని సిఎం తొమిదేళ్ల క్రితం చెప్పాదన్నారు. ప్రజలకు వైద్యం అందడం లేదని,ఫిర్యాదు వచ్చాయన్నారు. ప్రతిపక్షాలను ఆపడానికి శాంతి భద్రతల సమస్య అంటారా అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్‌కు ఆమె అప్పీల్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, ఇక్కడ ప్రజల పక్షా పోరాటం చేసే పరిస్థితి లేదన్నారు. ప్రజల గొంతు వినిపించినా అరెస్టు చేస్తున్నారన్నారు. కెసిఆర్ నియంత అని మరోసారి నిరూపణ అయిందన్నారు. వైఎస్సాఆర్ బిడ్డకు కెసిఆర్ భయపడుతున్నాడన్నారు. అందుకే నన్ను అపుతున్నాడన్నారు. ప్రజల సమస్యల మీద పోరాటం చేయాలని అనుకున్నామన్నారు. ఈ రోజు ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లాలని అనుకున్నామన్నారు. అక్కడి రోగులకు వైద్యం అందడం లేదన్నారు. అక్కడ సమస్యల మీద పోరాటం చేయాలని అనుకున్నామన్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 944141
2nd Prize Rs.7000/- 90225
3rd Prize Rs.3500/-
09040 18385 28888 35169 37232
39250 49585 50350 82492 92343
4th Prize Rs.200/-
0328 1468 2583 2915 2938 3862 4200
6901 7525 9499
5th Prize Rs.100/-
1172 2179 2280 2803 5040 5270 5994
7318 7798 9791
6th Prize Rs.50/-
0079 1272 3090 4538 5661 6864 9101
0138 1669 3091 4591 5677 7054 9383
0169 1710 3143 4796 5687 7063 9405
0188 1711 3197 4901 5823 7124 9534
0212 1808 3251 4909 5846 7540 9551
0214 2026 3387 4981 5954 7617 9558
0393 2184 3580 5018 6090 7728 9686
0628 2336 3604 5174 6160 7748 9740
0674 2382 3783 5271 6282 7788 9804
0816 2397 3793 5350 6301 7818 9920
0893 2461 3934 5381 6460 7904
0990 2472 4218 5480 6506 8487
1157 2523 4335 5493 6543 8777
1166 2641 4470 5553 6584 8950
1167 2872 4485 5577 6721 9013

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 736238
2nd Prize Rs.7000/- 21210
3rd Prize Rs.3500/-
05993 14539 32404 52450 56145
64131 72462 83615 86957 97065
4th Prize Rs.200/-
0539 0641 0762 1497 2662 3727 3838
6056 7330 9650
5th Prize Rs.100/-
0288 1470 1819 2239 2687 3314 4028
5682 6876 9313
6th Prize Rs.50/-
0155 1868 2852 4081 5690 7714 9015
0234 1998 2878 4106 5756 7788 9209
0274 2008 2895 4216 5919 7982 9216
0478 2036 2901 4511 5997 8021 9341
0510 2139 3013 4562 6015 8030 9553
0565 2162 3049 4668 6062 8075 9554
0569 2231 3188 4993 6123 8300 9774
0609 2348 3451 5175 6269 8336 9853
1124 2421 3596 5180 6545 8369 9926
1194 2590 3603 5372 6753 8577 9938
1355 2634 3748 5397 7017 8603
1369 2665 3760 5496 7075 8723
1383 2753 3849 5547 7113 8745
1675 2811 3886 5578 7270 8905
1863 2848 4076 5597 7708 8918

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 582483
2nd Prize Rs.7000/- 28792
3rd Prize Rs.3500/-
00394 03896 09571 15449 24757
25123 40279 48576 48662 92399
4th Prize Rs.200/-
0289 1605 1750 2974 5478 7371 7490
7627 8073 8201
5th Prize Rs.100/-
0630 1651 3568 3609 5327 8045 8616
9415 9454 9807
6th Prize Rs.50/-
0163 1113 3054 5060 6135 7203 8941
0180 1141 3278 5071 6167 7209 9204
0215 1163 3471 5111 6183 7289 9348
0230 1278 3477 5263 6224 7302 9368
0423 1291 3576 5352 6284 7368 9404
0482 1610 3637 5419 6390 7794 9442
0507 1724 3734 5554 6427 7875 9494
0616 1997 3750 5598 6533 7896 9670
0658 2028 3865 5628 6536 8207 9697
0673 2110 4659 5675 6547 8219 9889
0800 2227 4679 5743 6754 8240
0812 2551 4867 5893 6793 8376
0829 2609 4955 5924 6824 8753
0837 2891 5009 5948 6874 8799
1003 2994 5023 6057 7171 8902

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 487329
2nd Prize Rs.7000/- 70164
3rd Prize Rs.3500/-
02387 11765 26461 37490 40571
65116 65879 69954 82759 94895
4th Prize Rs.200/-
0129 2789 3808 4621 4772 5766 6348
7558 9257 9829
5th Prize Rs.100/-
0820 1184 1320 2345 2919 3955 4305
4884 5799 7391
6th Prize Rs.50/-
0059 2139 3704 5427 6693 7489 8971
0218 2262 3830 5527 6742 7539 9061
0295 2304 4147 5542 6759 7557 9062
0316 2738 4236 5671 6820 7882 9356
0333 2756 4372 5684 6921 7942 9404
0604 3112 4460 5823 6925 7947 9623
0615 3242 4495 5903 6942 8007 9681
0998 3286 4550 6109 7007 8133 9770
1080 3299 4673 6111 7054 8210 9771
1113 3371 4847 6334 7069 8502 9775
1317 3452 4858 6391 7126 8652
1360 3485 4897 6395 7136 8849
1499 3542 5240 6492 7139 8863
1757 3587 5274 6582 7150 8885
2098 3697 5331 6620 7337 8960

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 641397
2nd Prize Rs.7000/- 87929
3rd Prize Rs.3500/-
12530 20300 25972 31952 36784
84381 86170 89157 94224 97796
4th Prize Rs.200/-
0074 0337 0475 3338 4032 5355 6958
7327 9658 9879
5th Prize Rs.100/-
0387 1179 1487 1728 4979 6893 7285
7925 7945 9173
6th Prize Rs.50/-
0080 1441 2208 3903 5474 7494 8703
0191 1522 2781 4023 5681 7564 8927
0212 1523 2878 4050 5999 7582 8960
0265 1541 2892 4149 6107 7631 8983
0283 1641 2944 4304 6243 7635 9135
0293 1680 2979 4561 6343 7728 9159
0336 1740 3139 4682 6857 7852 9183
0502 1744 3356 4786 6944 7933 9276
0624 1817 3601 4797 6954 7977 9631
0630 1851 3675 4884 6983 8258 9766
0821 1878 3683 4918 7107 8342
0844 2011 3736 4923 7279 8404
1323 2184 3755 5136 7299 8538
1334 2190 3871 5173 7343 8620
1346 2194 3879 5273 7367 8689

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 865452
2nd Prize Rs.7000/- 92003
3rd Prize Rs.3500/-
03545 15086 15551 36647 38480
44215 78379 99380 99838 99998
4th Prize Rs.200/-
1312 2725 2965 3422 4219 4340 5456
6781 8052 9731
5th Prize Rs.100/-
0586 2662 3565 3934 4759 6089 6242
6258 6510 9288
6th Prize Rs.50/-
0046 1233 3096 5614 6972 8025 9162
0061 1321 3216 5704 7131 8095 9293
0149 1362 3275 5725 7170 8104 9495
0217 1491 3296 5755 7173 8116 9511
0263 1772 3311 5826 7422 8141 9699
0419 1789 3532 5838 7521 8276 9727
0513 2148 3717 5863 7659 8394 9813
0595 2162 3998 5880 7734 8512 9870
0637 2278 4007 6440 7759 8763 9884
0800 2289 4153 6467 7763 8797 9916
0809 2441 4377 6766 7791 8892
0889 2473 5018 6806 7844 8909
0938 2673 5060 6826 7986 8933
1119 2702 5121 6834 8012 9155
1132 2956 5575 6862 8022 9161

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 326371
2nd Prize Rs.7000/- 53226
3rd Prize Rs.3500/-
13051 32486 35358 38033 39668
40435 49279 63348 68579 98670
4th Prize Rs.200/-
0424 1985 2623 3268 4365 4540 6090
7052 7600 8111
5th Prize Rs.100/-
0406 1275 1461 2394 2731 5113 5473
7592 9261 9283
6th Prize Rs.50/-
0135 1331 2782 4310 5340 6957 8442
0144 1543 3331 4366 5549 7040 8516
0225 1609 3435 4441 5691 7205 8596
0230 1656 3542 4480 5782 7339 8608
0235 1975 3568 4490 5854 7387 8849
0305 2137 3711 4498 5884 7455 9057
0395 2139 3871 4720 6143 7499 9610
0600 2216 3922 4796 6187 7570 9674
0692 2246 4055 4797 6590 7613 9795
0796 2315 4084 4801 6611 8147 9978
0809 2332 4178 4877 6702 8267
0881 2361 4258 4993 6715 8283
0919 2488 4288 5033 6766 8299
1126 2495 4289 5283 6810 8372
1196 2697 4298 5330 6944 8392

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 193458
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
01626 16100 32864 42082 50552
52257 63698 66887 68392 73278
4th Prize Rs.200/-
0593 2255 3396 3582 4480 4570 4748
6366 6823 7711
5th Prize Rs.100/-
0333 2332 3258 3969 5501 5561 6378
6985 8166 9699
6th Prize Rs.50/-
0045 1953 3541 4505 5976 7490 8888
0080 2058 3583 4676 6013 7655 8916
0089 2070 3591 4694 6451 7670 9248
0269 2186 3603 4770 6470 7778 9344
0432 2427 3620 5449 6494 7827 9403
0830 2455 3727 5494 6584 7842 9416
0939 2926 3806 5581 6608 7886 9492
0974 3024 3817 5622 6636 8278 9858
1412 3106 3882 5710 6638 8318 9896
1723 3121 3974 5757 6689 8402 9999
1787 3138 4024 5795 6756 8489
1808 3190 4177 5837 6774 8581
1827 3194 4371 5896 6950 8691
1914 3351 4466 5910 7191 8817
1934 3459 4481 5975 7205 8849

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 965652
2nd Prize Rs.7000/- 67934
3rd Prize Rs.3500/-
07818 08612 10124 25606 38762
50583 60529 70378 71986 75065
4th Prize Rs.200/-
0688 0924 1785 1933 2322 4183 5350
5784 8410 8819
5th Prize Rs.100/-
1074 4010 5108 5437 5943 6340 6427
6835 7641 8550
6th Prize Rs.50/-
0169 1316 3322 4468 6355 7693 8850
0242 1383 3344 4494 6425 7816 8993
0245 1503 3524 4557 6437 8008 9163
0334 1533 3580 4581 6502 8015 9444
0372 1708 3682 4703 6818 8025 9477
0442 1983 3704 4894 6829 8032 9600
0574 2100 3840 5021 6845 8108 9605
0628 2195 3946 5376 6870 8143 9618
0648 2337 3998 5411 7027 8166 9825
0704 2439 4160 5416 7039 8374 9938
0908 2648 4169 5441 7282 8378
0926 2823 4198 5663 7309 8420
1098 2953 4227 5742 7357 8459
1146 3050 4247 6112 7570 8506
1307 3224 4401 6150 7665 8679

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 763424
2nd Prize Rs.7000/- 52996
3rd Prize Rs.3500/-
04003 15283 26899 41715 45478
49108 57656 63616 66300 83468
4th Prize Rs.200/-
0108 0885 1417 2054 2375 2439 4246
5210 8399 9524
5th Prize Rs.100/-
1585 2665 2741 4174 4811 5148 5867
8219 8589 9209
6th Prize Rs.50/-
0301 2158 3849 4872 6523 7878 9142
0310 2292 3867 4897 6628 8108 9208
0329 2315 3900 5130 6685 8129 9267
0356 2382 3909 5267 6942 8135 9292
0424 2400 3981 5271 6982 8152 9332
0450 2726 3982 5342 7062 8217 9450
0723 2795 4055 5388 7240 8230 9564
0808 2921 4120 5521 7478 8394 9600
1033 3098 4124 5650 7529 8419 9659
1130 3267 4135 5690 7578 8479 9692
1369 3429 4297 5803 7589 8553
1599 3530 4342 6290 7613 8677
1616 3577 4347 6314 7764 8941
1808 3789 4550 6371 7815 8980
2107 3840 4551 6452 7843 9129

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 638327
2nd Prize Rs.7000/- 49675
3rd Prize Rs.3500/-
19476 24578 45678 46882 52835
63424 78052 78561 86760 93463
4th Prize Rs.200/-
2798 2962 3401 4976 4986 7225 7732
7810 7943 8190
5th Prize Rs.100/-
0356 0710 2183 2185 2849 3367 4151
6583 8583 8587
6th Prize Rs.50/-
0234 1322 2992 4464 5794 7615 9254
0355 1546 3064 4726 5813 7688 9284
0424 1561 3071 4753 6002 7738 9356
0460 1612 3154 4759 6050 7827 9400
0462 1909 3191 4785 6188 7837 9428
0466 1983 3200 4836 6387 8064 9517
0533 2027 3219 4924 6432 8264 9560
0580 2035 3222 4998 6465 8316 9597
0617 2084 3386 5136 6553 8318 9764
0620 2276 3642 5535 6794 8391 9997
0685 2285 3650 5632 6934 8461
0724 2289 4046 5652 7209 8603
0957 2605 4200 5687 7300 8796
1051 2633 4251 5729 7316 9112
1057 2767 4317 5756 7531 9136

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 237189
2nd Prize Rs.7000/- 19356
3rd Prize Rs.3500/-
13253 25854 35723 43875 46962
59678 63789 73136 85654 92505
4th Prize Rs.200/-
1684 1713 1935 3239 4567 6612 6794
8016 9391 9540
5th Prize Rs.100/-
0445 1307 1435 2295 3622 5695 5826
6123 8775 9335
6th Prize Rs.50/-
0147 1348 2856 4249 6700 7664 8893
0160 1502 2924 4728 6747 7666 8955
0428 1512 3027 5007 6857 7798 9159
0611 1568 3247 5227 6886 7821 9311
0661 1768 3337 5238 6907 7961 9410
0682 1866 3412 5467 6937 8022 9527
0772 1907 3437 5564 6945 8027 9845
0894 1967 3441 5704 7092 8072 9859
0918 2042 3497 5713 7192 8074 9920
0928 2147 3632 5726 7336 8108 9932
0950 2313 3906 5823 7441 8342
1128 2378 3996 6208 7491 8364
1150 2513 4046 6307 7554 8518
1300 2586 4185 6374 7645 8526
1329 2844 4200 6596 7646 8820

## హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన కడప ఎంపి అవినాష్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి మంగళవారం నాడు అనూ హ్యంగా తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధి కారులు అవినాష్ రెడ్డిని ఇప్పటికే పలుమా ర్లు విచారించడం తెలిసిందే. ఈ విచారణ హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయంలో జరగడం విదితమే. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ తనను విచారించడం సవ్యంగా సాగడం లేదని, వేధిస్తున్నట్లుగా వుందని అవినాష్ రెడ్డి పలుమార్లు ఆరోపించడం తెలిసిందే. అయితే అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడడాన్ని సిబిఐ తరపు న్యాయవాదులు హైకోర్టులో తప్పుపట్టడం, దీనిపై హైకోర్టు అవినాష్ రెడ్డిని మందలించడం జరిగాయి. దీని తరువాత అవినాష్ రెడ్డి ఎక్కడా మీడియాతో మాట్లాడలేదు. అయితే తనపై సిబిఐ కఠిన చర్యలు తీసుకోకుండా చూడాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ తనను అరెస్టు చేసే అవకాశం వున్నందున ముందస్తు బెయిలు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ పై బుధవారం వాదనలు జరిగే వీలుంది.

## ప్రమాదవశాత్తు తుపాకి పేలి ఎఆర్ కానిస్టేబుల్‌కు గాయం



కంటి గాయమైన ఎఆర్ కానిస్టేబుల్ రాజశేఖర్ చికిత్స అందిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు శివారులోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో తుపాకి శుభ్రం చేస్తుండగా ప్రమాద వశాత్తు పేలి ఏఆర్ కానిస్టేబుల్ కంటికి గాయమైన సంఘటన మంగళవారం జరిగింది. సిద్దిపేట ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో 2013 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ రాజశేఖర్ తుపాకి శుభ్రం చేస్తుండగా ప్రమాద వశాత్తు పేలడంతో కుడి కన్నుకు గాయమైంది. వెంటనే రాజశేఖర్‌ను సిద్దిపేట ప్రభుత్వ జనరల్ అసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రాజశేఖర్‌ను హైదారాబాద్‌కు తరలించారు.

### రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లకు రూ.100 కోట్ల మేర

## పరువు నష్టం దావా నోటీసులు

### వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహారంపై నిరాధారామైన, అసత్య ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నేతలు రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు పంపించారు. టిఎస్‌పిఎస్‌సీ వ్యవహారంలో రాజకీయ దురద్దేశ్యంతో తన పేరు అనవసరంగా లాగుతున్నారని వీరిద్దరికి తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులను పంపించారు. సుధీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న తనకు పరువు భంగం కలిగించాలన్న దురుద్దేశ్యంలోనే బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలు తనపేరు పదేపదేద అబద్దాలను మాట్లాడుతున్నారన్నారు. కేవలం ప్రజాప్రతినిధిగా ఉన్నంత మాత్రాన ఎదుటి వారిపైన అసత్య ప్రేలాపనాలు చేసే హక్కు వీరికి లేదని పేర్కొన్న కెటిఆర్, ఇండియన్ ఫీనల్‌కోడ్‌లోని 499,500 నిబంధనల ప్రకారం పరువు నష్టం దావా నోటీసులు పంపించారు. ఎలాంటి ఆధారాలు లేని సత్యదూరమైన ఆరోపణలను మానుకోవాలని, ఇప్పటికే చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహారించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో డిమాండ్‌చేశారు. వారం రోజుల్లోగా తన వ్యాఖ్యల వెనక్కు తీసుకోకపోతే రూ.100కోట్ల రూపాయల పరువునష్టం దావాను ఎదుర్కొవాల్సి వస్తుందని తన నోటీసులో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా బండి సంజయ్, రేవంత్‌రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలను సాక్షాలతో సహా తన నోటీసులు మంత్రి కెటిఆర్ ప్రస్తావించారు.


IDBI బ్యాంక్
CIN65190MH2004GOI148838
IDBI బ్యాంక్ లిమిటెడ్
జోనల్ కార్యాలయం: డోర్ నెం.5-9-89/1&2, చాపెల్ రోడ్, P.B. No.370, హైదరాబాద్-500001, తెలంగాణ

హైదరాబాద్ జోన్‌లో ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ ఫర్నీషింగ్ కాంట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజి కన్వర్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రీ-క్వాలిఫికేషను

IDBI బ్యాంకు వారు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వారి కొత్త బ్రాంచీలు, ప్రస్తుతమున్న బ్రాంచీలు/కార్యాలయాలకు ప్రతిపాదిత ఆధునీకరణ/ఇతర ప్రదేశాల్లో ఏర్పాట్లు/ మరమ్మతుల కోసం ఆర్కిటెక్టులు, ఇంటీరియల్ ఫర్నీషింగ్ పనుల కాంట్రాక్టర్లు, విద్యుదీకరణ పనులు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజీ కన్వర్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రతిపాదించుచున్నది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 10, 2023. వివరములకు దయచేసి బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ www.idbibank.in ను దర్శించండి.

హైదరాబాద్ సం/-
మార్చి 29, 2023 డిప్యూటీ జోనల్ మేనేజరు



IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 4126 OF 2021

BETWEEN:
ICICI BANK
Rep. by its Authorized Officer,
Hyderabad ...PLAINTIFF
AND
Syed Mohammed Nazeer Ahmed ...DEFENDANT

To,
**Syed Mohammed Nazir Ahmed,**
H.No: 17-1-197/7/5, 1st Floor,
Saiababa Nagar, Dhobighat, Opp
Indian Oil Petrol Pump Lane,
Hyderabad- 500059 ...DEFENDANT

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **04.04.2023.** You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **04.04.2023** at **10.30 A.M.,** failing which the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1,
No. 301 & 302,
3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad- 500 016


## కృష్ణా బోర్డు ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్స్ రద్దు

### టిఎస్, ఎపి ప్రభుత్వాలకు బోర్డు చైర్మన్ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** కంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయంతో కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో పనిచేసే ఉద్యోగులకు ఇస్తున్న ప్రత్యేక అలవెన్స్ రద్దయింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో పనిచేసే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్స్‌ను రద్దు చేయాలని బోర్డు ఛైర్మన్ రెండు తెలుగు ప్రభుత్వాలను ఆదేశించారు. ఇప్పటివరకూ చెల్లించిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 మేరకు కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డులు ఏర్పాటయ్యాయి. ఇక్కడ పనిచేసేందుకు డిప్యూటేషన్‌పై వచ్చే ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని 2021 సంవత్సరంలో బోర్డు నిర్ణయం తీసుకుంది. అయితే కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో పనిచేసే వారికి మాత్రమే ఈ సదుపాయాన్ని వర్తింప చేసింది. గోదావరి నదీ యాజమాన్య బోరులోనూ ఇవ్వాలన్న ప్రతిపాదనకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అభ్యంతరం తెలిపింది. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ నుండి కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు వచ్చే వారికి బేసిక్‌లో 25 శాతం ప్రత్యేక అలవెన్స్ ఇస్తే ఇతర బోర్డుల్లో పనిచేసే వారి నుండి కూడా డిమాండ్లు వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక అలవెన్స్‌ను ఉపసంహారించుకోవాలని బోర్డు సూచించింది.


తెలంగాణ ప్రభుత్వం
జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ ప్రకటన
Lr.నెం. E1/322/పత్రికా ప్రకటన/JMC/2022-23 తేది: 27.03.2023
జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్‌లో నర్సరీ వద్ద వెదురు/కలప/సర్వేపోల్స్‌తో షెడ్ నెట్స్ నిర్మించడానికి పని పూర్తి ఐటమ్‌తో అన్ని ఐటమ్‌లు కలుపుకొని, అనుభవం వున్నవారి నుండి (అటువంటి నర్సరీ పనుల పోలిక రకంలో) సీల్డు కవర్‌లలో కొటేషనులు ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతోంది. కొటేషనుల దాఖలుకు చివరి తేది: 29.03.2023 సమయం సా.4.00గం. వరకు. మరిన్ని వివరాలకు జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పని వేళలలో ఇంజనీరింగ్ సెక్షన్‌ను సంప్రదించవలెను.మొబైల్ నెం. కమిషనర్ (8333904708) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (8333904701).
DIPR.No.13892-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.03.2023 సం/-. కమిషనర్, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్.



తెలంగాణ ప్రభుత్వం
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Lr.No.MCG/E1/78/2022-23 తేది: 28.03.2023
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్‌లో 15వ FC సంబంధిత గ్రాంట్స్ క్రింద రూ.20.00 లక్షలకు అభివృద్ధి పనులు (1 పని) చేపట్టడానికి రిజిస్టర్డు కాంట్రాక్టరుల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in పై ఆన్‌లైన్ టెండరులు ఇందుమూలముగా కోరబడుతున్నవి. ఈ క్రింద పేర్కొన్న తేదిల షెడ్యూలులో సైటును దర్శించండి: 1. బిడ్ ప్రారంభం: 29.03.2023 ఉ.10.00గం. వద్ద. 2. బిడ్ ముగింపు: 01.04.2023 ఉ.11.00గం. వద్ద. 3. బిడ్ మదింపు: 01.04.2023 ఉ.11.01గం. వద్ద. మరిన్ని ఇతర వివరాలకు ఈ దిగువ సంతకందారుని కార్యాలయ వేళలలో సంప్రదించవచ్చును.
సం/-. కమిషనర్, ఘట్‌కేసర్ మునిసిపాలిటీ.
DIPR.No.13931-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.03.2023


# శ్రీసీతారాముల కళ్యాణానికి సర్వం సిద్ధం

### ● భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్ అనుదీప్



విద్యుత్ కాంతులతో ముస్తాబైన భద్రాచల దేవస్థానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం స్వామి వారి వేడుకలు జరగనున్న మిథిలా స్టేడియంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కళ్యాణ వేడుకలు వీక్షణకు 26 సెక్టార్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి సెక్టార్లు భక్తులకు సౌకర్యాలు కల్పనకు ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. ప్రతి సెక్టారులో భక్తులకు మజ్జిగ, మంచినీరు. బిస్కెట్ ప్యాకెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించడానికి వీలుగా ప్రతి సెక్టారులో ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

భక్తులు ఒక సెక్టారు నుండి మరొక సెక్టారుకు వెళ్ళకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సెక్టారు అధికారులను సూచించారు. కళ్యాణ వేడుకలు కమనీయంగా వీక్షించుటకు గాను ప్రత్యేక అధికారుల విధులు ఎంత ప్రత్యేకమైనవన్నది వివరించారు. మహోత్సవాలకు వచ్చే భక్తులు మన అధితులని, వాళ్ళకు ఎలాంటి అసౌకర్యం చూడాల్సిన బాధ్యత మనందరిపైందని చెప్పారు. అందరి సమిష్టి కృషితో వేడుకలకు విజయవంతం చేయాలని ఆయన సూచించారు. తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉన్నందున ప్రతి భక్తులకు తలంబ్రాలు అందించేందుకు 70 కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెక్టారులో ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలతో పాటు ఫైర్ ఎస్టింగ్విస్‌లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఏదేని అగ్నిప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించి సిబ్బంది, సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. ప్రతి సెంటర్‌లో నాలుగు ఫైర్ ఎస్టింగ్విష్‌లను నలుమూలలా అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అత్యవసర వైద్య సేవలను అంబులెన్స్‌లకు కళ్యాణ మండపంలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించారు. అత్యవసర మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీపీఆర్ సేవలు అందించుటకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులకు 3 లక్షల మంచినీటి ప్యాకెట్లు, లక్ష మజ్జిగ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వామి వారు కళ్యాణ మండపానికి వచ్చే సమయంలో భఖ్తుల రద్దీ లేకుండా పటిష్ట భారీకేడింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలని ఆయన సూచించారు. భక్తులు వ్యర్థాలను ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లో మాత్రమే వేయాలని తెలిపారు. స్వచ్ఛ శ్రీరామనవమి వేడుకలు నిర్వహణకు ప్రతి ఒక్కరు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, ఎస్పీ డాక్టర్ వినీత్, దేవస్థానం ఈవో రమాదేవీ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




వార్త

నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.

-రాబర్ట్ క్వైలన్

# ఎన్నాళ్లీ కష్టాల సాగు?

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికి చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపై ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతుల సంక్షేమమే ధ్యేయమని, వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయపార్టీల నేతలు, పాలకులు ఎంతగా చెప్తున్నా, మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటిమానవుడు చేస్తున్న దోపిడీ, దగాలతో రైతులు రోజురోజుకు కృంగికృశించిపోతున్నారు. ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. పంటల సాగులోపడుతున్న కష్టాల మాట అటుంచి పండిన పంటలు కూడా అమ్ముకోవడం రైతులకు గగనమైపోతున్నది. గతంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని పొలాల నుంచి ఉత్పత్తులు ఇంటికి చేరితే ఊపిరి పీల్చుకునే రైతులు నేడు అది అమ్ముకోవడమే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చేవరకు ఎన్నెన్నో మోసాలకు గురవుతున్నారు. అలా ఎందరో మోసపోయిన రైతులు కోకొల్లలుగా ఉన్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తిరైతులు, మిర్చి రైతులు, వరి రైతులు, ఉల్లిరైతులు, ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతుల పరిస్థితి దేశవ్యాప్తంగా అలానే ఉంది. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా మారిపోయింది. ప్రభుత్వాల్లో పెరిగిన అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతాలతో రైతుల జీవితాలతో ఆటలాడుకునే దళారుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. ఇప్పుడు ప్రకృతి కూడా రైతుపై కన్నెర్ర చేస్తున్నదేమోననిపిస్తున్నది. సాధారణంగా వర్షాకాలంలోనే వాయుగుండాలు, తుఫాన్లు లాంటివి దాడి చేసి వ్యవసాయ రంగానికి నష్టం కలిగిస్తుంటాయి. మారిన కాలమానపరిస్థితుల్లో రుతువులు కూడా గతులు తప్పుతున్నాయేమోననిపిస్తున్నది. దాదాపు దశాబ్దకాలంగా యాసంగి పంటల కాలంలో కూడా ఈవర్షాలు రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో సంభవిస్తున్న అకాల వర్షాలతో పాటు గాలిదుమారాలు, వడగండ్ల వానలు అన్నదాతల శాపాలుగా తయారవుతున్నాయి. ఈయేడాది ఈ సీజన్‌లో కూడా కురిసిన అకాల వర్షాలతో లక్షలాది రూపాయల విలువైన పంటలకు నష్టం వాటిల్లింది. వడగండ్ల వాన పడిన ప్రాంతాల్లో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, మిర్చి లాంటి పంటలతో పాటు మామిడి, బొప్పాయి లాంటి పండ్ల తోటలకు కూడా భారీ నష్టం జరిగింది. దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లోని పంటలకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికార అంచనాలే వెలువడుతున్నాయి. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. కానీ కేంద్రప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అలాంటి స్పందన లేదు. గతంలో కూడా ఇలాంటి నష్టాలు జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం అంతంత మాత్రంగానే స్పందిస్తున్నది. వాస్తవంగా దేశవ్యాప్తంగా కరోనా సృష్టించిన బీభత్సం ప్రభావం వ్యవసాయరంగంపై కూడా కొంత పడింది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు వ్యవసాయరంగంపై మోయలేనిభారం మోపాయి. పెట్టుబడులు పెరిగిపోయాయి. ఎన్ని వ్యయప్రయాసాలకులోనై పండించిన పంటలకు గిట్టుబాటు ధర అనేది కాగితాలకే పరిమితమయింది. పెరిగిన పెట్టుబడుల ప్రకారం క్వింటాలు వరిధాన్యం ఉత్పత్తికి ప్రస్తుతం ఉన్న లెక్కలను పరిగణనలోకి తీసుకుంటే ఎంత తక్కువలో తక్కువ వేసుకున్నా రైతుల శ్రమకాకుండా రెండువేలఐదువందలరూపాయల వరకు ఖర్చుఅవుతున్నది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతుధర ప్రకారం ఏడెనిమిది వందల రూపాయలు రైతులు నష్టపోవాల్సి వస్తుంది. ఏదిఏమైనా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులు రైతుల జీవనాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. మరొకపక్క దళారులకు ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఇంకొకపక్క ప్రకృతి పెట్టే ఇక్కట్లు రైతులను కుదేలు చేస్తున్నాయి. మార్చిలో కురుస్తున్న ఈ అకాల వర్షాలు రైతులోకాన్ని అతలాకుతలం చేస్తున్నది. యేడాదికి ఒకసారి వచ్చే మామిడి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువ కావడంతో తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఓదార్పుమాటలు వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. అటు ఆర్థికంగానూ, ఇటు మానసికంగానూ కృంగిపోతున్నారు. విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అప జయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. తప్పటడుగులు వేయడు. ముందుకుసాగిపోతూనే ఉంటాడు. అదే సన్న గిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేదిమానవ జీవన పోరాటంలో అత్యంత ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశవ్యాప్తంగా రైతులు నిరాశా నిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు ఈ పరిస్థితుల్లో వ్యవసాయం చేసి నష్టపోయేకంటే 'కాడి కింద పెట్టాలనే ఆలోచనలోకి వెళ్తున్నారు. రైతులు ఆ నిర్ణయానికి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహకే అందదు. సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధించినా, ఇతర రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నా మానవుడు జీవించడానికి ఆహారం కావాలి. ఇంతపెద్ద జనాభాకు ఆహారం వారి 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

> భగవంతునికి నీవు ఎంత దూరంలో ఉన్నావో, భగవంతుడు నీకూ అంతే దూరంలో ఉంటాడు.



రమణ మహర్షి

> దేవుడు నైపుణ్యం ఇస్తాడు కానీ దానిని మానవుడు తన చేతుల ద్వారానే ఉపయోగించుకోవాలి.



జార్జి ఇలియట్

# 'రాజకీయ పాళి'లో నలుగుతున్న పోలవరం

**14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది. 2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీల కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా, చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతో అటు పోలవరం, ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి.**



వి.శంకరయ్య

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని ప్రకటించిన మరు రోజునే పోలవరం రిజర్వాయర్ కాకుండా ఒక బ్యారేజీగా మిగుల్చుతూ చట్టసభసాక్షిగా కేంద్రమంత్రి ప్రకటించారు. గమనార్హమైన అంశమేమంటే ఆ రోజునే పోలవరం గురించి శాసన సభలో ముఖ్యమంత్రి అదే విధంగా ప్రకటన చేశారు. ఇద్దరూ కూడబలుకుకొని ఈ ప్రకటనలు చేసినట్లుంది. పోలవరం అంశంలో ఒక మెలికపెట్టి రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి భ్రమల్లో ఉంచేందుకు పూనుకున్నారు. తొలిదశలో కేంద్ర జలసంఘం నియమావళి మేరకు ప్రస్తుతం 41.15 మీటర్ల వరకే నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం చేయబడుతుందని ఆ మేరకు 15వేల కోట్ల రూపాయలు ప్రధాన మంత్రిని కోరినట్లు ముఖ్యమంత్రి శాసనసభలో వెల్లడించారు. ఏ ప్రాజెక్టుగాని ఎన్ని దశల్లో నిర్మించినా ప్రాజెక్టు మొత్తం డిపిఆర్ ముందుగా ఆమోదించి తీరాలి. కర్ణాటకకు చెందిన జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించిన అప్పర్ భద్రకు రెండవ డిపిఆర్ ఆమోదించారు. కాగా నదుల అనుసంధానంపేర చేపట్టిన కెన్ బెత్వా ప్రాజెక్టుకు తుది డిపిఆర్‌ను ఆమోదించి రెండు పథకాలకు బడ్జెట్‌లో కేంద్రం నిధులు కేటాయించింది. పోలవరం అంశంలో రెండవ డిపిఆర్ ఇంతవరకు తేలలేదు. ఏనాడు కేంద్రబడ్జెట్లో నిధులు కేటాయించలేదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం 16,010.45 కోట్ల రూపాయల వ్యయంతో అప్పట్లో ప్లానింగ్ కమిషన్ పోలవరం ప్రాజెక్టు తొలి డిపిఆర్ ఆమోదించిన తర్వాత సవరించిన రెండవ డిపిఆర్ తదనుగుణంగా పెట్టుబడి అనుమతి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా కేంద్రం ఆమోదించలేదు. కేంద్ర జలవనరుల శాఖమంత్రి శాసనసభలో ముఖ్యమంత్రిగాని రెండవ డిపిఆర్ గురించి ప్రస్తావించలేదు. ఇది రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం కాదా? రెండవ డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుందని మాత్రం ముఖ్యమంత్రి చెప్పారు. రెండవ డిపిఆర్ ఆమోదం పెట్టుబడి అనుమతి పొంది దశలవారీగా పోలవరం నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పివుంటే సందేహించవలసి ఉండేది కాదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం సాగునీటి వ్యయం 9,307.34 కాగా 2020లో తోక కోసి సున్నం పెట్టిన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ ప్రాజెక్టు పూర్తికావాలంటే 2017-18 షెడ్యూల్ రేట్ల ప్రకారం కేవలం సాగునీటి వ్యయం 35,950.16 కోట్లు అవసరమని చెబుతూ అదే సమయంలో కేంద్రమంత్రి వర్గం ఆమోదం మేరకు 2013-14 షెడ్యూల్ రేట్ల మేరకు 20,398.81 కోట్లుగా కేవలం సాగునీటి వ్యయంగా తేల్చి కేంద్ర ఆర్థికశాఖకు సమర్పించింది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పంపుతున్న బిల్లులను కేంద్ర ఆర్థికశాఖ 2013-14 రేట్ల ప్రకారం ఆమోదించి మిగిలిన మొత్తాన్ని తగ్గించి బిల్లులు చెల్లించుతోంది. అంటే ఈ పాటికే దాదాపు 12వేల కోట్లు కేంద్రం ఇచ్చినందున మరొక పదివేల కోట్లతో సరిపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. గతంలో పదివేల కోట్లు కావాలని రాష్ట్రప్రభుత్వం కోరింది. తాజాగా కర్ణాటకలో కొత్తగా జాతీయ ప్రాజెక్టుగా చేపట్టిన అప్పర్ భద్రకు ఈ బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం మేరకు చట్టబద్ధత గల పోలవరం ఊసేఎత్తలేదు. వాస్తవంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అభిప్రాయానికి వచ్చి నీటి నిల్వ



సామర్థ్యం తగ్గించేందుకు సిద్ధమైనట్లుంది. పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 (135 అడుగులు) మీటర్లకు పరిమితం చేస్తే 119.40 టియంసిలు నీరు అంటే డెడ్‌స్టోరేజ్ మాత్రం నిల్వ ఉంటాయి. 75.20 టియంసిలు లైవ్ స్టోరేజ్ గురించి మరచిపోవలసినదే. ఇవన్నీ ముందుగా తెలిసి కాబోలు ముఖ్యమంత్రి గతంలో విశాఖ తాగునీటికి పైపులైన్ ప్రతిపాదనతోపాటు పోలవరం నుండి ఎత్తిపోతలు పథకం ప్రతిపాదించారు. అంటే పోలవరం కుడి ఎడమ కాలువల్లో వరదరోజుల్లో తప్ప గ్రావెటీ ద్వారా నీళ్లు పారించడం మరచిపోవలసిందే. గమనార్హమైన అంశమేమంటే ఈ పాటికే స్పిల్‌వే 150 అడుగుల సామర్థ్యంతో నిర్మించినందున ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం తగ్గించగలరే గాని ప్రాజెక్టు ఎత్తు మాత్రం సాంకేతికంగా తగ్గించలేరు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పటి నుండే కృష్ణ నదిలో సాగర్ ఎగువ భాగంలో 80టియంసిల కృష్ణ నికరజలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఈ వెసులుబాటు చూసుకొని కర్ణాటక అప్పర్ భద్రకు ఇందులో నుండి తమ వాటా అని కొంత నీరు చూపెట్టి కేంద్ర జలసంఘం వద్ద ఆమోదం పొందినది. సాగర్ ఎగువ భాగంలో తమ రాష్ట్రం ఉందని కర్ణాటక మహారాష్ట్రాల వాటా పోగా మిగిలిన 45 టియంసిలు తమకు చెందుతాయని తెలంగాణ వాదిస్తోంది. గోడ దెబ్బ చెంపదెబ్బ అంటే ఇదే. పోలవరం నీళ్లురావు. కృష్ణనదిలో ఎగువ రాష్ట్రాలు నికర జలాలు వాడుకోబోతున్నాయి. కాగా ప్రత్యేక హోదా అంశంలోనూ కేంద్ర ప్రభుత్వం తొలి నుండి దొంగాట సాగించింది. అంతక్రితం ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ ప్రతి పాదనలు చేస్తే జాతీయాభివృద్ధి మండలి ఆమోదంతో మంజూరు చేయగా ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి విభజన చట్టంలో లేదని కొన్నాళ్లు కాలయాపన చేసింది. ఈ లోపు 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు చూపెట్టి మొత్తంగా సున్నా చుట్టింది. 2015-16 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్ సమయంలో 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు లోనికి వచ్చాయి. 14వ ఆర్థికసంఘం ప్రత్యేకహోదా గల రాష్ట్రాలకు సాధారణ రాష్ట్రాలకు మధ్య తేడా లేకుండా సిఫార్సు చేసింది. అంతక్రితం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను రద్దు చేసింది. కేంద్ర సాధారణ మద్దతు, ఇతర అదనపు కేంద్ర మద్దతు, ప్రత్యేక కేంద్ర మద్దతు, ప్రత్యేక ప్రణాళిక మద్దతులను రద్దు చేసి కేంద్ర పన్నుల వాటా లభించిన తర్వాత కూడా లోటు రాష్ట్రాలకు నిధులు కేటాయించింది. ఫలితంగా 2016లో ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ప్రకటించింది. ఇవన్నీ తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అప్పట్లో నిలదీశారు. ఇదిలావుండగా అప్పటివరకు ప్రత్యేకహోదా పొందుతున్న రాష్ట్రాలకు 2017నుండి 2027వరకు పది సంవత్సరాలకు పారిశ్రామిక రాయితీల కింద 27,144 కోట్లు కేంద్రమంత్రి వర్గం ఆమోదం పొంది ఆ రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించింది. ఇన్ని వాస్తవాలు కళ్లముందు ఉండగా 2019 ఎన్నికల్లో తనకు 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఇచ్చితే ప్రత్యేకహోదా తీసుకువస్తానని జగన్మోహన్ రెడ్డిఎలాచెప్పగలిగారు? 14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది. 2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్నిముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతోఅటు పోలవరం, ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి. ●

# ఆర్థిక సుడిగుండంలో చిక్కిన పాకిస్థాన్



పతకమూరు దామోదర్‌ప్రసాద్


మన దాయాది దేశం ఇస్లామిక్ మతరాజ్యం పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయి దివాలా దిశలో ఉంది. భారత స్వాతంత్య్ర పోరాటం ఉధృతం కాగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వలసపాలనను వదులుకోక తప్పలేదు. స్వాతంత్య్రం ప్రకటన చేసినా మతప్రాతిపదికగా దేశాన్ని ముస్లిం పాకిస్థాన్, హిందుస్తాన్‌లుగా చీల్చి రెండు దేశాల మధ్య ఆరని వైషమ్యజ్వాలను రగిలించారు. స్వాతంత్య్రానంతరం భారత ప్రజాస్వామ్యవ్యవస్థ ఎన్ని లొసుగులున్నా చట్టబద్ధపాలన సాగిస్తూ రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించి పురోగమిస్తుండగా పాకిస్థాన్ తీవ్ర మతవిద్వేషభావనలు, ఇస్లామిక్ ఉగ్రవాదశక్తుల హింసాకాండ, అంతఃకలహాలో కొట్టుమిట్టాడుతూ కునారిల్లుతోంది. భారత వ్యతిరేకతే ప్రధానంగా సైన్యం నీడలో ప్రజాస్వామ్యపునాదులు బలహీనపడి ప్రస్తుతం కుప్పకూలేస్థితికి చేరుకొంది. ఒకవైపు బెలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా చేయాలని బెలూచీల ఆందోళనలు, మరోవైపు సరిహద్దు రాష్ట్రం ఇస్లామిక్ మత తీవ్రవాద శక్తులకు నెలవై షియా, సున్నీ తెగల వైషమ్యాలకు ఆజ్యం పోసింది. తరచూ తీవ్రవాదశక్తులు బాంబు దాడులు, హింసాకాండలో వందలాది మంది హతువులవుతూనే ఉన్నారు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా పాక్‌ను చేరదీసి ఆయుధ, ఆర్థిక సాయం అందించి భారత వ్యతిరేకతను పెంచిపోషించింది. అనేక యుద్ధాలకు కారణమైంది. సౌదీ అరేబియా, యూఏఇ తదితర ముస్లిం దేశాలు పాక్‌కు అవసరమైనప్పుడల్లా ఆర్థిక సాయం అందించి 'ఇస్లామిక్ అణుబాంబుతయారీకి తోడ్పడ్డాయి. తాజాగా చైనా బెల్ట్‌రోడ్, ఆర్థిక కారిడార్‌ల పేరుతో పాకిస్థాన్‌ను మచ్చిక చేసుకొని తన ఆర్థిక ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ అరేబియా సముద్రం ద్వారా ఆఫ్రికా తదితర దేశాలకు దగ్గరి మార్గాలను ఏర్పరచుకుంటోంది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను ఎగదోస్తోంది. విఫల మత రాజ్యం పాకిస్థాన్ అడలేక మద్దెల ఓడు అన్నట్లు ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వహణ లో విఫలమై అనేక అంతర్జాతీయ వేదికలలో కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ భారత వ్యతిరేక విషాన్ని విరజిమ్ముతూ సొంత ప్రజలనే పక్కదోవ పట్టిస్తోంది. అనేక చిన్న దేశాలు సైతం ఆధునిక ప్రజాస్వామ్యవ్యవస్థలో పురోగమిస్తుండగా పాకిస్థాన్ మాత్రం ఇస్లామిక్ మతరాజ్యాంగ భారత వ్యతిరేకతే ధ్యేయంగా తన సైనిక, రక్షణ, వ్యయాన్ని పెంచి, ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో విఫలమై ఆర్థిక పతనావస్థకు చేరడం విచారకరం. పాక్ సైనిక నాయకత్వం గత పార్లమెంట్ ఎన్ని కలలో ప్రధాని నవాజ్ షరీఫ్ ముస్లింలీగ్‌ను కట్టడి చేయడానికి, ఎన్నికలలో రిగ్గింగ్‌కు తోడ్పడి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ తెహ్రిక్ ఇ పాకిస్థాన్ పార్టీకి కృత్రిమ మెజారిటీ వచ్చేలా కుతంత్రాలు పన్ని, ఖాన్‌కు పాక్ ప్రధాని పదవి కట్టబెట్టింది. కొన్నాళ్లు సైనిక నాయకత్వం, ఇమ్రాన్ ఖాన్‌ల మధ్య సయోధ్య కొనసాగింది. సైనిక నేతలు పరిపాలనలో తలదూర్చి ఆజ్ఞలు జారీ చేస్తుండడం, గిట్టని ఇమ్రాన్‌ఖాన్ స్వతంత్ర వైఖరి నవలంబించడంతో పాక్ సైనిక నాయకత్వం ఈసారి పీపుల్స్ పార్టీ కూటమికి మద్దతిచ్చి నవాజ్‌షరీఫ్ సోద రుడు షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేసింది. అయితే ఇమ్రాన్ ఖాన్‌కు పరిపాలనపై, ఆర్థికపరిస్థితి మెరుగుపరచడంపై తగినబాధ్యత వహించక పోవడంతో గత నాలుగేళ్లుగా పాక్ ఆర్థికపరిస్థితి క్షీణిస్తూ వస్తుందని అయితే ఈ పాపం తాజాగా ప్రధాని బాధ్యతలు చేపట్టిన షాబాజ్ షరీఫ్ ప్రభుత్వంపైపడి ప్రజల్లో ఆగ్రహం రగులుకొంది. ద్రవ్యోల్బణం, అధిక ధరలు, నిరుద్యోగం ఆర్థిక అసమానతలు పెచ్చుపెరగడం, జీవన ప్రమాణాలు క్షీణించడంతో పాక్ ప్రజల్లో దారిద్ర్యం పెరిగి బతుకు దుర్భరమవుతోంది. ఇందుకు ఇమ్రాన్ ఖాన్ అసమర్థ పాలనే ప్రధాన కారణం. కొన్ని విషయాలలో ఇమ్రాన్ స్వతంత్రించడం నచ్చక ఆయనను గద్దె దించి షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేశారు. ఎవరైనా పాక్ ప్రధానులు కీలుబొమ్మలుగా ఉండాల్సిందేతప్ప స్వతంత్రంగా విధాన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛలేదు. పార్టీల నేతలు మాట వినకపోతే జియావుల్‌హక్ ముషారఫ్ వంటి సైనిక మంత్రులు స్వయంగా తామే దేశాధ్యక్షులై నిర్ణయాలు తీసుకోవడం చూశాం. అమెరికా అండతో పలుమార్లు ఈనియంతలు పరిపాలన చేయడం, యుద్ధాలకు దిగడం తెలిసిందే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఉద్యమకారులకు ఏది న్యాయం?

మోటె చిరంజీవి

కొత్త ఒకవింత, పాత ఒక రోత అనే సామెత చందంగా మారింది ఉద్యమకారుల పరిస్థితి. పార్టీలో అనేక పదవులు అనుభవిస్తున్న వారుకూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొనలేకపోగా వ్యతిరేకించేవారే నేడు ఆయా పదవులలో వెలిగిపోతున్నారు. సీనియర్ల అనుభవాన్ని, పరిచయాలను పూర్తిస్థాయిలో పార్టీ వినియోగించుకోవడం వల్లనే అనేకమార్లు పార్టీఓటమిపాలు అవ్వడం అన్నది సత్యం. ఉద్యమంలో పోరాడిన వారికి ఎటువంటి పార్టీ పదవులు లేవు. పైరవికారులకు పదవులు, అధికారం, కాంట్రాక్టులు ఇలా అనేకరకాలుగా లాభపడుతున్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులను సైతం వీరే చేజిక్కించుకుంటూ, వీరు చెప్పినవారికి మాత్రమే అనేక సొసైటీలకు డైరెక్టర్లుగా, ఛైర్మన్లుగా, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి ఛైర్మన్ పదవులు వచ్చేలా చూసుకుంటున్నారు. అసలు సిసలు ఉద్యమనాయకుల ఊసేక్కడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఉద్యమకారులను చేరదీసి వాళ్లకి సముచితస్థానం కల్పిస్తేనే బిఆర్ఎస్ పార్టీకి మళ్లీవచ్చే ఎన్నికలలో మనుగడ ఉంటుంది. ఉద్యమనాయకుల నుండి ఎప్పుడు పిలుపు వచ్చినా యుద్ధానికి సిద్ధమైన సైనికులవలె ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలతో రాష్ట్రాన్ని స్తంభింపచేశారు. ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేశారు. మా తెలంగాణ మాకు కావాలంటూ నినాదాలతో హోరెత్తించారు. నీళ్లు, మా నిధులు, నియామకాలు అనే నినాదాలతో, ప్రత్యేక ఎజెండాతో తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు, కవులు, రచయితలు కళాకారులు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిఊది అనేక మంది ఉద్యమకారులు అసువులు బాసారు. వందలాది మంది ప్రజల బలిదానాల తర్వాత జూన్ 2వ తేదిన 2014న సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అనేక పోరాటల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది నాయకులు, కార్యకర్తలు తప్ప మెజారిటీ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మొండిచెయ్యి ఎదురైంది. లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి నిలిచి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన ఉద్యమ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బతుకుదెరువు పోరాటం చేస్తున్నారు. నిజమైన ఉద్యమకారులు కంటికి కనిపించడం లేదు. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొంది. ఉద్యమాన్ని అవహేళన చేసినవారు, ఉద్యమానికి వెన్నుపోటు పొడిచినవారు, అసలు స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నవాళ్ల ఈరోజు పదవులను, అధికారాన్ని అనుభవించడం సిగ్గుచేటు. ఉద్యమకారులు ఎవరికి వారే ప్రత్యామ్నాయ మార్గాలను వెతికే పనిలోపడ్డారు. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలవైపు మొగ్గుచూపెందుకు సిద్ధమవుతున్నారు. వీరితోపాటు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాయకులు సైతం నామినేటెడ్ పదవులు రాక అసంతృప్తిలో ఉన్నారు. ఉద్యమ పార్టీ అయిన టిఆర్ఎస్‌లో సుమారు 9ఏళ్లుగా చిన్నచిన్న స్థాయిలలో, పార్టీ హోదాలలో పనిచేసినప్పటికీ కీలకమైన నామినేటెడ్ పోస్టుల కోసంఎదురు చూస్తున్నారు కొందరు. మరి కొందరికి ఎటువంటి పదవులు



రాక ఇబ్బందిపడుతున్నారు. కానీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి, కాలం ముగిసే సమయం దగ్గర పడుతుంది. ఇప్పటికే రెండో దఫా అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగు పెట్టింది. భారత రాష్ట్రసమితిగా జాతీయ రాజకీయాల్లోకి చేరింది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు రాను న్నాయి. పార్టీలో బలమైన నాయకులు పదవులు రాక వేరే పార్టీలవైపు చూస్తున్నారు. దీంతో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీలోని అసంతృప్తివాదులు పదవులపై ఆశ పెట్టుకుని వచ్చిన వారు సైతం అసంతృప్తి సెగతో ఉన్నారు. వీరంతా ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలవైపు చూస్తున్నారు. ఎవరికి వారే యమున తీరే అన్నట్టుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారు. విద్యార్థి ఉద్యమనాయకులు, ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందిపడుతున్నారు. అంతేకాక ఉద్యమకారులపైన కేసులుపెట్టి వారిని హింసిస్తున్నారు కూడా. ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తప్ప ఏ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు. కనీసం ఎమ్మెల్యేల పరిధిలో ఉన్న దేవాలయాలు, మార్కెట్‌లు, గ్రంథాలయాలు, ఇతర వాటికి సంబం ధించిన పదవులను కూడా భర్తీచేయడంలేదు. కొంతమంది ప్రజా ప్రతినిధులు పైసలకోసం పదవులను అమ్ముకుంటున్నారన్న అపవాదు ఉంది. పక్కరాష్ట్రంలో సుమారుగా 140 రాష్ట్రస్థాయిఛైర్మన్‌లు, 1200పైగా డైరెక్టర్‌లను నియమిస్తే మన రాష్ట్రంలో అందులో సగం కూడా భర్తీ చేయలేదు. ఉద్యమకారులంతా నిరాశ, నిస్పృహలో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు తమ సత్తాచాటాలని చూస్తున్నారు. ఇప్పుడుఅధికారంలో ఉందికదా అని ఎదురుచూస్తున్నారు. కేడర్‌ను కాపాడుకోలేని లీడర్ అవసరమా అని ఆలోచిస్తున్నారు. ఉద్యమ భావజాలం నుంచి ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని రోధిస్తున్నారు. రాష్ట్రంలోనే న్యాయం చేయలేనివారు, దేశంలో ఏంన్యాయం చేస్తారని కెసిఆర్‌ను నిలదీస్తున్నారు. ప్రగతి భవన్‌లో ఉండే కెసిఆర్‌కు ఎమ్మెల్యేలుగానీ, మంత్రులు గాని ఉద్యమకారుల బయోడేటా పంపరు. వారు నామినేటెడ్ పోస్టు ఇవ్వరు అని, యుద్ధానికి సిద్ధం కావాలని ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. నికాసైన ఉద్యమకారుల బయోడేటాను కూడా ఇంటెలిజెన్స్ ఇస్తుందా లేదా అనేది ఆలోచించాలి. ఉద్యమపార్టీ పోయి ఉద్యమద్రోహుల పార్టీగా అవతరించిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కూడా ఉద్యమకారుల ఊసే లేకుండా ప్రగతి భవన్ లోని కొంతమంది నాయకులు చెప్పినవారికి మాత్రమే నామినేటెడ్ పదవులు ఇస్తున్నారు. 20ఏళ్లుగా పార్టీకి పనిచేసినటువంటి వారికి ఉత్తచేతులు మిగిలాయని, అవసరానికి ఆదుకునే నాథుడే కరవయ్యాడని, ఇచ్చినవారికి మళ్లీమళ్లీ పదవులు ఇస్తూ వారికే పెద్దపీట వేస్తున్నారు తప్ప మిగతావారి గురించి ఆలోచించడం లేదు కెసిఆర్. ఉద్యమ సమయంలో నిజమైన ఉద్యమకారులు ఉన్నచోట నుండి ఒక్క రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ కూడా రాలేదంటే ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యమకారుల ఓట్లు అవసరం లేదా? ఉద్యమకారులతో పనిలేదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు కొంతమంది. పదవులు వచ్చిన వారుమాత్రమే ఓటేస్తేనే ప్రభుత్వం ఏర్పడుతుందా అని ప్రభుత్వానికి కొంతమంది హెచ్చరికలు సైతంచేస్తున్నారు. ఇప్పటికీ పార్టీని నమ్ముకొని పనిచేసినటువంటి వారికి సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి. లేకపోతే రాబోయే కాలంలో పార్టీ పతనానికి కారణమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ●

# ప్రజావాక్కు

## దివ్యదర్శనం టోకెన్లు

తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే భక్తులకు ఏప్రిల్ 1 నుంచి దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని తితిదే నిర్ణయించింది. ఈ నిర్ణయం సామాన్య భక్తులకు ఆనందం కలిగిస్తుంది. కరోనాకు ముందు దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తున్న దేవస్థానం కరోనా సమయంలో వీటిని నిలిపివేసింది. అనంతరం ఇప్పుడు ఏప్రిల్ 1నుంచి ప్రయోగాత్మకంగా అలిపిరి మార్గంలో 10వేలు, శ్రీవారి మెట్టు మార్గంలో 5వేల టోకెన్లు మంజూరు చేయనున్నారు. దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని గతయేడాది నుంచి సామాన్య భక్తులుతితిదేను కోరుతున్నారు. వేసవిసెలవుల్లో శ్రీవారిదర్శనం కోసం కొండమీదకు వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. సర్వదర్శనం కొరకు రెండు నుంచి మూడు రోజుల పాటు కంపార్మెంట్‌లలో ఎదురుచూడాల్సి ఉంటుంది. దివ్యదర్శనం టోకెన్ల మంజూరుతో సామాన్య భక్తులకు దర్శన కష్టాలు తీరనున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పోలీసులకే తలవంపులు

రాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరతతో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా సిబ్బంది నియామకాల్లేవు. ఈ నేపథ్యంలో ప్రజలకు రక్షణగా ఉండవల్సిన రక్షకభటులు నెల్లూరునగరంలో ఓ ప్రజాప్రతినిధి ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం సిగ్గుచేటు. అసలు ఫ్లెక్సీలను నిషేధించామని ప్రచారం చేసుకుంటున్న పాలకులు ఓ.సి.ఐ,స్థాయి అధికారి పర్యవేక్షణలో ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం రాష్ట్ర పాలనకు అద్దంపడుతున్నది మరి ఇది రివర్స్ పాలనగా భావించాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## విలువల్ని పెంపొందించాలి

దేశంలో ప్రతిసారి ఏదోఒక పెద్దహత్యలేక మానభంగం జరిగిన ప్రతిసారి నూతన చట్టాలు తీసుకురావడం సాంప్రదా యమైపోయింది. నిజంగా ఆ చట్టాలవల్ల జరగాల్సిన ఆకృత్యాలు ఏమైనా ఆగాయా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. అసలు ఇలాంటి దారుణాలు జరగకూడదు. అంటే మారాల్సింది చట్టాలులేక మానవప్రవర్తనలో మార్పా? చట్టాలను మార్చినంత మాత్రానా మానవుని ప్రవర్తనలో మార్పు వస్తుందనుకోలేం. ముందుగా మానవుని ప్రవర్తనలో మార్పు రావాలి. ఈ క్రమంలో మానవ విలువల గురించి అవగాహనను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

## టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేయాలి

ఏ వ్యవస్థలోనైనా సరైన పర్యవేక్షణ లేకుంటే ఆవ్యవస్థ లోపభూయిష్టంగా మారుతుంది. పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కూడా అదే జరిగింది. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌లో ప్రశ్న పత్రాల లీకేజీ రాష్ట్రాన్ని కుదిపేసింది. అసలు అక్కడ ఏం జరిగింది? అక్కడసిబ్బంది పనితీరు ఎలాఉంది? అని తెలుసుకునే నాథుడేలేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారి, ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వారి నిర్లక్ష్యానికి ఎంతో భవిష్యత్తు ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నారు. అధికారుల తప్పిదాల వల్ల పొరపాట్లు జరిగాయని చెప్పడం సహించరాని నేరం. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేటికాలంలో లక్షలాదిమంది నిరుద్యోగులు రాసే పరీక్షా పత్రాలను గోప్యంగా ఉంచాలన్న కనీస బాధ్యత అధికారులపైన ఉంది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులదే.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## అతివేగం అనర్థం

రాహుల్‌గాంధీపై పార్లమెంట్ అనర్హతవేటు వేయడం అనుచితం. పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే వెంటనే ఆతీర్పుని, శిక్షని ఒకనెలపాటు అమలు కాకుండా సస్పెండ్ చేసింది. ఆ తీర్పుపై అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోర్టుఉద్దేశ్యం. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం సుప్రీం మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా చట్టసభల్లోని సభ్యుడు ఏదైనా కేసులో రెండేళ్లు, అంతకు మించి జైలు శిక్షకు గురైతే వెనువెంటనే ఆ సభ్యత్వానికిఅనర్హుడు అయ్యేవీలుంది. ఇంతకుముందు మూడు మాసాల వరకూ గడువు ఉండేది. ఇప్పుడా అవకాశం లేదు. కేసుకి సంబంధించి ఆయన రెండేళ్ల గరిష్ట శిక్షకు పాత్రుడయ్యే విషయంలో కోర్టు పరిశీలించడానికి ఎక్కువ అవకాశంఉంది. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని పార్లమెంట్ తొందరపడకుండా ఉండాల్సింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## స్టడీ టూర్లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమపథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేస్తుంది. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో వివిధ అంశాలను పరిశీలన చేయడానికి పరిశీలన బృందంలో ఎమ్మెల్యేలతోపాటుగా రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డిపట్టాపొందిన వివిధఅంశాలలో సమగ్రమైన పరిశోధన అనుభవం కలిగిన వారికి కూడా అవకాశాలు ఇవ్వాలి. ప్రత్యేకంగా పిహెచ్‌డిపట్టా పొందిన వారి చేత ప్రత్యేకమైన పరిశోధన స్టడీ టూర్లు నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయానరంగంగా భారత్




## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**బెంగళూరు, మార్చి 28:** భారత పౌర విమాన యానరంగం రానున్న నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. బెంగ ళూరులో జరిగిన ఆశా సదస్సులో మాట్లాడుతూ పటిష్టమైన పైరవిమానయాన నెట్‌వర్క్ ఆశా వ్యవస్థతోనే సాధ్యం అవుతుందని, అందువల్లనే భారత్ వచ్చేదశాబ్దంలోనే భారత్ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందన్నారు. ప్రస్తుతంప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ మార్కెట్‌గా ఉన్నామని, 144 మిలియన్లమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. దేశీయ, అంతార్జతీయ ప్రయాణీకుల రాకపోకలు రెండూ మదింపుచేస్తే ప్రపంచంలోనే ఏడో అతిపెద్ద మార్కెట్‌గా నిలిచామన్నారు. ప్రస్తుతం 20 కోట్లమంది రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. భారత జనాభా 130 కోట్లు కాగా ఇప్పటికీ నాలుగునుంచి ఐదుశాతం మాత్రమే విమానయానంచేస్తున్నట్లు తేలిందని అన్నారు. ప్రస్తుతం విమానాల్లో భర్తీ శాతం 90నుంచి 95శాతంగా ఉందని, కొవిడ్‌కు ముందు కేవలం 80శాతం మాత్రమే ఉందన్నారు. అంతకుముందు మనకు విమానాలున్నా ప్రయాణీకులుండేవారు కాదని, ప్రస్తుతం మనకు ప్రయాణీకులు ఎక్కువమంది వస్తున్నారని, విమానాలు కొరతను ఎదుర్కొంటున్నామన్నారు. మనకు మరిన్ని విమానాలుకూడా అవసరం అవుతాయని, ప్రయాణీకులు ఎక్కువమంది విమానాల్లో అత్యంత త్వరగా చేరుకోగలమన్న భావన పెరగడమేనన్నారు. ప్రస్తుతం భారత్ విషేప్ రికవరీలో ఉందని మంత్రి పేర్కొన్నారు. రోజుకు 4.10 లక్షలమంది రాకపోకలు సాగిస్తున్నారని, హైసీజన్‌లో 4.55 లక్షలమంది ప్రయాణాలు చేస్తున నఆనరని అన్నారు. కొవిడ సీజన్‌కుముందు కంటే పదిశాతంపెరిగినట్లు కేంద్ర మంత్రి సింధియా వివరించారు. భారత్ గడచిన 65 ఏళ్లలో ఇప్పటివరకూ 74 ఎయిర్‌పోర్టులు నిర్మించిందని, గడచిన తొమ్మిదేళ్లలోనే 74 ఎయిర్‌పోర్టులు వచ్చాయన్నారు. వాటర్‌డ్రోమ్స్, హెలిపోర్టులు కూడా రెట్టింపు అయ్యాయని, 74 నుంచి 148కి పెరిగాయన్నారు. రానున్న నాలుగైఏళ్లలో మనం 200 నుంచి 220 ఎయిర్‌పోర్టులు, వాటర్‌డ్రోమ్‌లు, హెలిపోర్టులునిర్మించుకోగలుగుతామన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యం, మావనవనరుల సామర్థ్యంతోనే వైమానికరంగం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉడాన్ పథకంతో 11.5 మిలియన్లమంది ఇప్పటివరకూ ప్రయాణించినట్లు తెలిపారు. ఇపుడు 11 ఎయిర్‌లైన్‌సంస్థలు ఉడాన్‌తో భాగస్వాములయ్యాయని, మరో మూడు కొత్త ప్రాంతీయ ఎయిర్‌ట్రాన్స్‌పోర్టు కంపెనీలుకూడా తోడువుతున్నట్లు తెలిపారు. 2030 నాటికి డ్రోన్లపరిశ్రమ రంగం మూడు లక్షలకోట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. అంతకుముందు డ్రోన్ల ఉత్పత్తికిగాను 72 అనుమతులు అవసరం అయ్యేవని ఇపుడు కేవలం ఐదురంగాలనుంచి అనుమతులు స్వీకరిస్తే సరిపోతుందన్నారు. ఇందుకోసం 120 కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలనుకూడా ప్రకటించామని ఇపుడు మూడు వేలకోట్ల టర్నోవర్‌కు ఈరంగంచ ఏరిందన్నారు. రానున్న ఐదేళ్లలో డ్రోన్ల పరిశ్రమరంగం 77వేల కోట్లకు పెరుగుతుందని ఆయన అంచనావేసారు. 2030 నాటికే మూడులక్షలకోట్ల టర్నోవర్‌కు చేరుతుందని, సుమారు మూడునుంచి నాలుగులక్షలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే భారత్‌లో హెలికాప్టర్ రవాణాను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భారత్ లాంటి దేశంలో 280 హెలికాప్టర్లు ఉన్నాయని, బ్రెజిల్, అమెరికాల్లో అయితే నాలుగు వేలకుపైగా హెలికాప్టర్లున్నాయన్నారు. ఇప్పటికే హెలికాప్టర్ ఎమర్జెనీ సర్వీసులు ప్రారంభించామన్నారు. రోడ్డు రవాణా శాఖ సౌజన్యంతో రానున్న కాలంలో ఎక్స్‌ప్రెస్‌వేలన్నింటిపైనా హెలిపాడ్లు ఉంటాయని, ఆశా వ్యవస్థకోసం రానున్న కాలంలో వెర్టిపోర్టులు కూడా నిర్మాణం అవుతాయన్నారు.

# ఆ బంగ్లాలో ఎన్నో జ్ఞాపకాలున్నాయి



## లోక్‌సభ సెక్రటేరియట్‌కు రాహుల్ సమాధానం

**న్యూఢిల్లీ, మార్చి 28:** అనర్హత వేటుకు గురైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ లోక్‌సభ సచివాలయం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపై రాహుల్ మంగళవారం స్పందించారు. అధికారుల ఆదేశాలను తాను తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయ అధికారులు ఆయన లేఖ రాశారు. "12-తుగ్లక్‌లేన్‌లోని నా నివాసాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ పంపిన లేఖ అందింది. అందుకు కృతజ్ఞతలు. ప్రజల తీర్పుతో నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై నేను ఈ బంగ్లాలో ఉన్నాను. ఇక్కడ నాకు చాలా ఆనందకర జ్ఞాపకాలున్నాయి. నా హక్కులకు భంగం కలుగకుండా, లేఖలో పేర్కొన్న విధంగా వ్యవహరించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను అది నా బాధ్యత. బంగ్లాను ఖాళీ చేస్తా" అని రాహుల్ తన లేఖలో వెల్లడించారు. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్షపడడంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఇటీవల లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసింది.

దీంతో నిబంధనల ప్రకారం, నెల రోజుల్లోపు అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12-తుగ్లక్‌లేక్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ సోమవారం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపైనే రాహుల్ స్పందించారు. మరోవైపు లోక్‌సభ సభ్యుడిగా రాహుల్‌కు ఉండే ప్రయోజనాలన్నింటినీ కూడా అధికారులు పునఃపరిశీలిస్తున్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం

## రిక్టరు స్కేలుపై 6.1 తీవ్రత

**టోక్యో, మార్చి 28:** జపాన్‌లో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. ఉత్తర జపాన్‌లోని అమోరిలో 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. అయితే భూకంపం కారణంగా ఏమైనా ప్రాణ, ఆస్తినష్టం సంభవించిందా? అనే విషయాలపై మాత్రం ఇంకా ఎలాంటి సమాచారం లేదు. భూకంప తీవ్రత భారీగా నమోదైనప్పటికీ అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. 20 కిలోమీటర్లలోతున ఈ భూకంపం సంభవించిందని జపాన్ భూకంప అద్యయన కేంద్రం తెలిపింది. జపాన్‌లోని ఉత్తర హోఖ్యాయిడో ద్వీపంలో నెలరోజుల్లోనే రెండోసారి భూకంపం సంభవించింది. ఈనెల 25వ తేదీ ఇదే ద్వీపంలో భూకంపంసంభవించింది. రిక్టర్‌స్కేలుపై 6.1తీవ్రత నమోదయింది. అంతకుముందు ఇదేనెలలో ఫుకుషిమాకు తూర్పుప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదేప్రాంతంలో 11 ఏళ్లక్రితం జపాన్‌లో అతిపెద్ద భూకంపంసంభవించింది. ఈ భూకంపం వల్ల వేలాది కుటుంబాలకు నీళ్లు, విద్యుత్ లేకుండా పోయిందని అప్పట్లో జపాన్ ప్రభుత్వంప్రకటించింది. ఈ ఏడాదిజనవరి21వ తేదీ నైరుతి జపాన్‌లో భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 6.6 తీవ్రత నమోదయింది. 13 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు. క్యూషు కోస్తాకు 45 మైళ్ల లోతున ఈ భూకంపం సంభవించిందని సీస్మలాజికల్ కేంద్రం అధికారులు ప్రకటించారు. జపాన్‌లో భూకంపాలు మామూలే అన్నట్లుగా మారింది. జపాన్ పసిఫిక్‌ప్రాంతంలో రింగ్ ఆఫ్‌ఫైర్‌గా ఉండటంతో ఎక్కువ భూకంపాలకు ఆస్కారం ఉంటుందని ఆగ్నేయాసియా ప్రాంత దేశాల్లో కూడా పసిఫిక్ బేసిన్‌లో ఈభూకంపాలు తరచు వస్తుంటాయని సీస్మాలాజికల్‌కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం భవనాలను భూకంపాలను తట్టుకునేట్లుగా నిర్మించాలని జపాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే భూకంపాలను ఎదుర్కొనేందుకు సిద్ధంచేస్తూ దేశంలో తరచూ మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహిస్తోంది.



# 18 ఔషధ కంపెనీల లైసెన్సులు సస్పెన్షన్

## 26 కంపెనీలకు ఆరోగ్యశాఖ షోకాజ్ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశంలో 18 ఫార్మాకంపెనీలు నాసి రకం మందులు ఉత్పత్తిచేస్తున్నట్లు విచారణలో రుజువుకావడంతో ఈ కంపెనీల లైసెన్సులను డిసిజిఐ రద్దుచేసింది. మొత్తం 26 కంపెనీలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే నోటీసులు జారీచేసింది. భారత్‌లో తయారయి విదేశీ మార్కెట్లలో విక్రయిస్తున్న మందులు ప్రమాదకరణంగాను, ప్రాణహాని కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. భారత డ్రగ్ కంట్రోలర్ మొత్తం 76 కంపెనీల్లో తనిఖీలునిర్వహించారు. ఆకస్మిక తనిఖీలుకూడా కేంద్ర రాష్ట్ర బృందాలునిర్వహించాయి. అలాగే 20 రాష్ట్రాల్లో కఠిన చర్యలు కూడా తీసుకున్నాయి. ఈ కార్యాచరణ మొత్తం 15 రోజులపాటు కొనసాగింది. అనేక దేశాలనుంచి భారత్ తయారీ మందులు వాడినందువల్ల మరణాలు, తీవ్రస్థాయి అనారోగ్యం పాలయినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గతనెలలోనే గుజరాత్‌క్షేంద్రంగా ఉన్న ఫార్మాకంపెనీ జైడస్ లైఫ్‌సైన్సెస్ తాము ఉత్పత్తిచేసిన 55 వేల సీసాల జెనరిక్ మందును రీకాల్‌చేసింది. ఈ ఔషధాన్ని గౌట్ వ్యాధినివారణ చికిత్సలో వాడతారు. ఈ ఔషధం అమెరికా ఎఫ్‌డిఎప్రమాణాలకు లోబడి లేదని తేల్చింది. అలాగే ఢిల్లీ సమీపంలోని నోయిడాకు చెందిన ఫార్మాకంపెనీలో ముగ్గురు సిబ్బందిని కూడా అరెస్టుచేసారు. ఉజ్బెకిస్తాన్‌లో గత ఏడాది వారు తయారుచేసిన దగ్గుమందు వినియోగించడంవల్ల 18 మంది చిన్నారులు చనిపోయారని నిర్ధారణకు వచ్చారు. ఈ ముగ్గురు కల్తీ,నాసికరం మందులు తయారీ, విక్రయాలుచేస్తున్నట్లు డిసిజిఐ నిర్ధారించింది. కేంద్రం, ఉత్తరప్రదేశ్ డ్రగ్ అధికారులు మారియన్ బయోటెక్ ఉత్పత్తుల శాంపిల్స్‌ను తనిఖీచేసారు. వాటిలో 22 ఔషధాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని, కల్తీ లేదా ప్రమాదకరంగా ఉన్నట్లు తేల్చింది. ఫిబ్రవరిలోకూడా చెన్నై కేంద్రంగా కొనసాగుతున్న ఒక ఫార్మా కంపెనీ తయారీ కంటి చుక్కలమందుపై అమెరికా ఆరోగ్యశాఖ అధికారులు ఫిర్యాదులుచేసారు.

దీనితో కంపెనీ ఉత్పత్తిని సస్పెండ్‌చేసారు. ఈచుక్కలమందులో బ్యాక్టీరియాను నివారించగలిగే లక్షణాలు లేవని, కల్తీ ఉందని అమెరికా వెల్లడించింది. దీనివల్ల కొందరికి కంటిచూపి నశించిందని, ఒకరు చనిపోయినట్లు తేల్చింది. చెన్నై కంపెనీ గ్లోబల్ ఫార్మా ఎజ్రికేర్ ఆర్టిఫిషియల్ టియర్స్ కంటిచుక్కలమందును ఉత్పత్తిచేసింది. దీన్ని వినియోగించిన అమెరికాలో కొందరు బాధితులకు స్యూడోమోనాస్ ఏరూగినోసా సంక్రించి 55 మందికి కంటిచూపుపై తీవ్ర ప్రభావంచూపించిందని అమెరికా భారత్‌కు స్పష్టంచేసింది.

# 68.34 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు 68.27 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 28:** ప్రపంచదేశాలలో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు వెలుగులోకి వస్తూ ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.27 లక్షలమంది చనిపోయారు. మరో 40,096మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.76 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7307 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లమందికిపైగా కోలుకోగా మరో 5.21కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,646మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,083 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,606 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,243 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మా జోలికొస్తే అమెరికాను కూడా ధ్వంసం చేయగలం

## రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 28:** తమ దేశ ఉనికికి ప్రమాదమని భావిస్తే..అమెరికాసహా ఎలాంటి శక్తినైనా ధ్వంసం చేయగల అత్యాధునిక ఆయుధాలు తమ దగ్గర ఉన్నాయని రష్యా హెచ్చరించింది. యుద్ధం వస్తే..క్షణాల్లో క్షిపణులతో దాడి చేసి ప్రతిఘటించేందుకు కూడా సమయం ఇవ్వబోమన్న భ్రమల్లో అమెరికా రాజకీయ నాయకులున్నారని రష్యా ఎద్దేవా చేసింది." రష్యా ఓపిగ్గా ఉంది. సైనికశక్తితో ఇతరులను కవ్వించాలని అనుకోవడంలేదు. అయితే, ఉనికికే ముప్పు ఎదురైతే..అమెరికాసహా ఎలాంటి వ్యతిరేక శక్తులనైనా ధ్వంసం చేయగల సత్తా మాకుంధ్ని అని రష్యా భద్రతామండలి కార్యదర్శి నికొలోయ్ పత్రుషేవ్ హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఎఇఎ) అధిపతి రఫెల్ గ్రాసీ కలిశారు. జపోరిజియా అణు విద్యుత్ కేంద్రంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితిపై జెలెన్‌స్కీకి వివరించారు. ప్లాంటులో పరిస్థితి మెరుగుపడటంలేదని, ఆ ప్రాంతమంతా సైనికులతో ఉండటం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఆ విద్యుత్ కేంద్రానికి పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి రావడాన్ని ప్రస్తావించారు. ఈవారంలో ప్లాంటును రఫెల్ గ్రాసీ సందర్శించనున్నారు. ప్రస్తుతం జపోరిజియా అణు విద్యుత్ కేంద్రం రష్యా సైన్యం ఆధీనంలో ఉందన్నది గమనార్హం.

# అణ్వాయుధాలు పెంచుతామని కిమ్ బెదరింపు!

**ప్యాంగ్యాంగ్, మార్చి 28:** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరోసారి బెదిరింపులకు తెగబడ్డాడు. ఈ మేరకు కిమ్ మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తిని పెంచాలని, శక్తిమంతమైన ఆయుధాలను తయారు చేయాలని పిలుపునిచ్చాడు. గతంలో ఆయన మరిన్ని ఆయుధాలు పెంచుతానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు దాన్నే నిజం చేస్తూ కిమ్ ఇలా ఆణ్వాయుధ సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే తన అణ్వాయుధాలను ఎప్పుడైనా ఎక్కడైనా ఉపయోగించడానికి రెడీగా ఉండాలని చెప్పారు. మరింత ముందుచూపుతో అణు ఆయుధాలను తయారుచేసేలా అణు పదార్థాల ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. మనం ఆయుధాలను దోషరహితంగా ముందుచూపుతో సిద్ధం చేస్తే శత్రువు మనకు భయపడతాడని అన్నారు. తద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని, వ్యవస్థను, ప్రజలను రెచ్చగొట్టే సాహసం చేయలేదని చెప్పారు. గతేడాది ఉత్తరకొరియా తిరుగులేని శక్తిగా ప్రకటించుకుంది. ప్రస్తుతం మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తికి పిలుపునిచ్చి తన మాటను నిజం చేసుకుంది. అమెరికా, దక్షిణ కొరియా ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించాలని షెడ్యూల్ ఖరారు చేసుకున్న నేపథ్యంలోనే ఉత్తరకొరియా నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. కాగా, ఇటీవలే ఉత్తరకొరియా తన అణ్వాయుధాలను వైవిధ్యపరిచేలా సరికొత్తగా నీటి అడుగున అణుదాడి చేసే డ్రోన్ సంబంధిత పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఇది సముద్రంలో సునామీ సృష్టించి తీర ప్రాంతాలను తుడిచిపెట్టేలా చేయడం లేదా నౌక స్థావరాలను ముంచేయడం వంటి విధ్వంసాలను సృష్టిస్తుంది.



# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

## మక్కాకు వెళుతుండగా ఈ ఘోర ఘటన

## మంటల్లో 20 మంది మృతి, 30 మందికి గాయాలు

**రియాద్, మార్చి 28:** సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హజ్ యాత్రకు బయల్దేరిన భక్తుల బస్సు ఓ వంతెనను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 20మంది చనిపోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో మరికొందరి పరిస్థితి కూడా విషమంగానే ఉందని అక్కడి అధికారులు తెలిపారు. హజ్ యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు యెమెన్ సరిహద్దుల్లోని నైరుఇ ఆసిర్ ప్రావిన్స్ దగ్గర బ్రేకులు ఫెయిలవడంతో వంతెనను ఢీకొట్టింది. బస్సు వంతెనను ఢీకొట్టడంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. బస్సులోని ప్రయాణికులంతా ప్రాణభయంతో అరుపులు, కేకలు పెట్టారు. చూస్తుండగానే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. లోపలున్న ప్రయాణికులు కొంతమంది చనిపోగా, కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించి గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం స్పాట్‌కి చేరుకుంది. క్షతగాత్రుల్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించింది. చనిపోయిన వాళ్ల వివరాలను సేకరించి బంధువులకు అప్పగించింది. ప్రయాణికులంతా ఉమ్రా చేయడానికి మక్కాకు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. రంజాన్ పవిత్ర మాసంలో ఇంతటి ప్రమాదం జరగడం, ప్రాణనష్టం సంభవించడంపై అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.



# సావర్కర్‌పై కాంగ్రెస్, శివసేన మధ్య రాజీ

## ఎన్సీపి అధినేత శరద్‌పవార్ సూచనతో..

**ముంబయి, మార్చి 28:** మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ)లో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ వర్గం) మధ్య హిందూ సిద్ధాంతకర్త సావర్కర్ అంశం విభేదాలకు కారణమైంది. "మా దేవుడైన సావర్కర్‌ను అవమానిస్తే సహించబోం అంటూ మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఉద్ధవ్ ఆ విధంగా స్పందించారు. ప్రస్తుతం ఈ వివాదం సమసిపోయినట్లేనని తెలుస్తోంది. "మేం రాహుల్‌గాంధీతో మాట్లాడాం. మా పోరాటం మోడీతో..సావర్కర్‌తో కాదు అని ఉద్ధవ్ వర్గం శివసేన నేత సంజయ్‌రౌత్ అన్నారు. దీనిపై ఉద్ధవ్‌కు రాహుల్ ఫోన్ చేశారని తెలిపారు. సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో మంచి విషయాలు చర్చించుకున్నాం. మా బంధం మెరుగ్గా ఉంది అని రౌత్ అన్నారు. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశం గురించి రౌత్ ప్రస్తావించారు. అంతకుముందు పార్లమెంట్‌లోని ఖర్గే చాంబర్‌లో జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ కాంగ్రెస్ నేతలకు సావర్కర్ విషయంలో కొన్ని సూచనలు చేశారు. మహారాష్ట్రలో సావర్కర్‌ను ప్రజలు ఆరాధిస్తారని, ఆయణ్ని విమర్శించడం వల్ల ప్రతిపక్షాల కూటమికి ప్రయోజనం ఉండదని పవార్ సూచించారు. సావర్కర్ ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు కాదని కూడా పవార్ గుర్తు చేశారు. ప్రతిపక్షాలు పోరాడాల్సింది మోడీతో, బిజెపితోనేనని రాహుల్‌కు పవార్ సూచించినట్లు తెలుస్తోంది. ఖర్గే చాంబర్‌లో జరిగిన సమావేశానికి 17 పార్టీల సభ్యులు హాజరు కాగా, రాహుల్ వ్యాఖ్యల నేపథ్యంలో శివసేన ఉద్ధవ్ వర్గం నేతలు హాజరు కాలేదు. రాహుల్, సోనియా ఆ సమావేశంలో పాల్గొన్నారు.



# అగ్రదేశాల మధ్య అణు తూటాల రగడ

**వాషింగ్టన్, మార్చి 28:** ఉక్రెయిన్‌కు డిప్లీటెడ్ యురేనియంతో చేసిన తూటాలను సరఫరా చేస్తామన్న బ్రిటన్ ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ నిప్పులుచెరిగారు. ఉక్రెయిన్‌కు అణు పరికరాలను అందిస్తున్నారని ఆరోపించారు. బ్రిటన్ గనుక వీటిని ఉక్రెయిన్‌కు అందిస్తే తమదైన శైలిలో స్పందిస్తానని హెచ్చరించారు. యురేనియం అని పేరున్నంత మాత్రాన అవి అణ్వస్త్రాలు కావని బ్రిటన్ స్పష్టం చేస్తోంది. అవి పూర్తిగా సంప్రదాయ ఆయుధాలేనని వాదిస్తోంది. అణుఇంధనం, ఆయుధాల తయారీకి ఉపయోగించే శుద్ధ యురేనియం తయారీలో ఉప ఉత్పత్తిగా డిప్లీటెడ్ యురేనియం వస్తుంది. ఇది శుద్ధ యురేనియం కన్నా చాలా తక్కువ శక్తిని కలిగి ఉంటుంది. అణుబాంబులో జరిగే విచ్ఛిత్తి ప్రక్రియను ఇది కలిగించలేదు. ఈ పదార్థం చాలా మందంతో, సీసం కన్నా దృఢంగా ఉంటుంది. ఈ లక్షణాల దృష్ట్యా దీన్ని శతఘ్ని, ట్యాంకు గుళ్ల తయారీలో వాడుతున్నారు. 1970 నుంచి అమెరికా డీయూతో కవచ ఛేదక తూటాలను తయారుచేయడం మొదలుపెట్టింది. ట్యాంక్ కవచాల తయారీలోనూ వాడుతోంది. ట్యాంక్ కిల్లర్‌గా పిలిచే ఎ10 విమానాలు ఈ తూటాలనే ప్రయోగిస్తున్నాయి. డీయూ ప్రధానంగా ఆల్ఫా రేణువులను వెలువరిస్తుంది. చర్మం గుండా చొచ్చుకెళ్లే అంత శక్తి వాటికి ఉండదు. అందువల్ల డీయూ చర్మానికి తగిలినా పెద్ద ప్రమాదంగా పరిగణించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. కాలినగాయాలు, తీవ్ర రేడియోధార్మిక ప్రభావం వంటివి చాలా అరుదని పేర్కొన్నారు. అయితే ఈ పదార్థంలో రసాయన విషతుల్యత ఎక్కువ. అందువల్ల దాని విషయంలో జాగ్రత్తలు అవసరమని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ హెచ్చరిస్తోంది. రేడియోధార్మిక ముప్పుగా కన్నా విషతుల్య రసాయనంగా దీన్ని ఎక్కువగా ఈ సంస్థ పరిగణిస్తోంది. శరీరంలోకి ప్రవేశించే డీయు రేణువలు చాలా వరకు విసర్జితాల ద్వారా బయటకు వెళ్లిపోతాయి. కొన్ని మాత్రం రక్తంలో కలిసే అవకాశం ఉంది. ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతినవచ్చు. డీయూ తూటాలను గ్లౌజులు ధరించి మాత్రమే తాకాలని నిపుణులు చెబుతున్నారు. డీయూ షెల్స్‌ను 1991, 2003లో జరిగిన గల్ఫ్ యుద్ధాల్లో, కొసావోలో ఉపయోగించారు. వీటివల్ల ఆయా ప్రాంతాల్లో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2003లో ఇరాక్‌పై అమెరికా సాగించిన యుద్ధంలో దాదాపు 10 వేల రౌండ్ల డీయూ తూటాలు వాడినట్లు కథనాలు వచ్చాయి. జనావాసాల వద్ద కూడా వీటిని ప్రయోగించినట్లు తెలిపాయి. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డీయూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లోనే కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. డీయూ ఆయుధాల్లో చాలా వరకు అవెకా ఆయుధాల్లో చాలా వరకు అమెరికా ప్రయోగించగా మిగిలినవి సంకీర్ణ సేనలు వాడినట్లు భావిస్తున్నారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డీయూ వాడినట్లు రష్యా అధికారులు ఆరోపించారు. దీనివల్ల ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హిరోషిమా, నాగసాకీని మించిన స్థాయిలో రేడియేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ నగరం రెండో చెర్నోబిల్‌గా మారిందన్నారు. మరోవైపు తాము ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు డీయూ ఆయుధాలే కారణమా అని అమెరికాలో పలువురు మాజీ సైనికులు సందేహాలు లేవనెత్తుతున్నారు. ఇరాక్, కొసావోలో క్యాన్సర్ కేసులు బాగా పెరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.






# పక్కా ప్రణాళిక రచించి..మ్యాపుతో వచ్చి అమెరికాలో మరోసారి కాల్పులు, ఆరుగురు మృతి

**నాష్‌విల్, మార్చి 28:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. టెన్నిస్సే రాష్ట్రంలోని నాష్‌విల్‌లోని ఓ మిషినరీ పాఠశాలలో సోమవారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు పిల్లలు సహా ఆరురుగు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటనలో నిందితురాలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పులకు తెగబడేందుకు ఆ వ్యక్తి ముందుగానే సిద్ధమైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తి పేరు ఆడ్రే హాలే(28) అని పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి లింగమార్పిడి చికిత్స చేయించుకున్నట్లు తెలుస్తోంది. దాంతో పోలీసులు హాలేని 'ఆమె' అని సంబోధిస్తుండగా, లింక్డిన్ ప్రొఫైల్ మాత్రం పురుషుడిగా సూచిస్తోంది. ఇది ఆకస్మికంగా జరిగిన షూటింగ్ కాదని పోలీసులు వెల్లడించారు. భారీస్థాయిలో కాల్పులకు ప్రణాళిక రచించినట్లు ఆ వ్యక్తి వద్ద లభించిన మెనిఫెస్టో, మ్యాప్‌ను బట్టి తెలుస్తోందన్నారు. తన ప్రణాళికలో పాఠశాల ఒకటని, ఇంకా పలు ప్రాంతాల్లో కాల్పులు జరపాలనుకున్నట్లు చెప్పారు. ఒకపక్కగా ఉన్న ప్రవేశ ద్వారం నుంచి పాఠశాలలోకి ప్రవేశించి, కాల్పులు జరుపుతూ భవనంలోకి వెళ్లినట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1569 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,07,525

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1569 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,07,525కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో 4,41,65,703 మంది కోలుకోగా 10,981 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# వడదెబ్బతో విద్యార్థి మృతి - రూ.115 కోట్లు పరిహారం చెల్లించిన యాజమాన్యం

**వాషింగ్టన్, మార్చి 28:** వడదెబ్బ తగిలి దాహంతో ఉన్న విద్యార్థికి గుక్కెడు నీళ్లు ఇవ్వడానికి యూనివర్సిటీ యాజమాన్యం నిరాకరించింది. దప్పిక తీర్చుకోవడం కోసం నీళ్లు అందించమని ప్రాధేయపడిని ఒక్క చుక్క కూడా అందించలేదు. దీంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమంటూ బాధిత కుటుంబం భారీ నష్టపరిహారం కోరింది. వివరాల్లోకి వెళితే అమెరికాలోని కెంటకీ యూనివర్సిటీలో 2020లో రెజ్లింగ్‌కు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి బ్రేస్ అనే 20 యేళ్ల యువకుడు పాల్గొన్నాడు. రెజ్లింగ్ శిక్షణలో వడదెబ్బకు గురైన బ్రేస్ అస్వస్థతకు గురయ్యాడు. దాహం తీర్చుకోవడం కోసం నీళ్లు అడిగితే అక్కడున్న కోచ్‌లు నిరాకరించారు. ఇదంతా శిక్షణలో భాగమని, బ్రేస్‌కు మరెవ్వరూ నీళ్లివ్వద్దంటూ కోచ్‌లు అడ్డుకున్నారు. డీహైడ్రేషన్‌కు గురైన బ్రేస్ మరణించాడు. కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమని, తమ కుమారుడి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మృతి చెందాడంటూ కుటుంబసభ్యులు కోర్టులో దావా వేశారు. దీంతో సదరు యూనివర్సిటీ 14 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. అంటే భారత్ కరెన్సీలో రూ.115 కోట్లు.

డిఎంఇ పరిధిలోని 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్

## పోస్టుల మెరిట్ జాబితా విడుదల

అభ్యంతరాలకు 4 రోజుల గడువు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రాథమిక మెరిట్ జాబితాను మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన మెరిట్ లిస్టును ఎంహెచ్ఎస్ఆర్‌బీ వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు మెంబర్ సెక్రటరీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక మెరిట్ లిస్టు జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 1వ తేది సాయంత్రం 5.30 గంటల వరకు తెలియజేయాలని సూచించారు. తమ అభ్యంతరాలను కేవలం ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. ఇతర పద్ధతుల ద్వారా వచ్చే అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు. డీఎంఈ పరిధిలో 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ కోసం మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గత యేడాది డిసెంబర్ 6న నోటిఫికేషన్ నంబర్ 02/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే.

## సాంకేతిక విద్యాసంస్థలు ఏప్రిల్ 15లోపు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి


నోటిఫికేషన్ జారీ చేసిన జెఎన్‌టియు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జవహార్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయ పరిధిలోని ప్రైవేటు సాంకేతిక విద్యా సంస్థలన్నీ 2023-24 విద్యా సంవత్సరపు యూనివర్సిటీ గుర్తింపు కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 4 నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఏప్రిల్ 15 వరకు స్వీకరించనున్నట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ ప్రకటించారు. దరఖాస్తులను ఆన్‌లైన్ సమర్పిస్తూ.. యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు కోసం అవసరమైన సర్టిఫికెట్లను కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పూర్తి వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. అనుబంధ గుర్తింపు కోసం అవసరమైన సర్టిఫికెట్ల వివరాలను.. గుర్తింపు ఫీజు డిటెయిల్స్‌ను కూడా వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు తెలిపారు. యూనివర్సిటీ ఇవ్వాల్సిన అనుబంధ గుర్తింపు కోసం ఇంజనీరింగ్‌తోపాటు ఇతర సాంకేతిక కోర్సులను అందిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు గుర్తింపు కోసం దరఖాస్త చేసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 280 నుంచి 300 వరకు ప్రైవేటు విద్యా సంస్థలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

## మినిస్టర్స్ క్వార్టర్ల ముట్టడికి ఎబివిపి యత్నం

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** నగరంలోని మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి మంగళవారం ఏబివిపి విద్యార్థులు యత్నించారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ కేసులో మంత్రి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు క్వార్టర్స్ లోపలికి దూసుకెళ్లేందుకు యత్నించగా ...అక్కడికి చేరుకున్న పోలీసుల వెంటనే వారిని అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు ,విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. పలువురిని అదుపులోకి తీసుకని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మీడియాతో మాట్లాడుతూ పేపర్ లీకేజీలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆరోపించారు. పేపర్ లీకేజీ జరిగి ఇన్నిరోజులు గడుస్తున్నా సిఎం కెసిఆర్ ఎందుకు దానిపై స్పందించడం లేదని ప్రశ్నించారు.తెలంగాణలో కుటుంబపాలన నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఎస్‌పిఎస్సీ చైర్మన్ జనార్థన్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌లో క్వాలిటీ కంట్రోల్ విభాగం మరింత పటిష్టం



పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగే పోలీసు స్టేషన్లు, ఇతర నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేబట్టేం దుకు క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని మరింత పటిష్ట పరిచేందుకు సంబంధించి మంగళవారం నాడు ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేడి దామోదర్ అధ్యక్షతన డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో డిజిపి అంజనీ కుమార్‌తో పాటు హోం శాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ పోలీ సు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్ రతన్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్డ్ ఆఫ్ డైరక్టర్ సమావేశం కూడా జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగే అన్ని భవనాల నిర్మాణాలు ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకు ండా వుండే లా చూసేందుకు క్వాలిటీ కంట్రోల్ విభాగం నిరంతరం పర్యవేక్షణ వుండేలా చూడాలని ఈ సం ద్భంగా తీర్మానం చేశారు. దీంతో పాటు ఫైనాన్స్, అకౌం ట్స్ విభాగం పర్యవేక్షణకు సీనియర్ అధికారిని డిప్యూటేషన్‌పై నియమించేలా చూడాలని మరో తీర్మానం చేశారు.

# నేటితో ఇంటర్ పరీక్షలు పూర్తి

31 నుంచి మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం

మొదటి సంవత్సరం చివరి పరీక్షలో 3 మాల్ ప్రాక్టీస్ కేసులు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు నేటి(బుధవారం)తో ముగియనున్నాయి. మంగళవారంతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిశాయి. బుధవారంతో సెకండియర్ పరీక్షలు కూడా పూర్తికానున్నాయి. అనంతరం ఏప్రిల్ 4 వరకు ఇంటిగ్రేటెడ్ పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాల మొదటి స్పెల్ మూల్యాంకనం ఈ నెల 31 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకననంను కొనసాగించ నున్నారు. అయితే ఇప్పటికే ఈ నెల 24 నుంచే సంస్కృతంకు సంబంధించిన మూల్యాంకనం ప్రారంభించారు. ఈ నెల 31న మొదటి స్పెల్, ఏప్రిల్ 4 నుంచి సెకండ్ స్పెల్, ఏప్రిల్ 6 నుంచి థర్డ్ స్పెల్, ఏప్రిల్ 9 నుంచి 4వ స్పెల్‌ను ప్రారంభించనున్నారు. మొత్తం 4 స్పెల్స్‌లో మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 20తో మొత్తం మూల్యాంకనం ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మంగళవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 95.6 శాతం మంది విద్యార్థులు హాజర య్యారు. మొదటి సంవత్సరం కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1, పరీక్షలు జరిగాయి. వాటిలో రాష్ట్ర వ్యాప్తంగా 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. 3 కేసులు నల్గొండలోనే నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి సంవత్సరం పరీక్షలకు 95.6 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 4,96,949 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారిలో 4,74,846 మంది హాజరయ్యారు.

## బిజెపి విధానాలకు వ్యతిరేకంగా నేడు సిపిఎం బహిరంగ సభ

- ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర సభ
- పాల్గొననున్న మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అవలంభిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ నేడు(బుధవారం) ఇందిరాపార్క్ దగ్గర భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. బహిరంగ సభలో సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ ప్రసంగించనున్నారు.

సీపీఎం నేతలతోపాటు సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా ఈ బహిరంగ సభలో పాల్గొననున్నారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా .. సంక్షేమం, మత సామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం, సామా జిక న్యాయం, మను వాద భావజాలానికి వ్యతి రేకంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం సీపీఐఎం అఃల భారత కమిటీ ప్రచార కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యం లో.. బీజేపీ విధానాలను ఎండ గడుతూ సీపీఐఎం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి జన చైతన్య యాత్ర పేరుతో బస్సు యాత్రలను ప్రారంభించింది. ఈ నెల 17న వరంగల్ నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ నాయకత్వంలో మొదటి బస్సు యాత్ర ప్రారంభం అయింది. రెండవ బస్సు యాత్రం ఈ నెల 23న ఆదిలాబాద్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో యాత్ర ప్రారంభమైంది. మూడవ బస్సు యాత్ర ఈ నెల 24న నిజామాబాద్ నుంచి రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వంలో యాత్ర ప్రారంభమైంది.

ఈ మూడు బస్సు యాత్రలు కూడా బుధవారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌కు చేరుకోనున్నాయి. బస్సు యాత్రలతోపాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు వేల సంఖ్యలో పాల్గొంటారని సీపీఎం పార్టీ నాయకులు తెలిపారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టకపోతే కేంద్రంపై తిరగబడతాం

జంతర్ మంతర్ ధర్నాలో బిసి నేతల హెచ్చరిక



మహాధర్నాలో జాజుల శ్రీనివాస్‌గౌడ్,ఎంపిలు వద్దిరాజు, బడుగుల లింగయ్య, మోపిదేవి వెంకట రమణ, బీదమస్తాన్‌రావు

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిసిబిల్లు ప్రవేశపెట్టి బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ,కేంద్ర ప్రభుత్వంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి, బిసిల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టి కేంద్రబడ్జెట్‌లో బిసిలకు లక్షకోట్లు కేటాయించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బిసి సంక్షేమసంఘం, రాష్ట్రీయ ఓబిసి మహాసంఘ్ ఆధ్వర్యంలో "బిసిల మహాధర్నా " జరిగింది. దీనికి బిఆర్ఎస్ ఎంపిలు, వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, వైసిపి ఎంపిలు మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్‌రావులు హాజరై ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సంద్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి డిమాండ్ల పరిష్కారం కోసం స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు బిసిలు పోరాడుతున్నారని,ఎన్నోమార్లు ప్రభుత్వాలు,పార్టీలు మారిన, బిసిల బతుకులు మారడం లేదన్నారు. బిసిలు అంటే కేంద్రానికి ,అన్ని రాజకీయ పార్టీలకు కూడా బిసిడిమాండ్ల పరిష్కారానికి చిత్తశుద్ది లేదన్నారు. బిఆర్ఎస్ ఎంపిలు మాట్లాడుతూ పేరుతో మాత్రమే నరేంద్ర మోదీ బిసి ప్రధానని చెప్పుకుంటున్నారని, తొమ్మిది సంవత్సరాల పాలనలో బిసిలకు చేసింది ఏమీ లేదన్నారు. వైసిపి ఎంపీలు వెంకటరమణ, మస్తాన్‌రావు మాట్లాడుతూ బిసిల కులగణన ,బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ బిసి రిజర్వేషన్లు 27శాతం నుంచి 50శాతంకు పెంచాలనే డిమాండ్లపై పార్లమెంట్‌లో వైసిపి తరపున ప్రతిరోజు పోరాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అధ్యక్షులు కేశన శంకర్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ యాదవ్, ప్రొఫెసర్ భవన్‌రావు తైవాడే (మహారాష్ట్ర), ప్రొఫెసర్ జోగేంద్ర కవాడే, మాజీ ఎంపీ ఇంద్రజిత్‌సింగ్ (పంజాబ్), బైరి రవికృష్ణ (తెలంగాణ), హన్సరాజ్ (ఢిల్లీ), రాజేష్‌షైనీ (హర్యానా) కుల్కచర్ల శ్రీనివాస్ ,తాటికొండ విక్రం, బి.మణిమంజరి, నరేష్ ప్రజాపతి, శ్రీనివాస్‌గౌడ్ ,గొడుగు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ఇంకెప్పుడు పూర్తి చేస్తారు?

ప్రధాని మోడీ చిత్రంతో పోస్టర్లు : బిజెపి నేతల ఖండన

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 28, ప్రభాతవార్త :** ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ఫిల్లర్లపై ప్రధాని నరేంద్రమోడీ పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఈ ఫ్లైఓవర్ ఇంకా ఎన్ని సంవత్స రాలు కడతారు..? అంటూ పోస్టర్లలో పేర్కొన్నారు. 2018 మే 5న ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభమై... ఇప్పటికి ఐదేళ్లు పూర్తయినా 40 శాతం పనులు కూడా పూర్తి కావడం లేదంటూ పోస్టర్లు వేశారు. ఈ ఫ్లైఓవర్ ఇంకా ఎప్పుడు పూర్తి చేస్తారంటూ పోస్టర్లలో ప్రశ్నించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం అప్పటి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో 2018 మే 5న శంకుస్థాపన చేశారు. అప్పటి బిజెపి ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తానే స్వయంగా ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయించారని ప్రచారం చేశారు. ఇదిలా ఉండగా గత ఐదేళ్లు గడుస్తున్నా కారిడార్ పనులు నత్తనడకన సాగుతుండడంపై వివాదం రేగింది.

భూసేకరణ ఆలస్యం అయ్యిందని, రోడ్డు విస్తరణ మూడేళ్లు చేశారని బిజెపి నేతలు పేర్కొంటుడగా, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే పనులు ఆలస్యం అయ్యాయని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇదే క్రమంలో గత మార్చి 27న మంత్రి కేటిఆర్ ట్విట్టర్‌లో స్పందించారు. ఐదేళ్లలో మేము 35 ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాం. కేంద్రం రెండు ఫ్లైఓవర్లు కట్టలేకపోయిందని పేర్కొన్నారు. గతంలో ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు వచ్చిన సమయంలో కూడా ఆయనకు వ్యతిరేకంగా పలు పోస్టర్లు వెలిసిన విషయం తెలిసిందే. మరోవైపు ఉప్పల్, నారపల్లి కారిడార్ పనుల ఆలస్యం కావడానికి కాంట్రాక్టరే కారణమని కొందరు పేర్కొంటున్నారు. ఉప్పల్, నారపల్లి పై ఓవర్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో వాహనదారులు, స్థానికులు దుమ్ము, దూళిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని ఓ నెటిజన్ మంత్రి కేటిఆర్‌కు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇటు కేటిఆర్ కూడా దీనికి సమాదారం ఇచ్చారు. చాలా మంది ఈ ఫ్లై ఓవర్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది భావిస్తున్నారని, కాని ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని టిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి కేంద్రానికి అందించిందని అధికార పార్టీ నేతలు పేర్కొంటున్నారు. కాగా పిల్లర్లపై ఈ పోస్టర్లు ఎవరు అంటించారు..?, ఎప్పుడు అంటించారు..? ఎవరు చెబితే అంటించారనే విషయంపై స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. కావాలనే బిజెపిని బద్నాం చేసేందుకు పోస్టర్లు అంటించారని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



యువ ఐపిఎస్‌లతో భేటీ అయిన డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి. రాజీవ్ రతన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు

## డిజిపితో యువ ఐపిఎస్‌ల భేటీ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న 74వ బ్యాచ్ ఐపిఎస్‌కు చెందిన ఐదుగురు యువ అ ధికారులు మంగళవారం నాడు డిజిపి అంజనీ కుమార్‌తో భేటీ అయ్యారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పోలీసు విభాగం పనితీరు, నేరాల నివారణ సహా అనేక అంశాలపై డిజిపి వారికి వివరించారు. ఈ సందర్భంగా కోవిడ్ సమయంలో హైదరాబాద్ పోలీసులు సాధించిన విజయాలపై రూపొందిన పుస్తకాన్ని వారికి బహుకరించారు. ఈ సందర్భంగా పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి. రాజీవ్ రతన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, పి. అ ండ్ ఎల్ డిఐజి రమేష్‌లు కూడా పాల్గొన్నారు. పేస్ 1 శిక్షణ పూర్తి చేసుకున్న వీరు త్వరలో జి ల్లాలలో క్షేత్రస్థాయి శిక్షణ నిమిత్తం వెళతారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

మంత్రి కెటిఆర్‌కు కుర్మ సంఘం ప్రతినిధుల వినతి

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ కుర్మ సంఘం నేతలు మంత్రి కెటిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, కుర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎక్కాల కన్నా, సంఘం ప్రతినిధులు క్యామ మల్లేష్, అరుణ్‌కుమార్, సంపత్ తదితరులు మంత్రి కెటిఆర్‌ను కలిశారు. ఏప్రిల్ 3న జరిగే దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఈసారి నుండి ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. అలాగే నగరంలోని ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. తమ విజ్ఞప్తికి మంత్రి కెటిఆర్ సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా సంఘం నేతలు పేర్కొన్నారు.


## కుటుంబ ప్రమేయం ఉన్నందుకే కెసిఆర్ మౌనం

కమిషన్ సభ్యులపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీపై కెసిఆర్ కుటుంబానికి సంబంధం ఉంది కాబట్టే సిఎం స్పందించడం లేదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెటిఆర్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయనే అనుమానం బలపడిందన్నారు. కెటిఆర్‌కు అధికారిక డాటా ఎలా వచ్చిందో ..ఎవరిచ్చారో బయటపెట్టాలని అలాగే కమిషన్ సభ్యులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలన్నారు. మంత్రి కెటిఆరే పరోక్షంగా టిఎస్‌పిఎస్సీని కంట్రోల్ చేస్తున్నాడని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ప్రశ్నిస్తున్న తమకు 91సిఆర్‌పి నోటీసులు ఇస్తూ అధికారులు వారికి మాత్రం డాటా ఇస్తున్నారన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధులు సాంబశివగౌడ్, వెంకటేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు

రూ.18.50 లక్షల నగల జప్తు



జేబు దొంగల నుంచి జప్తు చేసిన నగలను మీడియాకు చూపుతున్న తూర్పుమండల డిసిపి సునీల్‌దత్, టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** తూర్పు మండల పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సం యుక్త ఆపరేషన్‌లో ఇద్దరు జేబు దొంగలు పట్టుబడ్డారు. ఈ ముఠా లో మొత్తం ఎనిమిది మంది వుండగా అందులో ఆరుగురు తృటిలో తప్పించుకోగా మిగతా ఇద్దరు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరివద్ద నుంచి 18.50 లక్షల రూ పాయల బంగారు నగలను జప్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల్లా వెళుతూ వృద్ధులైన మహిళలను టార్గెట్ చేస్తూ వారిని మాటల్లో దించి వారి ఒంటిపై నగలను ఈ ముఠా కాజేస్తున్నట్లు తేలింది. జంట నగరాలు, శివార్లలో ఈ ముఠా గడచిన రెండేళ్ల కాలంలో 20 నేరాలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది.

అంతకు ముందు 2011 నుంచి ఈ ముఠా మరో 17 నేరాలకు పాల్పడినట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి సునీల్‌దత్ మంగళవారం మీడియా కు వెల్లడించారు. మల్లెపల్లిలోని మాంగార్ బస్తీకి చెందిన మక్కన్ అలియాస్ కసబ్ మక్కా, బోలా, మన్నన్, సికం దర్, హీరా, బక్రీ సికందర్, ఖదీర్, షాలిబండకు చెందిన ప్రవీణ్ రమేష్ వర్మలు కలిసి ఒక ముఠాగా ఏర్పడి జంట నగరాలు, శివార్లలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల్లా వెళుతూ ఒంటరి వృద్ధ మహిళలను టార్గెట్ చే స్తారు. ఇదే సమయంలో హడావిడిగా బస్సులను ఎక్కేవారిని టార్గెట్ చేస్తారు. ఒక పథకం ప్రకారం ముఠాలోని కొందరు తాము టార్గెట్ చేసిన మహిళలను మాయమా టలతో బురిడి కొట్టిస్తున్న తరుణంలో మిగతా వారు వారి ఒంటిపై నగలను తెలివిగా కత్తిరించేసి, వాటిని నిమిషాల వ్యవధిలోనే ఇతరులకు అప్పగించేస్తారు.

ఇక నగల ను తీసుకున్న వారు వెంటనే బస్సుల నుంచి తుర్రుమంటారు. గతంలో ఈ ముఠా సినిమా థియేటర్ల వద్ద ఇలాంటి నేరాలకు పాల్పడేది. అయితే ప్రస్తుతం థియేటర్ల వద్ద ఇదివరకటిలా రద్దీ లేకపోవడంతో ఈ ముఠా ఆర్టీసీ బస్సులోని ప్రయాణీకులను దోచుకోసాగింది. గతంలో ఈ ముఠా 2011 నుంచి బేగంపేట్, పంజాగుట్ట, సైఫాబాద్, రాజేంద్రనగర్ పరిధుల్లో 17 నేరాలకు పాల్పడినట్లు తేలింది. తాజాగా సంతోష్‌నగర్, గచ్చిబౌలి, బేగంపేట్, సైదాబాద్, అఫ్జల్‌గంజ్, బేగంబజార్, ఎస్ఆర్ నగ ర్, బాలానగర్, పంజాగుట్ట, కూకట్‌పల్లి, మియాపూర్, నారాయణగూడ పరిధుల్లో 20 చోట్ల నేరాలకు పాల్పడినట్లు తేలింది. కాగా ఈ ముఠాపై అఫ్జల్‌గంజ్ పోలీసుల తో పాటు తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వుంచగా మక్కన్, ప్రవీణ్ రమేష్ వర్మలు పట్టుబడ్డారు. మిగతా వారు పరారీలో వున్నారు. పట్టుబడ్డ ఇద్దరు నిందితుల నుంచి 18.50 లక్షల రూపాయల విలువచేసే 343 గ్రాముల నగలు జప్తు చేశారు. నిందితులను రిమాండుకు తరలించారు. పరారీలో వున్న మిగతావారిని పట్టుకునేందుకు గాలిస్తున్నారు. ఈ ముఠాను పట్టుకున్న పోలీసులను డిసిపి సునీల్‌దత్ అభినందించారు.

# సాహిత్య కార్యక్రమాలతో మానసిక ఉల్లాసం



తెలుగు విశ్వవిద్యాల కీర్తి పురస్కార గ్రహీతలతో డి.రవీందర్, టి.కిషన్‌రావు, బి.రమేష్, ఆర్.రామమూర్తి తదితరులు

ఒయు ఉపాధ్యక్షుడు ఆచార్య డి.రవీందర్

యోగ్యతతో శ్రమిస్తే అత్యున్నతస్థాయికి ఎదగొచ్చు

తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 28, ప్రభాతవార్త :** మొదటి నుండి తెలుగు భాషన్నా, తెలుగు సాహిత్యమన్నా తనకు చాలా ఇష్టమని, ఎక్కువ పని వత్తిడిలతో సతమతమయ్యే వారికి సాహిత్య కార్యక్రమాలు ఎంతో ఉపశమనాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య డి.రవీందర్ అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా ఈ రంగానికి విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు ప్రతిష్ఠాత్మక కీర్తి పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం, తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు టి.కిషన్‌రావుతో తనకు గురుశిష్య సంబంధమని, ఈ పరంపర ఆయనతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రవీందర్ తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్య క్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో ఏ రంగంలోనైనా యోగ్యత కలిగి తగి నంత శ్రమిస్తే అత్యున్నత స్థాయికెదిగి సమాజంలో గౌరవ మ ర్యా ద ల తో పాటు పేరు ప్రతిష్టలు పొంద వచ్చునని ఉపదేశిం చారు. కొవిడ్ మహమ్మారి కారణంగా విపత్కర పరిస్థితుల్లో మూడేళ్లపాటు నిలిచిపో యిన విశ్వవిద్యాలయ వివిధ పురస్కారాలను దశలవారీగా అందజేయడం జరుగుతుందని వివరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో టి.కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన కీర్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముందుగా సభకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ స్వాగతం పలుకగా విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి కీర్తి పురస్కారాల గ్రహీతల విశిష్టతలను పరిచయం చేస్తుండగా ముఖ్యఅతిథి ఆచార్య డి.రవీందర్ టి.కిషన్‌రావు, భట్టు రమేష్‌లతో కలిసి తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేషమైన సేవలందించిన 22మంది ప్రముఖులకు 2020 సంవత్సరానికిగాను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాత్మక కీర్తి పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసిన డా. సముద్రాల వెంకటరంగ రామానుజాచార్యులు, పుత్తా పుల్లారెడ్డి, డా. వి.వి.రామారావు, టి.వి. ప్రసాద్, ఆకెళ్ల వెంకటసుబ్బలక్ష్మి, డా. పొనుగోటి సరస్వతి, శైలజామిత్ర, డా. ఎ.వి.వీరభద్రాచారి, కొరుప్రోలు మాధవరావు, జి.వి.కృష్ణమూర్తి, డా. మాది రాజు బ్రహ్మానందరావు, డా. పసునూరి రవీందర్, వేముల ప్రభాకర్, ఆర్.సి.కృష్ణస్వామిరాజు, తాళ్లపల్లి మురళీధరగౌడ్, డా. వి.వి.వెంకటరమణ, ఎస్.వి.రామారావు, ఎండి. రజియా, ఘట్టమరాజు అశ్వత్థానారాయణ, కాటేపల్లి లక్ష్మీనరసింహ మూర్తి ఘనంగా సత్కరించి కీర్తి పురస్కారాలతోపాటు ప్రశంసాపత్రం, 5,116 రూపాయల నగదును ప్రదానంచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 31న తెలుగు విశ్వవిద్యాలయం అందించనున్న ప్రతిభా పురస్కార స్వీకర్తల కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్న ధూళిపాళ శ్రీనివాస్, బండా సరోజనలను ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కా రంతోపాటు 20,116 రూపాయల నగదు ప్రదానం చేశారు.



గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ బిసి జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళీకృష్ణ, చిత్రంలో టెక్కం వెంకట్, లింగంగౌడ్, కత్తుల సుదర్శన్ తదితరులు

## ‘చట్టసభల్లో ప్రాతినిధ్యంలేని కులాలకు గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి’

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** చట్టసభల్లో ప్రాతినిధ్యంలేని కులాలకు రాబోయే గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తెలంగాణ బిసి జాగృతి, ఎంబిసి సంక్షేమ సమితి నేతలు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక పేద కులాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని తెలంగాణ బిసి జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళీకృష్ణ, ఎంబిసి సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టెక్కం వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన బిసి జాగృతి ఎమ్మెల్సీల్లో అగ్రకులాలకు, బడా పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించారని తెలిపారు. ఇప్పటికైనా రాబోయే గవర్నర్ కోటలో బిసి కులాలకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బిసి జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ బోయపల్లి లింగంగౌడ్, సెక్రటరీ జనరల్ కత్తుల సుదర్శన్, , ఎంబిసి సంక్షేమ సమితి కార్యదర్శి శన్‌శెట్టి విజయేంద్రసాగర్, యువజన సంఘం అధ్యక్షుడు పగడాల ఎల్లన్న, వేణుగోపాలచారి, పుట్ట యాదగిరి,ప్రసాద్, శివ, గురుచరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకూ అన్ని బ్యాంకులు తెరిచే ఉంచాలి

### రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం ఈ నెల 31వ తేదీతో ముగియనుంది. దీంతో బ్యాంకులు అన్ని లెక్కలను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో ప్రతీ ఏడాది మార్చి 31వ తేదీన బ్యాంకులు మూసి వేసి వాటి లావాదేవీలన్నింటినీ తేల్చుతాయి. అయితే ఈ సారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 31వ తేదీ వరకూ అన్ని బ్యాంకులు తెరిచి ఉంచాలని ఆదేశించింది. మార్చి 31వతేదీన సాధారణ పని వేళలు ముగిసేంత వరకూ ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించిన ఓవర్ ది కౌంటర్ లావాదేవీల కోసం సంబంధిత శాఖలను తెరిచి ఉంచాలని అన్ని బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ సూచించింది.

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని ప్రభుత్వ లావాదేవీలను మార్చి 31వ తేదీలోపు లెక్కించాలని స్పష్టం చేసింది. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఇఎఫ్‌టి), రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ (ఆర్‌టిజిఎస్) ద్వారా లావాదేవీలను మార్చి 31వ తేదీ అర్థరాత్రి 12గంటల వరకే కొనసాగుతాయని రిజర్వ్‌బ్యాంక్ స్పష్టం చేసింది.

## తెలంగాణ సినీగేయ సాహిత్యానికి విశ్వఖ్యాతిని తెచ్చిన రచయిత చంద్రబోస్ : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### ఆస్కార్ అవార్డు పొందిన చంద్రబోస్‌కు ఘనసత్కారం



రచయిత చంద్రబోసును సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), మార్చి 28, ప్రభాతవార్త :** గతంలో తెలంగాణలో కవులే లేరని అవహేళన చేసేవారు .... ఆనాడు సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ కవులను ప్రపంచానికి పరిచయం చేసి చూపించారు... నేడు ప్రఖ్యాత తెలంగాణ రచయిత చంద్రబోస్ ఆర్ఆర్ఆర్ సినిమాకు ప్రపంచమే గర్వించదగ్గ రీతిలో అద్భుతమైన పాటను రచించి విశ్వశిఖరంపై తెలంగాణ కవుల సత్తాచారని, తెలంగాణ సినీగేయ సాహిత్యానికి విశ్వఖ్యాతిని తెచ్చారని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ రోజు సాయంత్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్, గేయరచయిత, అయాచితం శ్రీధర్, నారాయణమూర్తి తదితరులతో కలిసి చంద్రబోస్‌ను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించి ప్రసంగిస్తూ త్వరలో యావత్ ఆర్ఆర్ఆర్ చిత్రయూనిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీస్థాయిలో సత్కరిస్తామని ప్రకటించారు. అనంతరం తన స్పందనలో చంద్రబోస్ నా సినీగీతాల ప్రయాణంలో జాతీయస్థాయి అవార్డు కోసం ఎంతగానో నిరీక్షించానని, కానీ ఆ భగవంతుడు ఏకంగా నాకు నాలుగు ప్రపంచస్థాయి అవార్డులు ఇచ్చారని అభిప్రాయపడ్డారు.

## అనర్హత రాహుల్‌కేనా? బిజెపి ఎమ్మెల్యేలకు వర్తించదా?

### కర్ణాటకలో ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలకు రెండేళ్లకు మించి జైలుశిక్ష

**బెంగళూరు, మార్చి 28:** కోలార్‌లో ఎన్నికలప్రచారంలో దొంగలందరూ మోడీ ఇంటిపేర్లనే ఎందుకు పెట్టుకుంటారో అర్థం కావడంలేదని రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై రెండేళ్ల జైలుశిక్ష పడిన రాహుల్‌పై అనర్హత వేటు వేసిన బిజెపి కేంద్రప్రభుత్వం తన స్వపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఇద్దరికి నాలుగేళ్లకుపైగా శిక్షలు పడితే అనర్హత వేటు ఎందుకు వేయలేదని కాంగ్రెస్ ఇపుడు మండి పడుతోంది. కర్ణాటకలో క్రిమినల్‌కేసుల్లో దోషులుగా నిర్ధారణ అయి రెండునెలల కిందటే జైలుశిక్ష పడిని ఇద్దరు కర్ణాటక బిజెపి ఎమ్మెల్యేలపై ఇప్పటివరకూ అనర్హత వేటు వేయలేదని, దీనితో చట్టాలు బిజెపి సభ్యులకు వర్తించవా అంటూ ప్రతిపక్షాలు విమర్శలకు పదునుపెట్టాయి. కాంట్రాక్టుపనుల్లో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని నేరం రుజువుకావడంతో హావేరి బిజెపి ఎమ్మెల్యే నెహ్రూ ఓలేకర్, ఆతడి ఇద్దరుకుమారులతో సహా ఆరుగురికి ప్రత్యేక న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. ఎమ్మెల్యేకి రెండేళ్ల జైలుశిక్షను విధించింది. అలాగే 2009:11 మధ్య అప్పటిక బిజెపి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే నిధులు రూ.కోటి దుర్వినియోగంచేసారని కుమారుడి లబ్దికోసం ప్రజాధనం వృధాచేసారని న్యాయస్థానంలో రుజువు రావడంతో చిక్‌బగళూరు జిల్లా మడికెరే బిజెపి ఎమ్మెల్యే కుమారస్వామికి చెక్‌బౌన్స్ కేసులో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు నాలుగేళ్ల జైలుశిక్షను విధించింది. హువప్పగౌడ అనే వ్యవసాయ పారిశ్రామికవేత్తవద్ద 1.66 కోట్లు తీసుకున్న కుమారస్వామి మొత్తం ఎనిమిది చెక్కులిచ్చాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు చెక్‌లు వేయడంతో అవన్నీ బౌన్స్ అయ్యాయి. కోర్టు ఆయనకు ఎనిమిది కేసుల్లో ఆరేసి నెలలచొప్పున శిక్ష ఖరారుచేసింది. వడ్డీతోకలిపి ఆయనకు చెల్లించాలని ఆదేశించింది. దోషులుగా నిర్ధారణ అయిన ఈ ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలకు రెండేళ్లకు మించి జైలుశిక్షపడినా వారి శాసనసభ సభ్యత్వాలను ఇప్పటివరకూ రద్దుచేయలేదు. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఇద్దరూ మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్నారు. అదే రాహుల్‌గాంధీకి రెండేళ్ల శిక్షపడినా 30 రోజులు బెయిల్ మంజూరుచేసింది. హైకోర్టు అప్పీల్‌కు అనుమతించింది. అయినా కూడా లోక్‌సభ అనర్హత వేటు వేయడంపై ఇపుడు ఈ ఇద్దరు ఎమ్మెల్యేల శిక్షకేసులను కాంగ్రెస్ ఇతర విపక్షాలు తెరపైకి తెస్తున్నారు.



## హైదరాబాద్ అభివృద్ధి ట్రైలర్ మాత్రమే.. సినిమా ముందుంది

### ఔటర్ ఈస్ట్ నుంచి వెస్ట్‌కు మూసీ మీద 55 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ వే: మంత్రి కెటిఆర్



చెరువు సుందరీకరణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 28, ప్రభాతవార్త:** ఇప్పటి వరకు హైదరాబాద్ నగరంలో జరిగిన, చూస్తున్న అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని, అంతర్జాతీయ ప్రాధాన్యత నగరంగా హైదరాబాద్ నిలిచే సత్తా నగరానికి ఉందని తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖమంత్రి కెటి.రామారావు అన్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ 7వేల పైచీలుకు కిలోమీటర్లతో దేశంలోనే అతిపెద్ద కార్పొరేషన్‌గా మారిందన్నారు. లేక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నగర పరిధిలో ఉన్న మొత్తం 50 చెరువులను కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ చేపట్టేందుకు ప్రైవేటు సంస్థలకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఖాజాగూడ పెద్దచెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ మహానగరానికి 440ఏళ్ల పైచీలుకు చరిత్ర ఉందని, 1908లో వచ్చిన మూసీ వరదలు భవిష్యత్తులో రాకుండా నాటి నిజాం రాజు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి చెరువుల అనుసంధానం బాధ్యతను అప్పగించారన్నారు. సుందరీకరణలో భాగంగా కోటి రూపాయల నుంచి 15కోట్ల వ్యయంతో చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్, ల్యాండ్ స్కేప్, ఓపెన్ జిమ్, టాయిలెట్లు, చిన్నారుల ప్లేఏరియా, గజిబోల నిర్మాణాం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుత నగర అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, సినిమా ముందుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న 31కిలోమీటర్ల విమానాశ్రయ మెట్రో కారిడార్ పూర్తయితే అభివృద్ధిలో మరింత దూసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జీహెచ్ఎంసీ కమీషనర్ లోకేష్‌కుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబాలతో పాటు ఆకుల లలిత, బాబా ఫసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదలకు బలవర్ధక బియ్యం అందించేందుకు సిద్ధం

### పంపిణీ ఏర్పాట్లను సమీక్షించిన గంగుల కమలాకర్

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదలందరికి సంపూర్ణ పోషకాహారం అందించి, వారి ఆరోగ్యానికి బాటలు పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల, ఐసిడిఎస్, మధ్యాహ్న బోజన పథకాలతో పాటు 11 జిల్లాల పరిధిలో ఉన్న ప్రతి రేషన్ కార్డుదారులకు బలవర్ధక బియ్యాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం మంత్రి నివాసరంలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో పంపిణీ ఏర్పాట్లపై సమీక్షించారు.గ్రామీణ,పట్టణ పేద ప్రజలకు పోషకాహార లోపంతో అనే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్య పోషకాలైన ఐరన్, ఫోలిక్ ఆసిడ్, బి 12 విటమిన్లతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ ఉన్న బలవర్ధక బియ్యంను రేషన్ ద్వారా పంపిణీ చేయమని అధికారులకు మంత్రి సూచించారు.

## ‘లీకేజి’ కేసులో సాగుతున్న విచారణ

### ముగిసిన నలుగురు నిందితుల కస్టడీ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో రాజశేఖర్, ప్రవీణ్, డాక్యా నాయక్, రాజేశ్వర్ నాయక్‌ల మూడు రోజుల కస్టడీ మంగళవారంతో ముగిసింది. నాంపల్లి కోర్టు ఆదేశాల ప్రకారం ఈ నలుగురిని రెండవ దఫాగా మూడు రోజుల పాటు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించడం తెలిసిందే. హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయంలో వీరిని భిన్న కోణాల్లో విచారించిన సిట్ అధికారులు ఈ సందర్భ ంగా పలు కొత్త విషయాలను వెలికితీశారు. ఈ క్రమంలోనే రాజేందర్, తిరుపతయ్య అనే మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మహబూబ్‌నగర్‌కు చెందిన వీరి ద్దరు డాక్యా నాయక్, రేణుకల నుంచి ఏఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని పది లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్లు తేలింది. ఈ ప్రశ్నా పత్రాన్ని బాగా చదివి పరీక్ష బాగా రాసినట్లు ఇద్దరు నిందితులు అంగీకరించారు.

**షమీం, రమేష్, సురేష్‌లకు ఐదు రోజుల కస్టడీ.. నేటి నుంచి విచారణ**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో రెండవ దఫాగా అరెస్టయిన షమీం, రమేష్, సురేష్‌లకు నాంపల్లి కోర్టు ఐదు రోజుల కస్టడీ ఇస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ ముగ్గురిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరగా దీనిపై విచారించిన కోర్టు ఐదు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాల ప్రకారం బుధవారం నుంచి వీరిని సిట్ అధికారులు విచారించనున్నారు.

## పోరియాగఢ్‌లో లంబాడా బంజారాల సమావేశానికి మంత్రి సత్యవతి రాథోడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** మహారాష్ట్రలోని వాసిం జిల్లా పోరియా గఢ్‌లో బుధ,గురువారాల్లో జరగనున్న 10 లక్షల మంది లంబాడ బంజారాల జాతీయ స్థాయి భారీ సభకు భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీ నుంచి రాష్ట్రగిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మహా రాష్ట్ర నాయకురాలు సింపల్ రాథోడ్, బంజారా జాతీయ జేఏసీ సెక్రటరీ జనరల్ అంబు నాయక్, రాంబల్ నాయక్ మంగళవారం హైదరాబాద్‌కు వచ్చి మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిశారు.

### మంత్రి కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారు: రఘునందన్‌రావు

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారని, చదువుకున్న వాడిగా ఇది కెటిఆర్‌కు తగదని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోడిని, బిజెపిని డిఫెండింగ్ చేయడమే పనిగా కెటిఆర్ పెట్టుకున్నారన్నారు. ప్రధాని మోడి బ్రోకరిజం చేసింది కెటిఆర్ నిరూపించాలన్నారు.



## వ్యవసాయ సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** వ్యవసాయ సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో రైతాంగానికి సీఎం కెసిఆర్ వెన్నుదన్నుగా నిలవడం వల్ల ధాన్యం కొనుగోళ్లలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని వెల్లడించింది. గత ఏడాది ధాన్యం కొనుగోళ్లలో దక్షిణ భారత దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ తొమ్మిదేళ్లలో 1.21 లక్షల కోట్ల రూపాయల విలువైన 6.71 కోట్ల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించింది. మద్దతు ధరకు కొనుగోలు చేసి, సీఎం రైతులకు అండగా నిలుస్తుంది. ఈ వానాకాలంలో 11.69 లక్షల రైతుల నుండి 13 వేల కోట్ల రూపాయల విలువైన 65 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ యాసంగిలో 54 లక్షల ఎకరాల్లో వరి సాగుకాగా, రాష్ట్ర అవసరాలు పోగా కోటి టన్నుల వరకూ కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా అకాల వర్షాలు, వడగండ్లతో దెబ్బతిన్న పంటలకు దేశంలోనే తొలిసారిగా ఎకరానికి 10వేల రూపాయలు ఇచ్చేందుకు సీఎం నిర్ణయం చారు. రైతు బంధు ద్వారా రైతులకు నిజమైన సాధికారత సాధించి పెడుతున్నారు. ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున ఇప్పటి వరకూ 65 లక్షల మందికి 65 వేల కోట్ల రూపాయలను జమ చేసింది. జీవిత బీమ కింద ప్రతీ రైతుకు ప్రీమియం చెల్లిస్తూ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తుంది. ఇప్పటి వరకూ 97,913 రైతు కుటుంబాలకు సహాయం అందించిది. అలాగే వ్యవసాయ రంగానికి 41.25 శాతం మేర దాదాపు 25 లక్షలకు పైగా వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది.

## టిఎస్‌పిఎస్‌సి కీలక నిర్ణయం

### 4న జరగాల్సిన హార్టికల్చర్ ఆఫీసర్ పరీక్ష జూన్ 17కు వాయిదా

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ)లో ప్రశ్నాపత్రాల లీకేజ్ నేపథ్యంలో మంగళవారం జరిగిన సమావేశం ప్రత్యేకతను సంతరిం చుకుంది. ఇప్పటికే రద్దయిన పరీక్షలపై అలాగే వాయిదా పడిన పరీక్షలపై కమిషన్ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. అలాగే వచ్చే నెల 4వ తేదిన జరగాల్సి న హార్టీకల్చర్ ఆఫీసర్ పరీక్షలపై కూడా సమావేశంలో చర్చించినట్టు సమాచారం. అయితే రద్దయిన పరీక్షలను తిరిగి ఎప్పుడు నిర్ణయించాలి అనే అంశంపై చర్చ జరిగినప్పటికీ .. వాటిని తిగిరి ఎప్పుడు నిర్వహించేది మాత్రం కమిషన్ ప్రకటించలేదు. అయితే వచ్చే నెల 4వ తేదిన జరగాల్సి న హార్టీకల్చర్ ఆఫీసర్ పరీక్షను వాయిదా వేసి.. జూన్ 17న ఉదయం, మధ్యాహ్నం 2 సెషన్‌లలో నిర్వహించాలని నిర్ణయించినట్టు కమిషన్ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 16న జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి జూన్ 11న తిరిగి నిర్వహిచాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమావేశంలో ఇంకా కొన్నింటిపై చర్చించినట్టు తెలిసింది. కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో కొన్నింటిని ఓఎంఆర్ పద్దతిలో మరికొన్నింటిని కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహిస్తున్నారు. అయితే ఎక్కువ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్‌గానే నిర్వహిస్తే ఎలా ఉంటుందనేది చర్చించినట్టు తెలిసింది. అయితే ఇప్పటికిప్పుడు వీటిపై నిర్ణయం తీసుకోకపోయినప్పటికీ.. రానున్న కాలంలో ఎక్కువ పరీక్షలను కంప్యూర్ బేస్డ్‌గా నిర్వహిస్తే బాగుటుందనే అభిప్రాయం వ్యక్తం అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

## సందేశాత్మకం, జనరంజకం.. రసరంజని వార్షిక నాటకోత్సవాలు : కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 28, ప్రభాతవార్త :** ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ రసరంజని 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 26 నుండి నేటి వరకు 3రోజులపాటు విభిన్న ఇతివృత్తాలను సమాజహిత నాటకాలను రసరంజని నాటకోత్సవం పేరిట ప్రదర్శించినట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షులు డా. కె.వి.రమణాచారి నాటకోత్సవ ముగింపు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్నారు. తెలుగు నాటక వికాసానికి బహుముఖంగా తోడ్పడాలన్న ఆశయంతో రసరంజని సంస్థ ప్రస్థానాన్ని సవివరంగా తెలుపుతూ కన్యాశుల్కం నాటక ప్రదర్శనతో 1993 మార్చి 8న టిక్కెట్ కొని నాటకాన్ని చూడాలన్న సంప్రదాయాన్ని ప్రోదికొల్పుతూ ప్రతీనెల నాటక ప్రదర్శనను ప్రారంభించి నిరంతరాయంగా కొనసాగిస్తూ ఇప్పటికి 30 వసంతాలుగా అదే ధ్యేయం, లక్ష్యంతో అవిరళకృషిచేస్తూ ప్రతీయేటా వార్షికోత్సవ వేడుకలను నాటకోత్సవం పేరిట వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు, అంతేకాక బహుభాషా నాటకోత్సవాలు, నటశిక్షణా, మూకాభినయ శిక్షణా కార్యక్రమాలతోపాటు గత సంవత్సరం 5రోజులపాటు రచయితల శిక్షణా శిబిరం తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించామని, అలాగే మార్చి వార్షిక నాటకోత్సవం సందర్భంగా నాటకరంగంలో కొత్తగా ఒక ‘యువ పురస్కారం’ ప్రతీయేటా ఇచ్చేలా ప్రవేశపెట్టామని ఆయన వివరించారు. . రసరంజని అభ్యుతికి ఎంతగానో కృషిచేసిన గరిమెళ్ళ రామమూర్తి, జె.వి.సోమయాజులు, చాట్ల శ్రీరాములు, ఆచార్య మొదలి నాగభూషణశర్మ, మిక్కిలి ఫ్రాన్సిస్, బి.నారాయణ సేవలను స్మరించుకొన్నారు.

## ఐపిఎల్‌లో నాలుగు జట్లకు కొత్త కెప్టెన్లు!



**ముంబయి, మార్చి 28:** గత సీజన్లకంటే ఈసారి ఐపిఎల్‌సీజన్ మరింత ఆసక్తికరంగాను, ఉత్కంఠ భరితంగాను జరగనున్నది. పది జట్లతో ఐపిఎల్ పోటా పోటీ మ్యాచ్‌లకు జట్లన్నీ కూడాప్రాక్టీస్‌తో సిద్ధం అవుతుంటే ఈసారి నాలుగు టీమ్‌లకు కొత్త కెప్టెన్లు రానున్నారు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా నితీష్ రాణా ఎంపికయ్యాడు. పంజాబ్‌కింగ్స్ జట్టుకు శిఖర్‌ధావన్ నడిపించనున్నాడు. అలాగే డేవిడ్ వార్నర్‌కూడా చాలా రోజుల తర్వాత మళ్లీ కెప్టెన్ అయ్యాడు. ఇక ముంబయి, చెన్నై జట్లు మాత్రం తమ కెప్టెన్లను మార్చలేదు. ఆర్సీబీ, రాజస్థాన్,లక్నో గుజరాత్ జట్లు కూడా గతసీజన్ కెప్టెన్లనే కొనసాగిస్తున్నారు. నరేంద్రమోడీ స్టేడియంలో ఈనెల 31వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న ఈ జట్లు పోటీలు మే 28వ తేదీఫైనల్‌లో ముగుస్తుంది.

## శక్తివంతమైన టీమ్‌గా ఆరెంజ్ ఆర్మీ



**ముంబయి, మార్చి 28:** ఐపిఎల్‌లో గడచిన కొన్ని సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఆరెంజ్) టీమ్ అంచనాలు అందుకోలేకపోతోంది. గత ఏడాది కోట్లు కుమ్మరించి పవర్ హిట్లను టీమ్‌లోకి తీసుకున్నా వారంతా తేలిపోయారు. దాంతో ఐపిఎల్ 2023కి జాగ్రత్తలు తీసుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్రాంచైజీ సీనియర్, జూనియర్ల కలయికతో జట్టును తయారుచేసుకుంది. ఈనెల 31నుంచి మ్యాచ్‌లు ప్రారంభిస్తున్న ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌టీమ్ తన తొలిమ్యాచ్ ఏప్రిల్ 2న రాజస్థాన్ రాయల్స్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్‌కు హైదరాబాద్ ఉప్పల్‌స్టేడియం సిద్ధం అవుతోంది. ఈసారి కెప్టెన్ కూడా మారాడు. కేన్‌విలియమ్సన్‌ను వేలంలోకి వదిలేసిన సన్‌రైజర్స్ దక్షిణాఫ్రికా పవర్ హిట్టర్ ఆడెన్ మర్‌క్రమ్‌చేతికి పగ్గాలిచ్చింది. అలాగే ఓపెనర్‌స్థానంకోసం మయాంక్ అగర్వాల్‌ని 8.25 కోట్లు వెచ్చిం చికొనుగోలుచేసింది. మిడిలార్డర్‌బలోపేతంకోసం హారీబ్రూక్‌ని 13.5 కోట్లకు కొనుగోలుచేసిన సన్‌రైజర్స్ టీమ్‌లోని భారత యంగ్‌ప్లేయర్లకి అండగా నిలిచింది. దాంతో అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లను టీమ్‌లో అలాగే కొనసాగించింది. గత సీజన్‌లో ఓపెనర్‌గా ఆడిన అభిషేక్‌శర్మ 14 మ్యాచ్‌ల్లో 426 పరుగులుచేసాడు. ఈ ఏడాదికూడా ఆతడు మయాంక్ అగర్వాల్‌తో కలిసి హైదరాబాద్ ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. మూడో నెంబర్‌గా వస్తున్న రాహుల్‌త్రిపాఠి గతసీజన్‌లో 413 పరుగులుచేయగా ఈ ఇద్దరే హైదరాబాద్‌తరపున టాప్‌స్కోరర్‌గా నిలిచారు. తర్వాత నాలుగులో మర్‌క్రమ్, ఐదులో హ్యారీబ్రూక్, ఆరోస్థానంలో వాషింగ్టన్‌సుందర్ ఆడేఛాన్స్ ఉంది. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ ఆలోచిస్తే మాత్రం హెన్రిచ్ క్లాసెన్‌బ్యాటింగ్‌లో ముందుకువచ్చే ఛాన్స్ లేకపోలేదు. తుదిజట్టుగా మయాంక్ అగర్వాల్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఆడెన్‌మర్‌క్రమ్, హ్యారీబ్రూక్, హెన్రిచ్ క్లాసెన్, వాషింగ్టన్‌సుందర్; ఆదిల్‌రషీద్, భువనేశ్వర్‌కుమార్, నటరాజన్, ఉమ్రాన్‌మాలిక్‌లు ఉంటారని అంచనా.

## నిఖత్‌జరీన్‌కు మహీంద్ర థార్ బహుమతి!



**న్యూఢిల్లీ, మార్చి 28 :** బాక్సింగ్‌లో వరుసగా రెండో ఏడాదికూడా ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌గా నిలిచిన తెలంగాణ యువతి నిఖత్ జరీన్‌కు మహీంద్ర గ్రూప్‌సంస్థ తమ ఆధునిక జీపు మహీంద్ర థార్‌ను బహూకరించింది. ఈసారి ఛాంపియన్‌షిప్స్‌లో 50 కిలోల విభాగంలో విశ్వవిజేతగా నిలిచిన నిఖత్ మహీంద్ర ఎమర్జింగ్ బాక్సింక్ ఐకాన్ అవార్డును గెలుచుకున్నది. ఎదురేలేని నిఖత్ భారత క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఃంచింది. మహీంద్ర ఎమర్జింగ్ బాక్సింగ్ ఐకాన్‌గా నిలిచిన ఆమెకు అభినందనలు. ఆమె అద్భుత రికార్డులకు కాను కొత్త థార్ వాహనాన్ని అందిస్తున్నామని మహీంద్ర ఆటోమోటివ్ ట్వీట్‌చేసింది. ఛాంపియన్‌షిప్స్‌లో పసిడిపతకంతోపాటు సుమారు 82 లక్షల నగదు బహుమతికూడా నిఖత్ ఖాతాలో చేరింది.

## మన్కడింగ్‌తో ఔట్ అయిన బ్యాటర్

### అసమానంతో హెల్మెట్, బ్యాట్ విసిరేసిన కైల్


**బ్రిస్‌బేన్, మార్చి 28 :** ఆస్ట్రేలియాలో జరిగిన ఒక దేశవాళీ మ్యాచ్‌లో మన్కడింగ్‌రూపంలో ఔట్ అయిన ఒక బ్యాటర్‌మైదానంలో వీరంగం వేసాడు. ఐసిసి రూల్స్ రూపొందించే మెల్‌బోర్న్ క్రికెట్‌క్లబ్ ఇప్పటికే మన్కడింగ్‌కి చట్టబద్ధత కల్పించారు. బౌలర్ బంతి విసరకుండానే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్‌క్రీజు వెలుపలికి వెళితే ఆతడిని రనౌట్‌చేయవచ్చు. మన్కడింగ్ చట్టబద్ధమే అని ఐసిసి ప్రకటించింది. కానీ మన్కడింగ్‌పై ఇప్పటిక ఈచర్చలు జరుగుతూనే ఉన్నాయి. సదరన్‌క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓ టోర్నీ జరిగింది. క్లీర్‌మెంట్,న్యూనోర్‌ఫ్లోక్‌మధ్య ఫైనల్ జరిగింది. బౌలర్ హార్‌బూత్ మ్యాచ్‌మధ్యలో జారోడ్‌కైల్ అనే బ్యాటర్‌ని మన్కడింగ్‌చేసాడు. అప్పటికే 84 బంతుల్లో 63 పరుగులు చేసిన కైల్ ఏడుఫోర్లు, ఒకసిక్స్‌తో మంచి ఊపుమీద కనిపించాడు. కానీ బౌలర్ బంతి వేయకముందే కైల్ క్రీజువెలుపలికి వెళుతుండటాన్ని గమనించిన బూత్ తన ఓవర్‌లో కూడా ఆతడు ఆలాగేచేయడంతోమన్కడింగ్‌చేసాడు. అయితే కైల్ మైదానం వీడలేదు. ఫీల్డింగ్‌టీమ్ కెప్టెన్ అప్పీల్‌ని వెనక్కి తీసుకుంటాటేమోనని చూసాడు. కానీ ఫీల్డ్ అంపైర్ ఔట్ ఇవ్వడంతో సహనం కోల్పోయిన కైల్ తిట్టుకుంటూ పెవిలియన్‌కువెళ్లాడు. ఈ క్రమంలో మైదానంలోనే హెల్మెట్‌బ్యాట్‌ని విసిరికొట్టిన కైల్ తర్వాత గ్లోవ్‌ను కూడా గట్టిగా తన్నాడు. దీనితోప్రత్యర్థి క్రికెటర్లే మైదానం వెలుపలికి తీసుకెళ్లి కైల్ టీమ్‌సభ్యులకు ఇచ్చారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

## చేపాక్‌లో ధోనీ సిక్సర్ల వర్షం



**చెన్నై, మార్చి 28 :** ఐపిఎల్ 2023కోసం సిఎస్కే జట్టు ఇప్పటినుంచే ప్రాక్టీస్‌ప్రారంభించింది. కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ మంచి టచ్‌లోకి వచ్చాడు. చెన్నై టీమ్ తన మొదటి మ్యాచ్‌ని తొలిరోజే గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. దాంతో మార్చి ఆరంభంనుంచే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ధోనీ ప్రాక్టీస్‌చేస్తున్నాడు. తొలిమ్యాచ్‌ముంగిట చెన్నై జట్టులోని ఆటగాళ్లను రెండుగా విభజించిన బ్యాటింగ్‌కోసం మైకైల్ హస్సీ ప్రాక్టీస్‌మ్యాచ్‌ని ఆడించాడు. ఈ మ్యాచ్‌వీక్షనకు పెద్ద ఎత్తున ఫాన్స్ చేపాక్‌కు వచ్చేసారు. మ్యాచ్‌లో పేసర్ల బౌలింగ్‌లో హిట్టింగ్‌చేసిన ధోనీ ఎక్కువగా మిడ్ వికెట్, స్ట్రైట్ సిక్సర్లు కొడుతూ కనిపించాడు. ధోనీ సిక్సర్లు కొట్టిన ప్రతిసారీ స్టేడియాన్ని అభిమానులు కేరింతలతో హోరెత్తించారు. హస్సీ స్క్వేర్ లెగ్ అంపైర్‌ప్లేస్‌లో నిలుచుని ధోనీ బ్యాటింగ్‌ను పర్యవేక్షించాడు. ధోనీ 2008నుంచి చూస్తే ఇప్పటివరకూ 234 మ్యాచ్‌లు ఆడాడు. ఈక్రమంలో 135.2 స్ట్రైకరేట్‌తో 4978 పరుగులుచేసిన ధోనీ 24 అర్థశతకాలు కూడాచేసాడు. బ్యాటర్‌గానేకాకుండా కెప్టెన్‌గా చెన్నైజట్టుకు విజయాలు తెచ్చాడు. నాలుగుసార్లు టైటిల్ విజేతగా నిలిపాడు. అంచనాలప్రకారంచూస్తే ధోనీకి ఇదే లాస్ట్ ఐపిఎల్‌సీజన్‌గా కనిపిస్తోంది.

# 'నటసింహం' అదిరేటి లుక్



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ తాజాగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే..ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రం తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లోఉంటుందని ఇప్పటికే దర్శకుడు క్లారిటీ ఇచ్చారు. ఇందులో బాలయ్య లుక్ కూడ సరికొత్తగా ఉంటోందని తెలుస్తోంది. తాజాగా ఆయనకు సంబంధించిన లుక్‌ను అభిమానుల వద్దకు తీసుకొచ్చారు. డిఫరెంట్ హెయిర్ స్టైల్‌లో వయసు మళ్లిన క్యారెక్టర్‌లో ఆయన కన్పిస్తున్నారు.. ఈచిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. యంగ్ సెన్సేషన్ హీరోయిన్ శ్రీలీల బాలయ్య కూతురు పాత్రలోకన్పించనుంది.. బాలయ్య కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా అక్టోబర్ లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిసింది.

# ఆ ప్రేమ వల్లే ఇక్కడి దాకా.. బన్నీ ట్వీట్...

స్టైలిష్ స్టార్ మేకర్ అల్లు అర్జున్.. అంటే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఎనలేనిక్రేజ్ ఉంది.. ప్రముఖ మెగా నిర్మాత అల్లు అరవింద్ కుమారుడిగా, హాస్యనటుడు పద్మశ్రీ గ్రహీత దివంగత అల్లు రామలింగయ్య మనుమడిగా సినీరంగంలోకి అడుగుపెట్టారాయన.. తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు




న్నారు. 1985లో వచ్చిన 'విజేత' సినిమాలో బాలనటుడిగా తెలుగు సినీ పరిశ్రమలోకాలు మోపి 2003లో ' గంగోత్రి'మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు.. మొదటి సినిమాతోనే ఆయన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత ఆర్య, బన్నీ, హ్యాపీ, దేశముదురు, పరుగు, ఆర్య2 చిత్రాల్లో నటించిన తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఆపైన వేదం, వరుడు, బద్రీనాథ్ వంటి



చిత్రాలు ఒకింత డిజాస్టర్లుగా మిగిలాయి.. అయితే ఆ తర్వాత జులాయి మూవీతో మళ్లీ హిట్ అందుకున్నారు. రేసుగుర్రం, ఎవడు, సన్నాఫ్ సత్యమూర్తి, సరైనోడు, అల వైకుంఠపురములో, పుష్ప చిత్రాలతో దేశవ్యాపఎనలేని క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. బన్నీ సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చి 20 సంవత్సరాలు పూర్తయింది.. ఇదే విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.. ప్రేక్షకుల ఆదరాభిమానాలు, ప్రేమ వల్లే తాను ఈస్థితికి చేరుకున్నట్టు తెలిపారు.. ప్రేక్షకులతోపాటు తన అభిమానులు, ఇండస్ట్రీకిచెందిన తనవారందరికీ కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. భవిష్యత్తులోకూడ తనను ఆదరించాలని కోరారు.. బన్నీ పోస్ట్‌చేసిన ట్వీట్‌నుచూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. కంగ్రాట్స్, చాలా ఏళ్ల పాటు మీరు ఇలాగే స్టార్ హీరోగా కొనసాగు తారని కామెంట్ల రూపంలో పేర్కొంటు న్నారు. గ్లోబల్ ఐకాన్, ది పుష్ప రూల్ సినిమా కోసం వెయిటింగ్ అంటూ కామెంట్లు పెడుతు న్నారు. 'మీ హార్డ్ వర్క్ అండ్ డెడి కేషన్‌కు హ్యాట్సాఫ్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బన్నీ తన తాజా చిత్రం పుష్ప 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. పుష్ప మొదటి భాగంను మించి మరింత గ్రాండ్‌గా ఉండేలా క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ రూపొంది స్తున్నారు.. తాజాగా ఇందుకు సంబంధించి హీరో ఇంట్రడక్షన్ సాంగ్‌నుప్రత్యేక సెట్‌లోషూట్ చేసినట్టు తెలి సింది. త్వరలో రష్మిక సెట్‌లోకి జాయిన్ కానున్నారని సమాచారం.

**20 ఏళ్ల కెరీర్‌లో... విజయాల పరంపర**

# 'గార్గీ'తో అవార్డు దక్కించుకున్న భామ



సౌత్‌లో మనకున్న టాలెంటెడ్ నటీమణుల్లో సాయిపల్లవి ఒకరు.. లేడీ పవర్‌స్టార్ అంటూ అభిమానులు పేరు పెట్టుకున్నారు.. ఆ పేరుకు తగ్గట్టే ఆమె నిరూపించుకుంటోంది.. తాజాగా ముంబైలో జరిగిన క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుకలో సందడి చేసింది. గత ఏడాది'గార్గీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. అత్యుత్తమ నటనకు గానూ బెస్ట్ హీరోయిన్ అవార్డును అందుకుంది.. ఈ పురస్కారాన్ని స్వీకరించటానికి ఆమె రెడ్ కలర్ చీరలో మెరిసింది..దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.. ఇదిలా ఉండగా ఆమె తన తదుపరి చిత్రాలకు ఇంకా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వక పోవటంపై అభిమానులు ఒకింత అసంతృప్తిలోఉన్నారని తెలిసింది. ఆమె త్వరలోగా ఏదో ఒక మంచి ప్రాజెక్టుతోప్రేక్షకుల ముందుకు రావాలని కోరుకుంటున్నారు.

# ఆద్యంతం థ్రిల్లింగ్, యాక్షన్ అంశాలు

మాస్ మహారాజా రవితేజ హీరోగా దక్ష నాగర్కర్, మేఘా ఆకాష్, పూజిత పొన్నాడ, ఫరియా అబ్దుల్లా, అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్లుగా తెరకెక్కిన తాజా చిత్రం రావణాసుర.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. ఈమూవీని యువ దర్శకుడు సుధీర్‌వర్మ తెరకెక్కిస్తున్నారు. అక్కినేని సుశాంత్‌కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్, పోస్టర్లకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. కాగా మంగళవారం థియేట్రికల్ ట్రైలర్‌ను



గ్రాండ్‌గా విడుదల చేశారు..ముందుగా ఈట్రైలర్‌లో థ్రిల్లింగ్ యాక్షన్ అంశాలు ఎంతోబాగున్నాయి.. ఇక మాస్ మహారాజా,సుశాంత్‌తోపాటు పలువురు ఇతర నటుల లుక్స్, ఫైట్స్, బ్యాగ్రౌండ్ స్కోర్, విజువల్స్ ముఖ్యంగా డైలాగులు ఇలా అన్నీఅంశాలు ఆకట్టుకుంటున్నాయి..మొత్తంగా రావణాసుర ట్రైలర మంచియాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆకట్టుకుంటోంది.. ఏప్రిల్ 7న ఈచిత్రం భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

# ఇంట్లో ప్రత్యేక పూజలు...



టాలీవుడ్ అందాల భామ నిధి అగర్వాల్... తాజాగా ఆమె తన ఇంట్లో పూజలు చేస్తున్న ఫొటో ఒకటి వైరల్‌అయ్యింది.. ఉపవాసం ఉండి మరీ ఈపూజలు నిర్వహించినట్టు తెలిసింది.. గులాబీ రంగు దుస్తుల్లో ఆమె కన్పించింది.. ఈసందర్భంగా ఆమె రాజ శ్యామల అనే పూజల చేసినట్టు తెలిసింది.. కెరీర్ పరంగా చూస్తే 'సవ్యసాచి'సినిమాతో అమ్మడు ఎంట్రీ ఇచ్చింది.. ఆ తర్వాత మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్ వంటి చిత్రాల్లో నటిం చింది. వీటిలో ఇస్మార్ట్ శంకర్ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చిత్రానికి ఎంపికైంది.. ఇది ఆమెకు లక్కీఛాన్సే అంటూ కామెంట్లు విన్పిస్తున్నాయి..

# మహేష్ 28 తదుపరి అప్‌డేట్ అరోజే...



సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఎస్‌ఎస్‌ఎంబి 28' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. మహేష్‌ను ఇందులో ఊరమాస్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.. మొదటి నుంచి అందరిలో ఆసక్తి పెంచేస్తోంది..ఈ మూవీ నుంచి తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఫస్ట్‌లుక్‌ను సోషల్ మీడియాతో రిలీజ్ చేయగా, అనూహ్య స ్పందన వచ్చింది. ఈమూవీని సంక్రాంతి కానుకగా తీసుకురా బోతున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రం నుంచి తదుపరి అప్‌డేట్‌ను సూపర్‌స్టార్ కృష్ణ జయంతి రోజున రిలీజ్ చేస్తామని నిర్మాత నాగవంశీ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వెల్ల డించారు.. ఇప్పటికే రిలీజైన ఫస్ట్‌లుక్ తో ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు.. రానున్న అప్‌డేట్ మరింత ఆసక్తి కల్గించేలా ఉంటుందని నాగవంశీ పోస్ట్‌ను ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు.

# గంటలో ఏకంగా 6లక్షల లైక్స్

సౌత్‌స్టార్ భామ సమంత రూత్ ప్రభు.. ప్రస్తుతం తన తాజా చిత్రం 'శాకుంతలం' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారామె.. కాగా ఇటీవల ఆమె స్వల్ప అనారోగ్యంతో మీడియాకు దూరంగా ఉన్నారు. అనారోగ్యంతో బాధపడ్డ ఆమె ఫేస్‌లో మార్పువచ్చిందనే కామెంట్లకు ఆమె కౌంటర్ ఇచ్చారు.



మళ్లీ తన పూర్వ రూపంలోని వచ్చి అభిమానులను సర్‌ప్రైజ్‌చేశారామె. శాకుంతలం ప్రమోషన్స్‌లో సమంత చాలా యాక్టివ్‌గా కన్పించారు.. ఆమె అందం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. సమంత తాజా ఫొటోలు ఇపుడు ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాయి.. తాజాగా ఆమె తెల్లటి డ్రెస్‌లో క్యూట్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేశారు.. సమంత షేర్ చేసిన ఫొటోలను అభిమానులు తెగవైరల్ చేస్తున్నారు.కాగా ఇన్‌స్టాలో ఈ ఫొటోలు షేర్‌చేసిన గంటలోనే ఏకంగా 6లక్షల లైక్స్ వచ్చిపడ్డాయి.. తమ అభిమాన హీరోయిన్‌ను ఇంత క్యూట్‌గా చూసి ఎన్నాళ్లయిందో అంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# త్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..



యంగ్ అండ్‌టాలెంటెడ్ హీరో సత్యదేవ్ హీరోగా, గోపీగణేష్ పట్టాభి దర్శకత్వంలోరూపొదిన చిత్రం గాడ్సే.. యాక్షన్‌థ్రిల్లర్‌గా తెరకెక్కింది..సికెస్క్రీన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ ఈచిత్రాన్నినిర్మించారు. ఈచిత్రంలోఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటించింది.. గత ఏడాది థియేటర్లలో విడుదలైంది.. ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకుల వద్దకు రాబో తోంది.. ఈచిత్రంలోత్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఈటీవీలో ప్రసారంకానుంది..శాండీ అద్దంకి ఈ చిత్రానికి సంగీతం అందించారు.నాగబాబు, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో నటించారు.

# ఎన్టీఆర్, కొరటాల చిత్రానికి మరో హాలీవుడ్ టెక్నీషియన్...

ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ చేస్తున్నచిత్రం ఇటీవల ప్రారంభమైన సంగతి విదితమే.. ఆర్‌ఆర్‌ఆర్ వంటి సూపర్‌హిట్ మూవీ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న చిత్రమిదే .. ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి..ఈసినిమాలో బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. అనిరుధ్ సంగీతం అంది



స్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ కీలకపాత్రలోకన్పించనున్నారు. కాగా ఇటీవల ఈచిత్రంకోసం ఒక హాలీవుడ్ కొరియోగ్రాఫర్‌ను రంగంలోకి దించారు. అయితే ఇపుడు మరో హాలీవుడ్ టెక్నీషియన్‌ను తీసుకొస్తున్నారు. ఈసినిమాకు హాలీవుడ్ వీఎఫ్‌ఎక్స్ సూపర్ వైజర్‌ను రప్పించింది యూనిట్.. ఆక్వామాన్, జస్టిస్ లీగ్ బ్రాడ్ మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్ వంటి సినిమాలకు విఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్‌గా వర్క్‌చేసిన బ్రాడ్ మినించ్ ఈచిత్రంలో కొన్ని కీలక సన్నివేశాలకు విఎఫ్‌ఎక్స్ సూపర్ విజన్ చేస్తారని తాజాగా యూనిట్‌అధికారంగా ప్రకటన చేసింది.. ఎన్టీఆర్30 చిత్రం ఒక కల్పిత ఐలాండ్ పోర్ట్‌సిటీలో సెట్ చేయబడిన యాక్షన్‌డ్రామాగా రూపొంది స్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈచిత్రం పాన్‌ఇండియాస్థాయిలో విడుదల కానుంది.. యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ.కె నిర్మిస్తుండగా, నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పిస్తున్నారు..

# కమర్షియల్ వైపు చూపు!

ఇండస్ట్రీ ముద్దుగుమ్మ 'మహానటి' కీర్తి సురేష్ నటనా విశ్వరూపం తెలిసిందే.. ఎలాంటి పాత్రలైనా అలవోకగా చేస్తుందనే పేరుతెచ్చుకుంది. కాగా ఇటీవల ఆమె చేస్తున్న ఫొటోషూట్లు ఆమాంతంగా ఆసక్తికరంగా మారాయి.. సర్కారువారిపాట చిత్రంలోఓ మోస్తరు స్కిన్‌షో చేసిన ఈభామ ఒకింత మారిందనే టాక్ విన్పిస్తోంది..అంతేకాదు క్లీవేజ్ షో చేసిన ఫొటోలను షేర్ చేసిన ఈ భామ ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి.. తాజా గా దసరా చిత్రం ప్రమోషన్లలో బిజీగాఉంది.. ఈ ఈసినిమాకు సంబంధించి ప్రమోషన్లలో అందాల ఆరబోత డ్రెస్‌ల్లో దర్శన మిస్తూ అందరి దృష్టికి ఆకర్షిస్తోంది. కాగా దసరా చిత్రంలో డీగ్లామర్ రోల్ చేసిన ఈ ముద్దుగుమ్మ ఈచిత్రంపై ఎన్నో హోప్స్ పెట్టుకుందట.. ఏదెలా ఉన్నా ఈ 'మహానటి' మెల్లగా కమర్షియల్ చిత్రాల హీరోయిన్‌గా దారిపడుతోందనే కామెంట్స్ లేకపోలేదు.



# ఆ బాధ్యతకు నేను కట్టుబడి ఉంటా



జీవితంలో పెళ్లి అనేది ఓ బాధ్యత.. ఆ బాధ్యతకు నేను కట్టుబడి ఉంటాను అంటూ నర్మగర్భంగా చెప్పింది హాట్ బ్యూటీ హనీరోజ్.,, వీరసింహారెడ్డి సినిమాతో పాపులర్ అయిన ఈ బ్యూటీ అందానికి ఫాలోయింగ్‌అంతా ఇంతాకాదు.. ఈచిత్రం హిట్ అయిన నాటి నుంచి తెలుగులో ఈభామ మరింత పాపులర్ అయ్యింది.. ఒక్క సినిమాతోనే బోలెడంత గుర్తింపు తెచ్చుకుంది.. కాగా టాలీవుడ్‌లో చాలా ఏళ్ల క్రితమే ఈ భామ లాంచ్ అయ్యింది. ఆలయం అనే చిత్రంతో తెలుగులో తొలుత పరిచయంఅయ్యింది.. ఆ పై ఈ వర్షం సాక్షిగా.. అనే సినిమాలో నటించింది.. మళ్లీ ఎనిమిదేళ్ల తర్వాత వీరసింహారెడ్డి చిత్రంతోకన్పించింది.. ఈ నేపథ్యంలో ఈ భామ తాజాగా ఓ శుభవార్త' చెప్పింది.. పెళ్లికి సిద్ధంగా ఉన్నానంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మంచి వరుడుకోసం వెతుకుతున్నానని పేర్కొంది.. ప్రస్తుతం మాలీవుడ్‌కే పరిమితమైన ఈ వయ్యారి మళ్లీ తెలుగు సినిమాల వైపు ప్రయత్నాలు చేస్తోంది.

# పండగలో తోరణాల కళకళ ..

బంధువుల రాకతో.. ఇంటిల్లిపాదీలో సంతోషాలు నిండి సగం పండగ కళ వచ్చేస్తుంది మరి తక్కిన సగం కళని తీసుకురావాలంటే.. ఇంటికొచ్చే



బంధువులకైనా, మనకైనా ఆహ్లాదం కలిగించేవి పచ్చని తోరణాలే కదా!

- బంతిపూలు ఒకే రంగువి కాకుండా.. లేత ముదురురంగుల్లో సగం సగం తీసుకోండి. రంగుని మార్చిమార్చి తోరణాలు కట్టండి. మధ్యలో ఆట విడుపుగా ఒక మామిడాకులని వేయండి. ఆహ్లాదంగానూ, కొత్తగానూ కనిపిస్తాయి. వీలైతే చివర ప్లాస్టిక్ గుంటలు లేదా లోహపు గంటలు విడిగా దొరుకుతున్నాయి. అవి కట్టి చూడండి. తోరణాలు భలే ముద్దొస్తాయి.
- నగరాల్లో మామిడాకులు పెద్దగా దొరకవు కదా! దొరకిన కొన్నింటితో అందంగా మెరిపించాలంటే.. పురికొసకి ఒక్కో ఆకుని పిన్ కొట్టేయండి. ఒక్కో ఆకుపైన టేప్‌తో గులాబీలను కానీ, బంతిపూలని కానీ అతికించేయండి. పూల తోరణాలు సిద్ధం.
- రజనీగంధ అవేనండీ.. లిల్లీ పూల తోరణాలు మళ్లీ కత్తగా అలరిస్తున్నాయి. లిల్లీలని నిలువుగా గుచ్చి, చివర బంతిపూలనో, చిన్నపాటి గులాబీలనో గుప్పించండి. భలేగా ఉంటాయీ తోరణాలు ఇక అడ్డంగా లిల్లీ పూల మాలకి ఎర్ర కలువలని కూడా జోడించండి. పండగ కళ మొత్తం ఇంటి ముంగిట్లో ముగ్గేసుకుని కూర్చోకపోతే అడగండి.
- కలువపూల హ్యాంగింగ్‌లు రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటి చివర బంతిపూలని జోడిస్తే ముచ్చటగా ఉంటాయి. పండగ కళ ఇట్టే వచ్చేస్తుంది.

# మహిళా సమస్యల పరిశోధనశాల ..


ప్రియారాజన్

రాత్రిపూట ఆ బస్ స్టాప్‌లో ఒంటరిగా బస్‌కోసం ఎదురుచూడ్డం నావల్ల కాదు. అబ్బాయి వెకిలి చేష్టలతో ఇబ్బంది పెడుతున్నారు. రద్దీ బస్సులో తాకరాని చోట తాకుతారు. ఎంత అత్యవసం అయి నా సరే ఇంటికి రావాల్సిందే! అక్కడ టాయిలెట్లు వాడితే ఇన్‌ఫెక్షన్లతో చావడం పక్కా.. ఆ దారిలో వీధి దీపాలు ఉండవు. చంపేసినా దిక్కుండదు. అందుకే నైట్‌డ్యూటీలు చేయలేక ఉద్యోగం వదులుకున్నా. ఏడాది క్రితం జరిగిన సర్వేలో ఆడవాళ్లు చెప్పిన సమస్యలివి. పేర్లు, స్థలం మారుండొచ్చు కానీ దాదాపుగా అందరివీ ఇలాంటి సమస్యలే. వీటికి పరిష్కారం కోసం ప్రారంభమైందే జెండర్ అండ్ పాలసీ ల్యాబ్.. దేశంలోనే మొదటి సారిగా స్త్రీల సమస్యలపై స్పందించిన ఈ ల్యాబ్ గురించి మరింత లోతుగా తెలుసుకుందాం..

నగరాల్లో ఆడవాళ్ల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఇంటి గడప దాటినప్పట్నుంచీ ఏదో ఒక సమస్య వాళ్లని వెక్కిరిస్తూనే ఉంటుంది. రోడ్డుపై భద్రత కావచ్చు. పని చేసేచోట వేధింపులు కావొచ్చు. ఇబ్బంది ఏదైనా వాటికి శాస్త్రీయంగా పరిష్కారం చూపి మహిళలకు భరోసాని అందించే ఓ అధ్యయన ప్రయోగశాలను గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ తీసుకొచ్చింది. దానిపేరు.. జెండర్ అండ్ పాలసీ ల్యాబ్. అసమానతల్ని దూరం చేస్తూ.. నగరంలో సమాన హక్కుని కల్పించే దిశగా ఈ వినూత్న ల్యాబ్ పనిచేస్తోంది.

**రెండేళ్ల క్రితం చెన్నై నగరంలో...** విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగినులపై ఒక సర్వే చేశారు. అందరివీ భిన్న అనుభవాలు. వీధుల్లో అబ్బాయిల వేధింపుల కారణంగా తల్లిదండ్రులు తన చదువును మాన్పించారని ఓ విద్యార్థిని ఏడ్చింది. బస్టాపులు సురక్షితంగా లేవని మరో ఉద్యోగిని తెలిపింది. బస్సుల్లో ప్రయాణం కష్టంగా ఉంది. నిలుచుని ప్రయాణం చేయలేం. ఎవరెక్కడ చేయి వేస్తారో తెలియదు' అంటూ సర్వేచేసిన వాళ్లకు చెప్పారు. ఎంతోమంది ఆడవారికి చదువుకోవాలని ఉన్నా, ఉద్యోగం చేయాలని ఉన్నా.. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందికర సమస్యలు వాళ్లని వెనకడుగు వేస్తున్నాయిన ఈ సర్వే తేల్చింది. ఒక్క చెన్నైలోనే కాదు ఇతర నగరాల్లోనూ 56 శాతం మంది మహిళలు ప్రజా రవాణాలో లైంగిక వేధింపులకు గురవుతున్నామని వెల్లడించారు. దీనికి గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ యంత్రాం గం పరిష్కారం చూపించా లనుకుంది. ఈ క్రమంలో వచ్చిన ఆలోచనే 'జెండర్ అండ్ పాలసీ ల్యాబ్' 2021 మార్చి 8న మహిళా దినో త్సవం సందర్భంగా ఈ ల్యాబ్‌ను ప్రకటించి.. నిర్భయ ప్రాజెక్టులో భాగంగా 2022 ఏప్రిల్ 1 నుంచి అందుబాటులోకి తెచ్చారు.

**అసౌకర్యాలపై ఆడిటింగ్....** మహిళలకు అండగా నిలవాలను కొనే ఈ ఆలోచనకు ప్రపంచబ్యాంకు సహకారం కూడా తోడయ్యింది. నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చూపేందుకు అపెక్స్ కమిటీనే ఏర్పాటుచేశారు. ఇందులో గ్రేటర్ కార్పొరేషన్ యంత్రాగం, పోలీసు, రవాణా, ఆరోగ్య, మహిళా సాధికారత, విద్య.. ఇలా వివిధ శాఖల నుంచి ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. నగరంలోని అన్ని జోన్లలో పూర్తి స్థాయి పరిష్కారం చూపేలా, ఈ ల్యాబ్ 3 ఏళ్ల గడుపు అందించారు' అంటూన్నారు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, ఈ ల్యాబ్ బాధ్యతలు చూస్తున్న డి.స్నేహ, ఈ ల్యాబ్‌కోసం రూ.4 కోట్లు కేటాయించారు. ఏడాదికాలంగా ఈ ల్యాబ్ చురుగ్గా వేధింపులు, నేరాలు ఇలా అన్ని కోణాల్లోనూ క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి యువతుల అభిప్రాయాలు సేకరిస్తుందీ ల్యాబ్. సర్వే నివేదికల ఆధారంగా ఆయా అంశాల్ని పాలకమండలి ముందుంచి పరిష్కారాల్ని రాబట్టేలా జెండర్‌ల్యాబ్ బాధ్యత తీసుకుంది. తొలివిడతగా నగరంలోని తండయార్‌పేటలో సర్వేచేశారు.



**శిక్షణలతో చైతన్యం..** అలాగే రైళ్లు, బస్టాపుల్లో ఎదురయ్యే సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొనేందుకు ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కోర్సులే ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు బ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఒక్కో బ్యాచ్‌కు 10 రోజుల పాటు మెలకువలు నేర్పుతున్నారు. ఎక్కువగా ఉద్యోగినులు వీటిపై ఆసక్తి చూపిస్తున్నారు. ఆడిపిల్లల్లో చైతన్యం కోసం వీధుల్లో నాటకాలు, పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. జెండర్ ల్యాబ్ సూచనలు మేరకు శాఖలన్నీ సమష్టిగా పనిచేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుద్దీపాల్ని మెరుగుపరిచాం. సిసి కెమెరాలు ఏర్పాటుచేస్తున్నాం. ప్రజారవాణాని ఆడవారికి అనుకూలంగా ఉండేలా చూస్తున్నాం. రాత్రి సమయాల్లోనూ చెన్నై సురక్షితం అని చాటిచెప్పేలా సైక్లింగ్ కూడా చేపట్టాం. తరచూ సమీక్షలు చేస్తున్నాం' అంటున్నారు చెన్నై మేయర్ ప్రియారాజన్. ❑

# జుట్టు సమస్యలకు చెక్



**మసాజ్ ఎలా చేయాలంటే ..**

చాలామంది మసాజ్ అనగానే.. జుట్టుకు కుదుళ్లకు నూనె బాగా పట్టించి కాసేపు రుద్దుతుంటారు. కానీ అలా పైపైన మసాజ్ చేయడం కాకుండా ఒక పద్ధతి ప్రకారం చేయడం వల్ల దాన్నుంచి పొందాల్సిన ప్రయోజనాలన్నీ కుదుళ్లకు అందుతాయి. ఈ క్రమంలో..

- ముందుగా తల మధ్య భాగంలోని కుదుళ్ల వద్ద కొద్దిగా నూనె పోసి అరచేత్తో ముందుకి, వెనక్కి అనాలి.
- ఆ తర్వాత అదే అరచేతితో పదిసార్లు నెమ్మదిగా స్ట్రోక్స్ ఇవ్వాలి.
- ఇప్పుడు చేతి మునివేళ్లకు నూనె రాసుకొని.. రెండు బొటన వేళ్లను చెవుల వెనకాల ఉంచాలి. మిగతా వేళ్లతో కుదుళ్ల కింది భాగం నుంచి పైపైపుగా గుండ్రంగా మర్దన చేసుకుంటూ రావాలి.
- ఆ తర్వాత మెడ వెనక భాగంలో మధ్య వేళ్లతో కింది నుంచి పైకి నాలుగైదుసార్లు మసాజ్ చేయాలి.



- ఇప్పుడు ఇంతకుముందులాగే మునివేళ్లకు నూనెను అప్లై చేసుకొని.. రెండు బొటన వేళ్లను చెవుల ముందు భాగంలో ఉంచాలి. మిగతా వేళ్లతో జుట్టు ముందు నుంచి కుదుళ్ల మధ్య దాకా గుండ్రంగా తిప్పుతూ మర్దన చేయాలి.
- ఆపై చూపుడు వేలితో చెవుల ముందు నుంచి వెనక వరకూ మసాజ్ చేయాలి. ఇలా నాలుగైదుసార్లు చేయాలి.
- ఆ తర్వాత రెండు చేతులకు నూనె రాసుకొని.. ఇరువైపులా మెడ వెనక నుంచి ముందు వరకు సున్నితంగా మసాజ్ చేయాలి.
- ఆ తర్వాత రెండు చేతులకు నూనె రాసుకొని.. ఇరువైపులా మెడ వెనక నుంచి ముందు వరకు సున్నితంగా మసాజ్ చేయాలి.
- ఇక ఆఖరుగా.. చేతులకు నూనె అప్లై చేసుకొని.. మెడ కింది భాగంలో, ఛాతీకి పైభాగంలో రుద్దుకుంటూ భుజాల దాకా నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇలా వారానికోసారి ఈ మసాజ్ ప్రక్రియను పాటించడం వల్ల జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.

**జుట్టును జాగ్రత్తగా...**

- కొంతమందికి కుదుళ్ల వద్ద చర్మం పొలుసులుగా ఊడిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, అలోపేసియా (కుదుళ్ల వద్ద జుట్టు ప్యాచుల్లా ఊడిపోవడం), చుండ్రు, వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వీటన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే అందుకు మసాజ్ చక్కటి పరిష్కారం.
- నిర్జీవమైన జుట్టును తిరిగి ప్రకాశవంతంగా, పట్టులా మెరిపించేలా చేస్తుందీ ప్రక్రియ.
- జుట్టు చివర్లు చిట్లిపోవడం, కేశాలు ఎక్కువగా రాలిపోవడం, వంటి సమస్యలనూ మసాజ్తో దూరం చేసుకోవచ్చు.
- జుట్టు సమస్యలకు ఒత్తిడి, ఆందోళనలు కూడా కారణం కావచ్చు. మరి, ఈ మానసిక సమస్యలను దూరం చేసుకోవా లంటే మసాజ్‌ను మించింది లేదు.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోయి బాధపడుతున్న వారూ ఈ మసాజ్ ప్రక్రియతో ఉపశమనం పొందచ్చు.
- ఇక ఈ మసాజ్ కోసం మనం ఉపయోగించిన అలీవ్ గింజల్లో ఫోలికామ్లం ఐరన్‌తో పాటు కుదుళ్ల ఆరోగ్యాన్ని పెంచే పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. తద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు.
- మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్ మొదలైనవి ఇటు కుదుళ్లు, అటు జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం.
- కొబ్బరి నూనె కుదుళ్లకు తేమనందించి, జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
- మందార పువ్వు కుదుళ్ల పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేయడంతో పాటు కుదుళ్లు జిడ్డుగా మారకుండా, తెల్లజుట్టు రాకుండా కాపాడుతుంది.
- కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ప్రొటీన్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి కుదుళ్లను కాపాడి.. జుట్టుకు పట్టుత్వాన్ని అందిస్తాయి. ❑

# ఎండాకాలంలో మొక్కలు జాగ్రత్త !

చలి గాలులు కాస్త తగ్గాయో లేదో.. భానుడు తన ప్రతాపం చూపించేస్తున్నాడు. రాబోయే నెలల్లో మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఇప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.



- సక్యులెంట్లూ, కాక్టస్, పొద్దు తిరు గుడూ, ప్యాన్సీ ఎడీనియం వంటి మొక్కలు సూర్యుడిని ఎక్కువగా ప్రేమిస్తాయి కాబట్టి ఎండ వల్ల వీటికి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అయినా సరే, నేరుగా తగిలే ఎండ నుంచి కాస్తయినా రక్షణ కావాలి. మిగిలినవాటిని పెద్ద చెట్ల నీడలోకి లేదా, కాంతి ఎక్కువగా వచ్చే నీడలోకి ఇప్పుడే మార్చుకోవాలి.
- కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ వేసవి రాకుండానే చేసుకోవాల్సిన పనులు, ఎరువులు, మందులూ వంటివి వేయడానికి కూడా ఇదే అనువైన సమయం. ఈ కాలంలో ప్రూనింగ్ చేయకపోవడమే మంచిది. ఒకవేళ ఆకులు వేడికి వాడిపోయి గోధుమ రంగులోకి మారుతుంటే.. చనిపోతున్న సూచన అనుకుని కత్తిరించేయొద్దు. చినుకులు పడే వరకూ వేచి చూడండి.
- ఒకవేళ మట్టి సారంగా లేదంటే.. పేడ, కుళ్లిన ఆకుల ఎరువై వంటి మట్టిలో కలిపి.. కొన్నాళ్లపాటు అంటే చినుకు పడే కాలంల వరకూ అలానే వదిలేయండి. అప్పటికి కొత్త మొక్కలు నాటుకునేందుకు అనువుగా మారుతుంది. అయితే, మధ్యలో ఆ కుండీని నీళ్లతో తడపడం మాత్రం మానేయొద్దు.
- ఫెర్న్, పిటోనియా, మాన్‌స్టెరాస్, కలాథియా వంటి మొక్కలు వాతావరణంలోనూ, మట్టిలోనూ ఎక్కువ గా తేమను కోరుకుంటాయి. అందుకే ప్లాంటర్ బేస్ ప్లేట్‌ని గులకరాళ్లతో నింపి నీళ్లుపోసి ఆపై కుండీని పెడితే సరి. లేదా.. మొక్క పీచుని ఉంచి నీళ్ల పోస్తే సరి. ఎక్కువ సమయం తేమగా ఉంటాయి.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా డ్రెయిన్ ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఒకేసారి కాకుండా తరచూకొద్దికొద్దిగా నీళ్ల పోయండి. అప్పుడు మొక్కలు కావలసిన తడి అందిస్తాయి. ❑

# మామిడి తురుము పచ్చడి

**కావాల్సినవి :** మామిడి కాయలు-3, ఆవాలు-చెంచా, మెంతులు-చెంచా, పసుపు-అరచెంచా, నూనె-200గ్రా, వెల్లుల్లి-పది రెబ్బలు, ఎండుమిర్చి-5, ఉప్పు-అరకప్పు, కారం-ముప్పావు కప్పు, కరివేపాకు-కొద్దిగా ఇంగువ-చిటికెడు.



**తయారీ :** మామిడి కాయలు శుభ్రంగా కడిగి తడి లేకుండా తుడిచి తొక్క తీసేసి, తురిమి పక్కన పెట్టుకోవాలి. ఆవాలు, మెంతులు కడాయిలో వేసి స్టౌపై చిన్నమంటమీద ఉంచి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారాక మెత్తగా మిక్సీ పట్టి పక్కన పెట్టుకోవాలి. గిన్నె తీసుకొని తడిలేకుండా చూసుకుని అందులో మామిడికాయ తురుము ఉప్పు, కారం, మిక్సీ పట్టిన ఆవాలు పొడి ఒక టేబుల్ స్పూను, పసుపు వేసి కలిపి పక్కన పెట్టాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టి దాంట్లో నూనెవేసి అది వేడయ్యాక తాలింపులో ఆవాలు, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి వేగాక నూనెను పూర్తిగా చల్లారనివ్వాలి. ముందుగా కలిపి పక్కన పెట్టుకున్న తురుమును మిశ్రమంలో వేసి కలపాలి. తడిలేని గాజు సీసాలో భద్రపరుచుకుంటే మూడునెలల వరకూ నిల్వ ఉంటుంది. ❑

### చెలి చిట్కా

బిస్కెట్స్ చాలా రోజులు తాజాగా ఉండాలంటే వాటిని ఉంచిన డబ్బాలో కొన్ని బియ్యాం, కొద్దిగా చక్కర వుంచితే సరి. ❑



# ఒత్తిడి తగ్గించే కరివేపాకు టీ !



తరచూ టీ తాగితే ఒంటికి మంచిది కాదు. కానీ, రోజుకొక్క సారైనా ఈ కరివేపాకు ఛాయ్ తాగితే మాత్రం రుచితో పాటూ ఆరోగ్యమూ.. అదెలాగంటారా ?

- గుప్పెడు కరివేపాకుల్ని కడిగి నీళ్లలో వేసి మరిగించండి. ఆపై వడకట్టి కాస్త పటిక బెల్లం వేసుకుని తాగి చూడండి. ఆ ఆకుల సువాసన నరాలను రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. అతేకాదు. కరివేపాకులో ఫినోలిక్స్ అనే యాంటీ ఆసిడ్ చర్మం వ్యాధులను నయం చేస్తుంది.
- కరివేపాకు చాయ్ రోజూ తాగితే ఇందులోని విటమిన్లూ, ఖనిజాలు కంటి చూపుని మెరుగు పరుస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచి జుట్టు, చర్మాన్ని మెరిపిస్తాయి.
- మధుమేహం ఉన్నవారు ఈ కరివేపాకు టీనిని తాగితే చాలు.. షుగర్ లెవల్స్‌ను ఎంచక్కా సమన్వయం అవుతాయి.
- పని ఒత్తిడి, మారిన ఆహారపు అలవాట్లూ జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తున్నాయి. ఈ ఇబ్బందులతో బాధపడేవారు రోజూ వేడి వేడిగా ఈ చాయ్‌ని తాగితే సరి. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడమే కాదు.. మెదడుకీ ఉపశమనం లభిస్తుంది.

# సకల గుణాభిరాముడు

ఉత్తమ సుగుణాలు కలిగినటు వంటి శ్రీరాముడు ఒక్కడే సకట గుణదాముడుగా, సకలగుణాభిరాముడుగా, అందరి హృదయాలలో కీర్తింపబడ్డాడు. తండ్రి మాట జవదాటని వాడుగా పితృవాక్య పరిపాలకుడుగా, మాట తప్పని వాడుగా శ్రీరామ చంద్రుడు ఈ లోకానికి ఆదర్శంగా నిలిచాడు త్రేతాయుగంలో శ్రీ మహావిష్ణువే శ్రీరాముడి అవతారంలో అవతరించాడు. ప్రేమ పూర్వకముగా అందరినీ పలకరించే వాడు ద్వేషం లేనివాడుగా శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శంగా నిలిచారు అందుకే అందరూ శ్రీ రాముడు అంటే ఇష్టపడతారు. సకల లోకైక పరిపాలకుడుగా శ్రీరాముడు ధన్యుడయ్యాడు చాలామంది ప్రజలు తమకు రామరాజ్యం రావాలని కోరుకుంటారు. ఎందుకంటే రామరాజ్యంలో సుఖ సంతోషాలకు కొదవలేదు. సుభిక్షంగా ఉండేది. పాడి పంటలకు పచ్చని సంస్కృతికి నిదర్శనం ఈ రామరాజ్యం కనుక ఈ కాలమైనా, ఏ యుగమైనా రామ రాజ్యంనే అందరూ కోరుకుంటారు. శ్రీ రామచంద్రుడు తన పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూసుకున్నాడు శ్రీరామనవమి పర్వదినంనాడు సీతాకళ్యాణం రంగ రంగ వైభవంగా జరుపుతారు కొన్ని ప్రాంతాలలో తొమ్మిది రోజులు నవమి వేడుకలు చేస్తారు. శ్రీ రామనామం గొప్ప శక్తి కలది. మహిమ కలది అని మహాభక్తుడైన అంజనేయుడు నిరూపించాడు. జై శ్రీరామ్ నినాదంతో అయోధ్యలో రామాలయం నిర్మిస్తున్నారు. శ్రీరామ అన్న పదాలు రామకోటి రాసి అనేకమంది ధన్యులయ్యారు శ్రీరామ అన్న పదంలో ఎంతో శక్తిదాగివున్నది. ఆంజనేయుడు సముద్రం లంఘించే సమయంలో జై శ్రీరామ్ అన్న నినాదంతో అవలీలగా వెళ్ల కలిగాడు. సీతజాడ కనుగొని వచ్చాడు. శ్రీ రామదూతగా హనుమాన్ భక్తి అపారమైనది. శ్రీరాముడు జగదభి రాముడు, నీల మేఘ శ్యాముడు, లోకాభిరాముడు అయిన సకల గుణాభి రాముడు ప్రతీ ఏటా చైత్ర మాసం శుక్ల పక్ష నవమినాడు శ్రీరామనవమి పండుగ వేడుకలు అత్యంత ప్రవత్తులతో తెలుగు వారు రంగ రంగ వైభవంగా జరుపుకుంటారు శ్రీరామ నామం శుభ సూచకం, శ్రీ రామనామ జపం ఎంతో మోక్ష ప్రదం.

**- ఎల్. ప్రఫుల్లచంద్ర**




ఆధ్యాత్మికం

# ఓపిగ్గా చెప్పి మనసు దోచేద్దాం..



**చిన్న చిన్న తగాదాలే చినికి చినికి గాలివానలవుతుంటాయి. ఇరువురూ నువ్వెంత అంటే నువ్వెంత అని గొడవ పడితే పెరిగేది దూరంమే అలా కాకూడదంటే ఏం చేయాలో నిపుణులు సూచిస్తున్నారిలా..**

- ఆఫీసులో ఉన్న పని ఒత్తిడి ఇంట్లో చూపించడం సహజం. ఆ చికాకుతో ప్రతి చిన్న విషయానికి భాగస్వామిపై కయ్యానికి దిగుతూ ఉంటాం. అలా కాకుండా బయటి విషయాలన్నీ బయటే ఒదిలేసి ప్రశాంతంగా ఇంటికి వెళ్లే మంచిది.
- ఏదైనా చిన్న గొడవ మొదలైనప్పుడు ఇద్దరూ పోటీ పడి అరిచినంత మాత్రాన సమస్యకి పరిష్కారం దొరకదని గుర్తుపెట్టుకోవాలి. భాగస్వామి కోపంతో అరుస్తున్నప్పుడు మీరు కూడా ఎదురు వాదనకు దిగకుండా ప్రశాంతంగా ఉండి చూడండి. వారే కొంత సేపటికి మామూలు స్థితికి చేరుకుంటారు.
- భాగస్వామిలో మిమ్మల్ని ఇబ్బంది పెట్టే మీకు నచ్చని ఏ విషయాన్నైనా కోపంతో చిరుబురులాడుతూ కాకుండా నిదానంగా నచ్చ చెప్పండి. అలాగే మీలో మార్చుకోవాల్సిన విషయాలేమిటో కూడా అడిగి చూడండి. బలవంతంగా మీ ఇష్టాలను కూడా భాగస్వామి పై రుద్దే ప్రయత్నం చేయకండి. వారి అభిరుచులకి ప్రాధాన్యం ఇవ్వండి చాలా సంతోషిస్తారు.
- పిల్లలు పుట్టిన తర్వాత సాధారణంగా దంపతులు వారి వ్యక్తిగతం గురించి ఆలోచించరు. అలా కాకుండా వారిని మెప్పించేందుకు అప్పుడప్పుడూ షికారుకి తీసుకెళ్లటమో, చిన్న చిన్న బహుమతులో ఇచ్చి చూడండి. పనులను పంచుకుంటూ, ఒకరి పట్ల ఒకరు బాధ్యతగా వ్యవహరిస్తూ నడుచుకుంటే బంధం మరింత బలపడుతుందని నిపుణుల సూచన. ❑

MARUTI SUZUKI ARENA

# ధర పెంపుదలని అధిగమించండి.

ఇప్పుడే మారుతి సుజుకీ అరీనా కార్‌ని కొనుగోలు చేయండి.




**BIG SAVINGS**

WAGONR ₹59 000* ALTO K10 ₹54 000* S-PRESSO ₹54 000* DZIRE ₹10 000*
SWIFT ₹44 100* CELERIO ₹49 000* EECO ₹34 000*

Scan to know more.

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
- Pre-approved loans
- Multiple financiers
- Custom generated loans
- Loan status tracking

WAGONR ALTO K10 S-PRESSO ERTIGA BREZZA DZIRE SWIFT CELERIO EECO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: TELANGANA STATE: WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable) on select models/ variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Price applicable on the date of invoice shall be applicable. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.